### అసత్య ప్రచారాలు చేస్తే
## పరువునష్టం కేసు వేస్తాం
### - టీజీపీఎస్సీ

హైదరాబాద్, నినాదం:
తెలంగాణ పబ్లిక్ కమీషన్ (టీజీపీఎస్సీ) మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి సంబంధించి గతేడాది గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు మొత్తం 7 పేపర్లకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహిం చిన సంగతి తెలిసిందే.

2లో..

### పెద్దలు నిరాకరించడంతో
## ప్రేమికుల ఆత్మహత్య



కరీంనగర్, నినాదం:
ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నగరంలోని చొప్పదండి మండలంలో చోటుచేసుకుంది.

WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మార్చి 7, 2025 | సంపుటి - 21 | సంచిక 170 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## రెచ్చగొట్టే చర్యలను
# ఖండిస్తున్నాం

2లో..

### ప్రకటన విడుదల చేసిన భారత్

న్యూఢిల్లీ, నినాదం:

భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆయనపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నించడం కలకలం రేపుతోంది. ఈ అంశంపై భారత్ తాజాగా స్పందించింది. భద్రతాలోపంపై విదేశాంగ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది.

## అమెరికా సుంకాలపై
# అధ్యయనం చేస్తున్నాం

### బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చిస్తున్నాం



- బాధ్యతగా ఏపీకి సహకారం అందిస్తున్నాం
- మీడియాతో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్



విశాఖపట్నం, నినాదం:
భారత్‌పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారని చెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు

▸▸తరువాయి 2లో



## బాబోయ్..
# మాకొద్దు
### లాభంలేని ఇసుక ర్యాంపులు

- సీఎం దెబ్బకు కుదేలైన కాంట్రాక్టర్లు
- ఆదాయాన్ని మించుతున్న ఖర్చులు.
- వీధినపడుతున్న కార్మికులు.
- ప్రశ్నార్థకంగా ఇసుక ర్యాంపుల నడక

" అక్రమాల ఆరోపణల నేపథ్యంలో రేజింగ్ కాంట్రాక్టర్లను కట్టడి చేయడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇసుక ర్యాంపులపై మోపిన ఉక్కుపాదం ర్యాంపుల మీద ఆధారపడి బ్రతికే కార్మికులకు శాపంగా మారింది. లాభాలు లేవనే కారణం చూపి రేజింగ్ కాంట్రాక్టర్స్ కార్మికులను తొలగిస్తుండంతో కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ప్రభుత్వ నిర్ణయం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎందరికో నష్టం చేస్తోంది. పోనీ సర్కార్‌కి ఆదాయం పెరిగిందంటే అంతంత మాత్రమే అని అధికారవర్గాల ఆఫ్ ది రికార్డ్. ఇలాగైతే ర్యాంపుల నిర్వహణ కష్టమే అనే అభిప్రాయం ప్రతినోట వినిపిస్తోంది "

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):

ఇసుక ర్యాంపులపై ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ప్రభుత్వానికి చేస్తున్న మేలు కంటె ర్యాంపులపై ఆధారపడి ఉపాధి పొందుతున్న కార్మిక కుటుంబాలకు, కూలీలకు, హెల్పర్స్‌కి చేస్తున్న కీడు ఎక్కువనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది. ర్యాంపుల్లో అవినీతి అక్రమాలను కట్టడి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ ఆలోచన సమర్థనీయమే. దానిని ఎవరూ తప్పుపట్టడం లేదు. అయితే ఆ నిర్ణయం వలన కార్మికులకు, జరిగే నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేయలేకపోయింది. దీంతో ఉపాధి కోల్పోయి కార్మిక కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఇసుక ర్యాంపుల నిర్వహణలో అధికారిక ఖర్చు కంటె అనధికార ఖర్చులు ఎక్కువ అనేది పచ్చి నిజం. ఎందుకంటే అక్కడ రికార్డెడ్‌గా పనిచేసే కార్మికుల కంటె ర్యాంపులో పనులకు ఏ ఆటంకాలు తలెత్తకుండా ఎక్కడ సమస్య ఉత్పన్నమైనా క్షణాల్లో పరిష్కరించడానికి ఉరుకులు పరుగులు తీస్తూ లోడింగ్ అండ్ ట్రాన్స్‌పోర్టు పనులను చకచకా పూర్తి చేయడం కోసం ఒక్కో ర్యాంపులో సుమారు 50 నుంచి 100 మంది వరకు కూలీలు, హెల్పర్స్ పనిచేస్తున్నారు. ఇంకా ఎక్కువ మందిని మెయింటైన్ చేస్తున్న ర్యాంపులు కూడా ఉన్నాయి.

2



### తమిళనాడు డిప్యూటీ సీఎంకు
## సుప్రీంకోర్టులో ఊరట
### ఉదయనిధి స్టాలిన్‌పై కేసు నమోదు చేయొద్దని ఆదేశాలు

చెన్నై, చండీఘడ్, నినాదం:
డీఎంకే నేత, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు గానూ కొత్త కేసులు ఏవీ నమోదు చేయొద్దని సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

2



### అంతుచిక్కని వ్యాధితో
## 13 మంది మృతి

ఛత్తీస్‌గఢ్, నినాదం:
రాష్ట్రంలోఅంతుచిక్కని వ్యాధి కారణంగా సుక్మా జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో నెల రోజుల వ్యవధిలోనే 13 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్రమత్తమైన అధికారులు గ్రామంలోని 80 మంది బ్లడ్ శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపారు. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న చిన్నగ్రామం ధనికొర్తలో ఈ ఘటన వెలుగు చూసింది. గ్రామంలో దాదాపు ప్రతి ఇల్లూ ఈ వ్యాధికి ప్రభావితమైంది. ఈవ్యాధి కారణంగా ఇప్పటి వరకూ 13మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మరణానికి ఖచ్చితమైన కారణం మాత్రం తెలియరాలేదు. బాధితులంతా వారి మరణానికి ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి, నిరంతర దగ్గుతో బాధపడినట్లు తెలిసింది. అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు ఆ గ్రామానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి స్థానికులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

### బెజెపి శ్రేణుల్లో
## కొత్త ఉత్సాహం

రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబరాలు

2



### ఎస్సీ వర్గీకరణ ముసాయిదా
# బిల్లుకు కేబినెట్ ఆమోదం
### ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని సీఎం ఆదేశం

హైదరాబాద్, నినాదం:

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగింది. మాల, మాదిగ, దక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి.

▸▸తరువాయి 2లో

### భూపాలపల్లి అటవీ ప్రాంతంలో
## చిరుత సంచారం

- ఆందోళనలో స్థానికులు
- చిరుత సంచారాన్ని ధృవీకరించని అటవీశాఖ

భూపాలపల్లి, నినాదం:
వామ్మో.. పులి సంచరిస్తోందంటూ జిల్లాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఎక్కడిదో వీడియో తెలియదుకానీ సోషల్ మీడియాలో మాత్రం వైరల్ అవుతోంది. గోరుగత్తుపల్లి శివారులోని బొక్కచెరువు సమీపంలో చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు జోరుందు కున్నాయి.



### ఎస్ఎల్‌బీసీ ఘనటపై
## నిజాలు దాస్తున్న కాంగ్రెస్

ప్రమాదం గురించి పట్టించుకోలేదు | కమీషన్ల కోసమే పనులు | మాజీమంత్రి కేటీఆర్ ఆరోపణలు



హైదరాబాద్, నినాదం:
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

▸▸తరువాయి 2లో

## ఇప్పటికైనా ఇచ్చిన
# హామీలు నెరవేర్చండి

- కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు
- ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది
- ప్రజా సమస్యలపై ఇక చట్టసభల్లో నిలదీస్తాం
- సీఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా
- మీడియా సమవేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దీ నెలల్లోనే కాంగ్రెస్‌తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపించారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు.

హైదరాబాద్,మార్చి6(నినాదం):

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన అనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు.

▸▸ 2లో



## పెద్దలు నిరాకరించడంతో చొప్పదండిలో ప్రేమికుల ఆత్మహత్య

పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం..చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన కొండపర్తి అరుణ్ కుమార్ (24), అదే మండలం భూపాలపట్నంకు చెందిన నాంపెల్లి అలేఖ్య (22) గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. దగ్గరి బంధువులు కూడా అయిన వీరు అలేఖ్య తల్లి దండ్రులకు తమ ప్రేమ విషయాన్ని తెలిపారు. అయితే అలేఖ్య తల్లి దండ్రులు కొంత కాలం క్రితం అరుణ్ ఇంటికి వెళ్లి మీ అబ్బాయికి మా అమ్మాయిని ఇస్తామని ఆయన తల్లి దండ్రులను అడిగారు. అరుణ్ తల్లి దండ్రులు ఇప్పుడే పెండ్లి చేయమని చెప్పారు. అప్పటి నుంచి ఈ రెండు కుటుంబాలు కాస్త దూరంగా ఉంటున్నాయి. ఈ మధ్య అలేఖ్యకు వేరే సంబంధం చూసి పెండ్లి నిశ్చయం చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు ప్రేమికులు మనస్థాపానికి గురయ్యారు. బుధవారం కాలేజీకి వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చుకుంటానని భూపాలపట్నం నుంచి అలేఖ్య కరీంనగర్‌కు వచ్చి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అరుణ్ వద్దకు వెళ్లింది. అక్కడి నుంచి ఇద్దరు కలిసి స్థానిక వావిలాలపల్లిలో అరుణ్ అద్దె గదికి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని కరీంనగర్ త్రీ టౌన్ సీఐ తెలిపారు. అరుణ్ తండ్రి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

## అసత్య ప్రచారాలు చేస్తే పరువునష్టం కేసు వేస్తాం : టీజీపీఎస్సీ

ఈ పరీక్షలకు మొత్తం 31,383 మంది క్వాలిఫై అవగా కేవలం 21,093 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే 67.17 శాతం మాత్రమే పరీక్ష రాశారన్నమాట. దీని ప్రకారం ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్నారు. మరోవైపు గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల వెల్లడికి ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తుంది. అయితే తాజాగా గ్రూప్ 1 ఉద్యోగాలపై కొందరు వ్యక్తులు తప్పుడు వార్తలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా వీటిపై స్పందించిన టీజీపీఎస్సీ ఆ వార్తలను ఖండిరచింది. సోషల్ మీడియాలో జరుగుతోన్న అసత్య ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పరువునష్టం దావా వేస్తామంటూ కమిషన్ ప్రకటించింది. అతి త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు వెల్లడిస్తామని స్పష్టం చేసింది. మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని.. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్ల వారీగా మార్కులు చేసుకోవచ్చని పేర్కొంది. అంతేకాకుండా గ్రూప్ 1 నియామక ప్రక్రియ పారదర్శకంగానే జరుగుతోందని, ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకున్నామనీ పేర్కొంది. సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను అభ్యర్థులు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. టీజీపీఎస్సీ గ్రూప్ –1 పోస్టుల అమ్మకమంటూ సోషల్‌మీడియాలో గత కొన్ని రోజులుగా జోరుగా ప్రచారం జరగడంతో టీజీపీఎస్సీ స్పందించింది. తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై మార్చి 5 బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అలాగే సైబర్ క్రైమ్స్ డీసీపీకి సైతం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. గ్రూప్ 1 ఆశావాహుల్లో అపోహలు, గందరగోళం సృష్టించేందుకు నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ పరువునష్టం దావా వేసినట్టు కమిషన్ ఇన్‌చార్జి కార్యదర్శి సుమతి తెలిపారు. గ్రూప్1 ఫలితాలను పారదర్శకంగా ప్రాసెస్ చేస్తున్నామని, ఏ అభ్యర్థికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు.

## రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తున్నాం : భారత్

రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తూ.. గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'విదేశాంగ మంత్రి జైశంకర్ యూకే పర్యటనలో చోటు చేసుకున్న భద్రతా ఉల్లంఘన ఫుటేజీని మేం చూశాము. వేర్పాటువాదులు, తీవ్రవాదుల రెచ్చగొట్టే చర్యలను, ప్రజాస్వామ్య స్వేచ్ఛ దుర్వినియోగం కావడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇలాంటి సందర్భాల్లో ఆతిథ్య దేశం వారి దౌత్యపరమైన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చాలి. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటుందని మేం ఆశిస్తున్నాం' అని ప్రకటనలో పేర్కొంది. కాగా, జై శంకర్ ఈనెల 4న యూకే పర్యటకు వెళ్లిన విషయం తెలిసిందే. ఐదు రోజుల పర్యటనలో భాగంగా 9వ తేదీ వరకూ అక్కడే ఉండనున్నారు. ఈ నేపథ్యంలో పలు సమావేశాలకు హాజరవుతున్నారు. బుధవారం రాత్రి లండన్‌లోని ఛాతమ్ హౌస్ లో నిర్వహించిన అధికారిక సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు ముగించుకొని బయటకు వచ్చిన సమయంలో కొందరు ఖలిస్థానీ అనుకూల వ్యక్తులు దుశ్చర్యకు పాల్పడ్డారు. ఖలిస్థానీ జెండాలను ప్రదర్శిస్తూ భారత్, కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ గుంపులోని ఓ వ్యక్తి భారత జెండాను చేత పట్టి మంత్రి కారుకు అత్యంత సమీపంలోకి దూసుకొచ్చాడు. జాతీయ జెండాను అవమానించేలా ప్రవర్తించాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. కారువైపు దూసుకొచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం

అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు.

## చిరుత సంచారం

మొక్కజొన్న చేను వద్ద చిరుత పులి తిరుగుతున్న వీడియోను ఓ మహిళ రికార్డు చేసిందంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం పులి పాదముద్రలు గుర్తించాకే స్పష్టత ఇస్తామని చెబుతున్నారు. స్థానికులు మాత్రం చిరుత పులి వార్తలపై ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా చిరుత సంచారం వార్త జిల్లాలో తీవ్రం భయాందోళనకు గురిచేస్తోంది.అయితే జిల్లాలో గత 15 రోజులుగా పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే ఓ చోట కనిపించిందంటూ అటవీ అధికారులకు సమాచారం అందడం, వారు అక్కడకు చేరుకుని పాదముద్రలు గుర్తించేలోగా వేరే ప్రదేశానికి వెళ్లిపోవడం జరుగుతూ వస్తోంది. గత పది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది జిల్లాలో. ఈ క్రమంలో గోరుగత్తుపల్లికి సంబంధించిన ఓ వీడియో మాత్రం సామాజిక మాద్యమాల్లో తెగ వైరల్‌గా మారింది. ఆ గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు ఈ వీడియోను చిత్రీకరించినట్లు చెబుతున్నారు. మొక్కజొన్న చేను గట్టుపై నుంచి చిరుత వెళ్తున్న దృశ్యాలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి.

# బాబోయ్.. ఇసుక ర్యాంపులు మాకొద్దు

మొదటిపేజీ తరువాయి

అధిక ఆదాయం లేదనే వంకతో ఇపుడు రేజింగ్ కాంట్రాక్టర్లు చేతులెత్తేసి రకరకాల కారణాలు చూపి వారిని తొలగిస్తున్నారు. వారికి జరిగిన నష్టాన్ని సర్కార్ భరించే చర్యలు ముందుగా చేపట్టకపోవడంతో కార్మికుల కుటుంబాలు వీధినపడే పరిస్థితి దాపురిస్తోంది. తామంతా ర్యాంపులపై ఆధారపడి జీవిస్తున్నాం. ఇపుడు ర్యాంపుల వలన ఆదాయం పెరిగినట్లు ప్రభుత్వం లెక్కలు చెబుతున్నందున తమ అవసరం లేదనే కారణం చూపి తొలగించకుండా ఇంతకాలం కాంట్రాక్టర్లు తమకి ఇచ్చిన వేతనాలు ఇపుడు ప్రభుత్వమే భరించి చెల్లించి ఆదుకోవాలని కార్మికులు కోరుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంకా ప్రారంభంకాని ఇసుక ర్యాంపుల్లో కూడా అవినీతి జరుగుతున్నట్లు కొన్ని పత్రికలు అవాస్తవ కథనాలు రాయడం ఆశ్చర్యం కలిగిస్తోందని, ఆ కథనాలపై సమగ్ర విచారణ జరపకుండా సర్కార్ అలర్ట్ అయి లేనిపోని కండీషన్లు పెట్టి మా పొట్ట కొడుతోందని కార్మిక కుటుంబాలు మండిపడుతున్నారు. తమకి జరిగే నష్టం అవాస్తవ కథనాలు రాసిన పత్రికలు భర్తీ చేస్తాయా అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే కొత్త ర్యాంపులు ప్రారంభానికి నోచుకోని కారణంగా కోట్లు ఖర్చు పెట్టి ఇసుక ర్యాంపులు దక్కించుకున్న కమిటీలు, రేజింగ్ కాంట్రాక్టర్లు మథనపడుతున్నారు. లాభాలు రాకున్నా ర్యాంపులు ప్రారంభమై కనీసం పెట్టుబడులు వస్తే చాలని ఎదురు చూస్తున్నారు.



### ఇకపై ర్యాంపుల జోలికి వెళ్ళం

ప్రభుత్వం రేజింగ్ కాంట్రాక్టర్స్‌కి, కార్మికులకు మేలు చేసే విధంగా సరికొత్త ఇసుక పాలసీ తీసుకరాకుంటే ఇకపై తాము ర్యాంపుల జోలికి వెళ్ళమని రేజింగ్ కాంట్రాక్టర్లు, కమిటీలు చెబుతున్నాయి. ఆదాయం రాకుండా చేతి నుంచి ఖర్చులు పెట్టి నష్టపోలేము కదా అనేది వారి మాట. మార్గ మధ్యంలో ఎక్కడైనా ఇసుక లారీ దిగబడితే ఎంత దూరమైనా జెసిబి పంపి దాన్ని బయటకు తీయించి క్షేమంగా పంపాలి. ఇలాంటి సమస్యలు ప్రతిరోజు ఎదురౌతాయి. ఆ ఖర్చులు లారీ ఓనర్స్ భరించలేరు. బరకం కట్టే కూలీలకే వారు డబ్బులు ఇచ్చే పరిస్థితిలేక చేతులెత్తేస్తున్నారు. డ్రైవర్లే కట్టుకోవడంతో కూలీల ఉపాధి పోయింది. దుమ్ము లేవకుండా వాటర్ ట్యాంకులు పెట్టి రోడ్డు తడిపించడం, తోటలపై దుమ్ము, ధూళి పడకుండా దారిపక్కన చేన్లుకు పరదా (క్లాత్) కాంట్రాక్టర్లే కట్టించాలి. లేదంటే రైతులు ఆందోళన చేసి ర్యాంపులు ఆపుతారు. ఇసుక ర్యాంపుల నిర్వహణలో రోజు ఇలాంటి కనిపించని ఖర్చులు ఎన్నో ఉంటాయి. అవి జేబులో నుంచి పెట్టుకొని ర్యాంపులు నడపాలా అనేది కాంట్రాక్టర్ల ప్రశ్న. ఈ విధంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏజెన్సీలో ఎందరినో పోషిస్తున్న విషయం ప్రభుత్వం పట్టించుకోకుండా అవినీతి అక్రమాలను కట్టడి చేయడం అంటూ ఇదే పద్ధతి కొనసాగితే ఏజెన్సీలో ఒక్క ఇసుక ర్యాంపు కూడా నడిచే పరిస్థితి కనిపించడంలేదు. అదే జరిగితే ప్రభుత్వం ఆదాయం సమకూర్చుకుంటూనే గిరిజనులకు ఆర్థిక చేయూతనిస్తూ, గిరిజన పల్లెలను అభివృద్ధి చేయాలనే లక్ష్యం కుంటుపడే ప్రమాదం లేకపోలేదు. కనుక చేతులు కాల్చుకొని ఆకులు పట్టుకోవడం కంటె అటు ప్రభుత్వం, ఇటు గిరిజనులు నష్టపోకుండా ప్రస్తుత విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలనే డిమాండ్ మన్యంలో బలంగా వినిపిస్తోంది. ఈ తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే ఇసుక ర్యాంపులే అధికార పార్టీని ఓడిస్తాయనే అభిప్రాయం లేకపోలేదు. కార్మికులు ఉపాధి కోల్పోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమనే కారణంతో స్థానిక అధికార పార్టీ నాయకులపై కస్సుబుస్సుమంటున్నారు. ఇక్కడి పరిస్థితులు మీరైనా సీఎం దృష్టికి తీసుకెళ్ళలేరా అని ర్యాంపుల ఆధారిత కుటుంబాలు లోకల్ కాంగ్రెస్ నాయకులు కనిపిస్తే నిలదీస్తున్నారు. ర్యాంపులు ఆగిపోకుండా నడవాలంటే కనీసం ఒకటి రెండు అదనపు బకెట్స్‌కి అయినా అనుమతి ఇవ్వాలి లేదా కాంట్రాక్టర్స్‌కి అయ్యే అదనపు ఖర్చులు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తున్నారు. అన్ని రకాల సమస్యలు అధ్యయనం చేసి సరికొత్త ఇసుక పాలసీ తీసుకురావాలనేది వారి కోరిక. లేదంటే ర్యాంపుల మనుగడ ప్రశ్నార్థకం అనేది రేజింగ్ కాంట్రాక్టర్స్ అభిప్రాయం.


IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: LB NAGAR
O.S. No. 157of 2025
Between:
KOTI SUNITHA and Another ...Plaintiffs
And
1. D.VENKATA RAMA KRISHNA
2. THE MRO HAYATHNAGAR MANDAL
3. All Concerned ...Defendants
NOTICE
To,
All Concerned ...Defendant No.3
Please take notice that the above named plaintiffs filed a suit for declare the plaintiffs are the absolute owner and possessor of the House on Plot No: 20 WESTERN PART, admeasuring 140 Sq.Yards or equivalent to 117.05 Sq. Meters, and having plinth area of 850 Sq.Feets with RCC Roof, in Survey Nos. 154, 188 and 189, situated at GANDHI NAGAR of SAHEBNAGAR KALAN VILLAGE, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under GHMC Limits, Ward No.5, Block No.2 of LB Nagar Circle and bounded by: North: 30 Feet Wide Road, South: Plot No. 21, East: Plot No. 20 Eastern Part, West: 30 Feet Wide Road.
If any persons are having objection or right, title, interest and claim whatsoever in and over the aforementioned property and the legal heir of Late GUBBALA SUBBARAO PRASAD S/o Late G.VERRI BABU they may appear before the Hon'ble Court on Dt: 02/04/2025 at 10:30 A.M., if you fails to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence as per Law.
//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
M/s. CH.SURESH, K.RAMA MURTHY
Advocates,
Plot No.149, H.No.4-13-86/11, Huda Sai Nagar Colony, Vanasthalipuram, Hyderabad-70.
Cell:98485 97228.
Counsel for the Plaintiffs

IN THE COURT OF HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE-Cum-JUDICIAL MAGISTRATE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI
O.S.No. 139 OF 2025
BETWEEN:-
GOTTUMUKKALA SHARADA .... PLAINTIFF
AND
The TAHSILDHAR, MALKAJGIRI MANDAL&Another .... DEFENDANT Nos.1 & 2
To:
ALL CONCERNED (D-2)
Please take Notice that the above named Plaintiff has filed the above Suit for Declaration declaring the Plaintiff as the only Legal heir of Late Sri NIMMAGADDA LAKSHMI PRASAD (Father) and Late Smt. NIMMAGADDA SRI LAKSHMI (Mother) R/o H.No.13-54/1. Yadava Nagar, Near Ganapathi Devalayam, Malkajgiri, Mechal-Malkajgiri District-47, who both died on 08/02/2023 and 07/04/2023 respectively. The said case stands posted to 20.03.2025 at 10.30 A.M. If any person/s having any objection/s or claim/s, they may be present before the above Hon'ble Court on the said date & time, either in person or through an advocate, failing which the matter will be decided in accordance of the law.
(BY THE ORDER OF THE HONOURABLE COURT)
DATE : 27/02/2025 PLACE : MALKAJGIRI
VIJAY KUMAR SUNNAPU, M.A., LL.B.,
MACHIRAJU. M , B.Com., LL.B.,
ADVOCATES
FLAT No.502, 5th FLOOR, SWAMY REDDY & SURYANARAYANA RESIDENCY, STREET No.11, H.M.T. NAGAR, NACHARAM, HYDERABAD- 500 076
CELL: 09391138926 8686601426

IN THE COURT OF XII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
I.A.No. 1172 of 2024
In
O.S. No. 764 of 2024
BETWEEN:
Krishna Kumar & 16 others .... Petitioners/Plaintiffs
AND
Shankar Hills Plots Purchasers Welfare Association, (Regd.No.2210 of 1989) Rep. by its Secretary .... Respondent/Defendant
To,
Shankar Hills Plots Purchasers Welfare Association,(Regd.No.2210 of 1989) Rep. by its Secretary Office at Flat No.202, Manikanta Apartments, Bhagyanagar Colony, Kukatpally, Hyderabad – 500 072.
WHEREAS the above named petitioners/Plaintiffs has filed Suit along with Injunction Application for perpetual injunction under Order XXXIX Rule 1 & 2 of CPC for restraining the Respondent/Defendant its agents, servants, henchmen or any other person or persons representing them from interfering in possession of the schedule property. The said petition is coming for your notice and appearance you are hereby ordered to appear before this Hon'ble court on 03.04.2025 at 10.30 A.M. either in person or through an Advocate. Failing which, the said petition will be heard and determined set-exparte.
BY ORDER OF THE COURT.
R.A. ACHUTHANAND
K.SRINIVASA RAO
Advocates
H.No.1-1-651/7/1, Gandhi Nagar. HYDERABAD 500 080 Tel: 27613027

IN THE COURT OF XII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
O.S. No. 764 of 2024
BETWEEN:
Krishna Kumar & 16 others .... Plaintiffs
AND
Shankar Hills Plots Purchasers Welfare Association, (Regd.No.2210 of 1989) Rep. by its Secretary. ....Defendant
To,
Shankar Hills Plots Purchasers Welfare Association, (Regd.No.2210 of 1989) Rep. by its Secretary Office at Flat No.202, Manikanta Apartments, Bhagyanagar Colony, Kukatpally, Hyderabad – 500 072.
WHEREAS the above named Plaintiffs has filed suit for perpetual injunction for restraining the Defendant from interfering in possession and enjoyment in respect of all that agricultural land bearing Sy.No.163, Sy.No.164 and Sy.No.167 admeasuring Ac.30.30 gts., situated at Vattinagula Palli Village, Gandipet Mandal, Rangareddy, Telangana. The said suit is coming for your notice and appearance you are hereby ordered to appear before this Hon'ble court on 03.04.2025 at 10.30 A.M. either in person or through an Advocate. Failing which, the said petition will be heard and determined set-exparte.
BY ORDER OF THE COURT.
R.A. ACHUTHANAND
K.SRINIVASA RAO
Advocates
H.No.1-1-651/7/1, Gandhi Nagar. HYDERABAD 500 080
Tel: 27613027


## ఎస్ఎల్‌బీసీ ఘటనపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్

పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ రెండు నివేదికల అంశంపై స్పష్టతను ఇవ్వాలని.. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మంది కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజల తరపున ఈ అంశంపై పూర్తి వివరాలు విడుదల చేయాలని కేటీఆర్ అడిగారు. ఈ ప్రమాదానికి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తమిళనాడు డిప్యూటీ సీఎంకు సుప్రీంకోర్టులో ఊరట

కాగా, 'సనాతన ధర్మం'పై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై హిందూ సంఘాలు, పలువురు తీవ్రంగా తప్పుపట్టారు. ఇక ఆయన వ్యాఖ్యలపై దేశావ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అనేక ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదయ్యాయి. తాజాగా బీహార్‌లో ఇదే అంశంపై మరో కేసు నమోదైంది. దీంతో ఉదయనిధి స్టాలిన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఏకీకృతం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.

## బెజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

హైదరాబాద్ :
ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం నెలకొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా జోష్ కనిపిస్తోంది. పార్టీ కార్యాలయం వద్ద గత రెండురోజులుగా సందడి వాతావరణం కనిపిస్తోంది. వచ్చిపోయే వారితో పాటు, ఒకరినొకరు అభినందనలు తెలుసుకుంటున్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లోనూ ఇదే జోష్ చూపాలని పార్టీ నేతలు చర్చిస్తున్నారు. ఈ జోష్‌తోనే రాబోయే అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను కూడా రూపొందిస్తోంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఛరిష్మా తెలంగాణలో డబుల్ ఇంజిన సర్కార్ తథ్యమని కమలనాథులు అంటున్నారు. వచ్చే స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని యోచన చేస్తోంది. త్వరలోనే ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ప్రధాని మోదీతో సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు సమన్వయం చేస్తున్నారు.

## ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి

మొదటిపేజీ తరువాయి

శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు. శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని షన్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోపణలకు ప్రజలే సరైన సమాధానం



ఇచ్చారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టులాంటిదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇద్దురు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి అభినందించారు.

## అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్టు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు.కేంద్ర ప్రభుత్వంగా కాదు.. మా బాధ్యతగా ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నాం అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..అన్నారు.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో.. రెండో చర్చ విశాఖలో నిర్వహించాం అన్నారు.. విశాఖలో బ్జడెట్ పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం అన్నారు.. ఇక, పోలవరం ప్రాజెక్ట్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చాం.. కేంద్ర ప్రభుత్వంగా కాదు, మా బాధ్యతగా సహకారం అందిస్తున్నాం అన్నారు.. స్టీల్ ప్లాంట్ ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్ల సహకారం అందిస్తున్నాం.. పారిశ్రామిక కారిడార్ కు.. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నాం అన్నారు. అయితే, సాంకేతిక సమస్యలు వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందన్నారు నిర్మలా సీతారామన్.. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చాము. ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం. అది జాతీయ ప్రాజెక్ట్ అని స్పష్టం చేశారు.. ఇక, 12 లక్షలు వరకు టాక్స్ కట్టే అవకాశం లేకుండా వెసులుబాటు ఇచ్చాము. సర్వీస్ సెక్టార్ లో నిర్దిష్టమైన ఆదాయం వస్తుంది. ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.. మరోవైపు.. నేను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించాను. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నాము. ఆత్మ నిర్బర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాలు నుంచి తెచ్చుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.. విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామని వెల్లడిరచారు.. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడ ప్రభుత్వంతో చర్చలు జరుపు



తున్నారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితి మీద పడుతుందన్నారు.. నూతన పద్ధతులు ద్వారా ఆదాయపను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేశామని తెలిపారు.. మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు.. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గుతుందని ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI Bank of India
**కూకట్‌పల్లి బ్రాంచ్,**
1వ అంతస్తు, ఎడిఆర్ ఎస్టేట్, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072.
టెలి: 040-26063535, ఇ-మెయిల్: kukatpally.Telangana@bankofindia.co.in

**తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకొనుటకు రుణగ్రహీతకు ముందస్తు వేలం నోటీసు**

**దిగువ వారికి, శ్రీ ఉలసత నరేంద్ర కుమార్ రెడ్డి,** చిరునామా: ఇం.నెం. 101, ఎంబజి 80, శివసాయి రెసిడెన్సీ, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్-500045.
**విషయము:** గోల్డ్ లోన్ ఖాతా నెం. 862477610001229లోని బకాయి చెల్లించుటగురించి నోటీసు.
సర్,
మీ గోల్డ్ లోన్ ఖాతా నంబర్: 862477610001229 గురించి మీకు తెలియజేయడం ఏమనగా మీ ఖాతాలోని రుణ బకాయిలు చెల్లించనందున తేది: 23.06.2024 నుండి మీ ఖాతా ఎన్‌పిఎ ఖాతాగా మార్చబడింది. మీ ఖాతాలో ఉన్న బకాయి మొత్తాన్ని చెల్లించమని మేము గతంలో 11.09.2024 మరియు 20.02.2025 తేదీలలో నోటీసులు జారీ చేసాము. ఈ నోటీసులు డెలివరీ కాకుండానే తిరిగి వచ్చాయి. 23.06.2024 నాటికి బకాయి మొత్తం రూ. **22,116/-** మరియు 23.06.2024 నుండి సాలుకు 8.95% చొప్పున లెక్కించని వడ్డీ కలుపుకొని మొత్తం ఈ నోటీసు ప్రచురించబడిన 15 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు వర్తించే వడ్డీతో సహా, తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరడమైనది.
నిర్ణీత 15 రోజుల్లోపు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైతే, బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు మీ రుణ ఖాతా కింద సెక్యూరిటీగా తాకట్టు పెట్టిన బంగారాన్ని విక్రయించడానికి ముందుకు సాగుతారు. తదుపరి నోటీసు లేకుండా, బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం నిర్వహించబడుతుంది. అమ్మకపు ఆదాయం మొత్తం బకాయి రుణాన్ని కవర్ చేయడానికి సరిపోకపోతే, బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ పత్రాలు మరియు వర్తించే చట్టాల ప్రకారం రికవరీ కోసం తదుపరి చట్టపరమైన చర్యలను ప్రారంభిస్తుంది. మీ సెక్యూర్డ్ బంగారాన్ని విడిపించుకోవడానికి మరియు మీ తాకట్టు పెట్టిన బంగారం వేలాన్ని నివారించడానికి మీ బకాయి ఉన్న రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి మీరు వెంటనే బ్యాంక్ ఆఫ్ ఇండియా, కూకట్‌పల్లి బ్రాంచ్‌ను సంప్రదించాలని సూచించడమైనది. సంప్రదించండి: బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కూకట్‌పల్లి, హైదరాబాద్-500007, ఫోన్: 9583895578 & 9848123975.
**తేది: 07.03.2025** సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication.

**OFFICE OF THE RECOVERY OFFICER - I / II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**
**1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001**

**DEMAND NOTICE**

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/62/2024 04-02-2025

CANARA BANK
VERSUS
SUDHAKAR ENTERPRISES

(CD 1) (CD 1) Sudhakar Enterprises Factory At Lig 114 Road No 2near R S Brothers Kphb Kukatpally Hyderabad,Telangana.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/600/2021 an amount of Rs 5653404.06 ( Rupees Fifty Six Lakhs Fifty Three Thousands Four Hundred Four And Paise Six Only ) along with pendentellite and future interest @ 10.55 % Simple Interest Yearly w.e.f. 10/11/2021 till realization and costs of Rs 33484 ( Rupees Thirty Three Thousands Four Hundred Eighty Four Only ) has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on 18/03/2025 at 10:30 a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All Costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all ther proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 04/02/2025

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)



Chola Enter a better life
**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ B, C54 & C55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మకంగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైన్(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| | [A] | [B] | [C] | [D] | [E & F] | [G] |
|---|---|---|---|---|---|---|
| క్ర. సం | రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | స్వాధీనత రకము | రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | వేలం తేది & సమయం |
| 1. | రుణఖాతా సం(లు).:HL02HBD000027844 1) శ్రీ/ శ్రీమతి సుజాత కుమారిపల్లి 2) శ్రీ/ శ్రీమతి విశల్ కుమ్మారిపల్లి ఇరువురి నివాసం : పి.నెం.525, ఎస్‌పిఎస్ టౌన్ షిప్ హైదరాబాద్, తెలంగాణ-501101 మరియు యెన్నెపల్లి గ్రామం, వికారాబాద్, వికారబాద్ ఎస్‌పిఎస్ టౌన్‌షిప్, హైదరాబాద్- 501101. | 05.03.2025 నాటికి రూ. 28,78,867/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల అరవై ఏడు మాత్రమే) | వికారాబాద్ మున్సిపాలిటీ మరియు జిల్లా, యెన్నెపల్లి గ్రామం, సూర్య ప్రకాశ్ శాటిలైట్ టౌన్‌షిప్ వద్దగల సర్వే నెం. 108/1 & 108/4లో 100.91 చ.గ.ల విస్తీర్ణం గల భూమి, ప్లాట్ నెం. 525/భాగం (దక్షిణ భాగం)పై నిర్మించబడిన గృహం యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 525/భాగం, దక్షిణం: ప్లాట్ నెం. 524, తూర్పు: ప్లాట్ నెం. 526, పడమర: 40' వెడల్పు రోడ్డు. | నిర్మాణాత్మక స్వాధీనత | రూ.44,85,600/- (రూపాయలు నలభై నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందలు మాత్రమే) / రూ.4,48,560/- (రూపాయలు నాలుగు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందల అరవై తొమ్మిదిమాత్రమే) | 07.04.2025న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో) |

• తనిఖీ తేది & సమయం : 04.04.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన • కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
• పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్ధన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 05.04.2025న సా. 05.00 గం॥ల వరకు.

* చెల్లింపు తేది మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు.
ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారులు శ్రీ మల్లాల రవికిరణ్, మొబైల్ నెం.9550507572, ఇ-మెయిల్ ఐడి:ravikiranmg@chola.murugappa.com /శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖావి, మొబైల్ నెం.7305990872 వారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.
సం/-
తేది: 05.03.2025 అధీకృత అధికారి
ప్రదేశం: వికారాబాద్, ఆంధ్రప్రదేశ్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున



బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
**మధురానగర్ బ్రాంచ్,**
ఇం.నెం. 8-3-678/42/23, నవోదయకాలనీ రోడ్, గణపతి కాంప్లెక్స్ దగ్గర, ఎల్లారెడ్డి గూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.

**తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకొనుటకు రుణగ్రహీతకు ముందస్తు వేలం నోటీసు**

**దిగువ వారికి, శ్రీ/శ్రీమతి/కుమారి శ్రీ రాములు మంగలి,** చిరునామా: 8-3-231/ఎ/464/ఎ, శ్రీ కృష్ణ నగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045, మొబైల్ నెం. 9505323260.
**విషయము:** గోల్ లోన్ ఖాతా నెం. 64640600001164 లోని బకాయి చెల్లించుటగురించి నోటీసు.
సర్,
మీ గోల్డ్ లోన్ ఖాతా నంబర్: 64640600001164 గురించి మీకు తెలియజేయడం ఏమనగా మీ ఖాతాలోని రుణ బకాయిలు చెల్లించనందున 01.11.2022 నుండి మీ ఖాతా ఎన్‌పిఎ మార్చబడింది. మీ ఖాతాలో ఉన్న బకాయి మొత్తాన్ని చెల్లించమని మేము గతంలో 02.03.2024, 18.05.2024 మరియు 05.03.2025 తేదీలలో నోటీసు జారీ చేసాము. ఈ నోటీసులు డెలివరీ కాకుండానే తిరిగి వచ్చాయి. 18.05.2024 నాటికి బకాయి మొత్తం రూ. 55,160.00 మరియు 18.05.2024 నుండి లెక్కించని వడ్డీతో కలుపుకొనిమొత్తం ఈ నోటీసు ప్రచురించబడిన 15 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు వర్తించే వడ్డీతో సహా, తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరడమైనది.
నిర్ణీత 15 రోజుల్లోపు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, బ్యాంక్ ఆఫ్ బరోడా వారు మీ రుణ ఖాతా కింద సెక్యూరిటీగా తాకట్టు పెట్టిన బంగారాన్ని విక్రయించడానికి ముందుకు సాగుతారు. తదుపరి నోటీసు లేకుండా, బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం నిర్వహించబడుతుంది. అమ్మకపు ఆదాయం మొత్తం బకాయి రుణాన్ని కవర్ చేయడానికి సరిపోకపోతే, బ్యాంక్ ఆఫ్ బరోడా రుణ పత్రాలు మరియు వర్తించే చట్టాల ప్రకారం రికవరీ కోసం తదుపరి చట్టపరమైన చర్యలను ప్రారంభిస్తుంది. మీ సెక్యూర్డ్ బంగారాన్ని విడిపించుకోవడానికి మరియు మీ తాకట్టు పెట్టిన బంగారం వేలాన్ని నివారించడానికి మీ బకాయి ఉన్న రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి మీరు వెంటనే బ్యాంక్ ఆఫ్ బరోడా, మధురానగర్ బ్రాంచ్‌ను సంప్రదించాలని సూచించడమైనది. సంప్రదించండి: బ్యాంక్ ఆఫ్ బరోడా, మధురానగర్ బ్రాంచ్, ఇం.నెం. 8-3-678/42/23, నవోదయ కాలనీ, గణపతి కాంప్లెక్స్ దగ్గర, హైదరాబాద్-500073.
**తేది: 07.03.2025** సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ బరోడా


## మహిళలు ప్రతి ఒక్కరూ

# ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)** మహిళలు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించి, క్యాన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని నర్సింగాయపల్లిలో ఉన్న ఎం సి హెచ్ లో మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ మహిళలు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించి క్యాన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా కాపాడుకోవాలని సూచించారు. ప్రస్తుతం మన ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డయాబెటిస్, రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, విటమిన్ డి 3, విటమిన్ బి12, థైరాయిడ్ వంటి వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలను మహిళా ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా వినియోగించుకుని తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలాన్నారు. ప్రస్తుతం మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అనేది ప్రధాన సమస్యగా మారిందని, దీన్ని ముందుగానే గుర్తించడం ద్వారానే అరికట్టడం సాధ్యమని చెప్పారు. క్యాన్సర్ మహమ్మారిని స్క్రీనింగ్ ద్వారా ముందుగానే గుర్తించినట్లయితే ప్రాణానికి ముప్పు లేకుండా కాపాడుకో వచ్చని చెప్పారు. స్క్రీనింగ్ ద్వారా ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే జీవనశైలిలో మార్పులు చేపట్టి లేదా చికిత్స తీసుకుని ప్రాణాలను కాపాడుకోవచ్చని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో పిహెచ్సి ల స్థాయిలోనే మంచి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. జిల్లాలోని ఎన్ ఆర్ సి సెంటర్ ద్వారా 400 మంది సామ్, మామ్ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచినట్లు చెప్పారు. నర్సింగాయపల్లి ఎం సి హెచ్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వేగంగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.




బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI Bank of India
**చెర్లపల్లి బ్రాంచ్,**
ఇసి నగర్, చెర్లపల్లి బ్రాంచ్, హైదరాబాద్-500051.
ఫోన్ నెం. 040-29550440.
ఇ-మెయిల్: cherlapally.telangana@bankofindia.co.in

**స్వాధీనతా నోటీసు**
**(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 27.08.2024** ప్రకారము రుణగ్రహీతలు **శ్రీ బండారి భాను చందర్ & శ్రీ బండారి బాల్ రాజ్,** ప్లాట్ నెం. 19 ఉత్తర భాగము & ప్లాట్ నెం. 20 దక్షిణ భాగము, సర్వే నెం. 39 & 40, విఆర్‌ఆర్ హోమ్స్, ఫేజ్-1, అహ్మద్‌గూడ గ్రా॥, కీసర మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 25,02,512/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల రెండు వేల ఐదు వందల పన్నెండు మాత్రమే) + 29.07.2024** నుండి గృహ రుణం కొరకు సాలుకు **@9.0%** రేటు చొప్పున వడ్డీ, నెలవారి చెల్లింపులు మరియు బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, చార్జీలు, వ్యయాలు మొ॥గు॥ కొలుపుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
**శ్రీ బండారి భాను చందర్ & శ్రీ బండారి బాల్ రాజ్,** ప్లాట్ నెం. 19 ఉత్తర భాగము & ప్లాట్ నెం. 20 దక్షిణ భాగము, సర్వే నెం. 39 & 40, విఆర్‌ఆర్ హోమ్స్, ఫేజ్-1, అహ్మద్‌గూడ గ్రా॥, కీసర మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ వారు రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 05 మార్చి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
**శ్రీ బండారి భాను చందర్ తండ్రి శ్రీ బండారి సిద్ది రాములు మరియు శ్రీ బండారి బాల్ రాజ్ తండ్రి శ్రీ బండారి సిద్ది రాములను** మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 25,02,512/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల రెండు వేల ఐదు వందల పన్నెండు మాత్రమే)లను** గృహ రుణం కొరకు సాలుకు **@9.0%** రేటు చొప్పున వడ్డీ, నెలవారి చెల్లింపులు మరియు బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, చార్జీలు, వ్యయాలు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESI చట్టములోని సెక్షన్ 13 నందలి ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.

**స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ:**
తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, అహ్మద్‌గూడ గ్రా॥, ఫేజ్-1, విఆర్‌ఆర్ హోమ్స్, ఎస్.నెం. 39 & 40లోని ప్లాట్ నెం. 19 ఉత్తర భాగము & ప్లాట్ నెం. 20 దక్షిణ భాగములోని నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 20 ఉత్తర భాగము, **దక్షిణం:** ప్లాట్ నెం. 19 దక్షిణ భాగము, **తూర్పు:** ప్లాట్ నెంలు. 44 & 45, **పడమర:** 25' వెడల్పు రోడ్డు.
ప్రదేశం: హైదరాబాద్, సం/- అధీకృత అధికారి,
తేది: 05.03.2025, బ్యాంక్ ఆఫ్ ఇండియా


- హలీంలో పోషకాహారలు పుష్కలం వీధి వీధిన వెలసిన హలీం సెంటర్లు
- ముస్లింలతో పాటు ఇతర మతస్తులు సైతం
- ఇష్టపడే వంటకం హలీం హలీం సెంటర్లతో వందలాది మందికి ఉపాధి

# నోరూరించే హలీం...



కోదాడ పట్టణంలో ప్రమీల టవర్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన షాహి హైదరాబాద్ హలీం సెంటర్.



© BCCL 2025

**పోషక విలువలతో కూడిన రుచికరమైన ప్రత్యేక మంసాహార వంటకం. చాలా మంది.. ముఖ్యంగా పట్టణవాసులు ఎప్పుడు రంజాన్ వస్తుందా.. ఘుమ ఘుమలాడే హలీంను ఎప్పుడు రుచి చూద్దామా అని ఎదురుచూస్తారంటే దీనికి ఉన్న ఆదరణను అర్థం చేసుకోవచ్చు. కోదాడ పట్టణంలో అయితే వీధివీధినా మటన్, చికెన్ హలీం భట్టీల వెలిశాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని పురపాలికల్లోనూ అమ్మకాలు ప్రారంభమయ్యాయి.హలీం వెనుక ఎవరికి తెలియని గొప్ప విశేషాలు ఉన్నాయి.**

**కోదాడ, మార్చి 7 (నినాదం న్యూస్) :** హలీం.. హలీంకు గొప్ప చరిత్ర ఉందని నిపుణులు అంటున్నారు. కేవలం ముస్లిం మాత్రమే కాకుండా.. అందరూ దీన్ని ఎంతో ఇష్టంగా తింటారు. ఈ రంజాన్ సమయంలో ఎక్కడ చూసినా హలీమ్ సెంటర్?లు కనిపిస్తాయి. నోరూరించే హలీం తినేందుకు చిన్నా, పెద్ద ఎంతో ఆసక్తిగా ఉంటారు. ఇది చాలా రుచిగా ఉండటమే కాదు ఆరోగ్యాన్నికూడా ఇస్తుంది. రోజంతా ఉపవాసం ఉండటం వల్ల హలీం తింటే తిరిగి పొందవచ్చని చెబుతారు. ఎంతో మంది ఇష్టం తినే ఈ హలీంని అరేబియన్స్ తీసుకువచ్చారు. హలీంని హరీస్ అని పిలుస్తారు. 10వ శతాబ్ధంలో కితాబు హల్ తబిక్ వంటల పుస్తకంలో హలీం రిస్పీ గురించి తొలిసారిగా రాశారు. హైదరాబాద్ నిజాం ఆర్మీ దగ్గర ఉండే అరేబియన సైన్యం భారత్ కి తీసుకువచ్చింది.



**ఒక్కొక్కరు ఒక్కొక్క పేరు...**

హలీంని ఒక్కొక్కరు ఒక్కొ పేరుతో పిలుస్తారు. అరేబియన్ లు, హర్మనియా వారు హరీస్ అంటారు. టర్కీ, ఇరాన్, అజర్ బెజాన్, ఇరాక్ లో హలీంని దాలిమ్ అని అంటారు. పాకిస్థాన్ లో కిచ్?రా అని పిలుస్తారు. ఈ హలీంని మాంసంతో తయారు చేస్తారు.మటన్. చికెన్‌తో తయారు చేస్తారు. చూసేందుకు పెస్ట్ లాగా మెత్తగా ఉంటుంది. ఇందులో ఉపయోగించే పదార్థాలన్నిటీలోనూ పోషకాలు సమవృద్ధిగా ఉంటాయి. గోధుమలు, నెయ్యి, అల్లం వెల్లుల్లి పెస్ట్, పసుపు, శనగపప్పు, మినపప్పు వేస్తారు. ఇవే కాదు.. మసాల కోసం.. ధనియాలు, జిలకర, దాల్చిన చెక్క, యాలకులు, లవంగాలు, నల్లమిరియాలు, కుంకుమ పువ్వు, డ్రై ఫ్రూట్స్ పిస్తా, జీడిపప్పు, అంజిర, బాదంపప్పు వేస్తారు. గ్రేవీగా ఉండే వేడివేడి హలీం చూస్తే..ఎవరికైనా నోరూరిపోతుంది. దాని మీద కొత్తిమీర ఫ్రైడ్ ఉల్లిపాయలు, నిమ్మకాయ ముక్కవేసి గానూష్ వేస్తారు. ముఖ్యంగా నెయ్యి వేసుకుని తింటే. ఆ రుచి వేరే లెవల్. క్యాలరీ అధికంగా ఉండే హలీం చాలా మేలు చేస్తోంది. ఇదీ తక్షణమే శరీరానికి శక్తినిస్తుంది. ఇందులో పీచు పదార్థం కారణంగా నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందువల్ల పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది.

ఇందులో డ్రైఫ్రూట్స్ చేర్చడం వల్ల శరీరానికి చాలా మేలు చేస్తోంది. యాంటియాక్సిడెంట్లు పుష్కలంగా అందుతాయి. మటన్, డ్రైఫ్రూట్స్, ప్రొటిన్ అధికంగా ఉన్న ఆహారం. గోధుమలు ఉపయోగించడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. దీన్ని తయారికి ఉపయోగించే మసాల దినుసుల్లో పోటాషియం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటు, కిడ్నీ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మధుమెహంతో బాధపడేవారికి మంచి ఫుడ్ అని చెప్పాలి. హలీం తయారు చేయడానికి దాదాపు 6 నుంచి 7 గంటలు పట్టవచ్చు. సూర్యాపేట పట్టణంతోపాటు కోదాడ హుజూర్నగర్ పట్టణాల్లో ప్లేట్ చికెన్ హలీం రూ.80 – రూ.150, ప్లేట్ మటన్ హలీం రూ.220–రూ.260 మధ్య విక్రయిస్తున్నారు.

**పెరుగుతున్న ధరలు..**

హలీం తయారీలో మటన్, చికెన్, గోధుమలు, పప్పులు, నెయ్యి, ఎండు ఫలాలు, ఆరోగ్యానికి మేలు చేసే అనేక రకాల మసాలా దినుసులు వాడుతారు. ఎక్కువ పోషకాలు ఉండటంతో రోజూ సాయంత్రం వేళ రంజాన్ ఉపవాస దీక్షల అనంతరం పోషక విలువలతో కూడిన మటన్, చికెన్ హలీం ఆరగించేందుకు ముస్లింలు ఇష్టపడుతుంటారు. ఈ సమయంలో ముస్లింలతో పాటు అన్ని వర్గాల వాళ్లు హలీం రుచిని ఆస్వాదించటంతో ఏటా దుకాణాలే కాదు ధరలు కూడా పెరుగుతున్నాయి.

**వందలాది మందికి ఉపాధి..**

హలీం భట్టీలు, హోటళ్ల నిర్వాహకులు నెలకు రూ. లక్షల్లో లాభాలు ఆర్జిస్తున్నారు. స్థానికంగా వంట చేసే మాస్టర్లకు నెలకు రూ.50వేల నుంచి రూ.70వేలు చెల్లిస్తారు. సహాయకులుగా కూడా చాలా మంది ఉపాధి పొందుతారు. కొందరు రంజాన్ మాసంలో హలీం భట్టీలు నిర్వహించి మిగతా 11 నెలలు ఇతర పనులు చేసుకుంటారు.




బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI Bank of India
**కరీంనగర్ బ్రాంచ్**
2-3-169/1, వజ్రమ్మ టవర్స్, కమాన్ రోడ్, కరీంనగర్,
ఫోన్: 0878-2241444,
ఇ-మెయిల్: karimnagar.telangana@bankofindia.co.in

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనములను బ్యాంక్ వారు తిరిగి స్వాధీనముచేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనములను "ఏది ఎక్కడ ఏలా ఉన్నది అది అక్కడ అలా మరియు ఏది ఏలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీతల పేర్లు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనముల వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీ కొంపల్లి అశోక్, ఇం.నెం. 9-11, ఎల్‌ఎండి కాలనీ, మహాత్మా నగర్, తిమ్మాపూర్, కరీంనగర్-505527. | మొత్తం బకాయిలు రూ. 2,13,546/- | Reg. No: TS02UB1891 TVS AUTO RIKSHAW Model: 2015 | రూ. 15,000/- | రూ. 3,000/- |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 1000/- (ఒక వెయ్యి మాత్రమే) | |
| | ఖాతాదారుని పేరు: శ్రీ కొంపల్లి అశోక్, ఖాతా నెం. 868472310000142, IFSC కోడ్ BKID0008684, బ్యాంకు & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ ఇండియా, కరీంనగర్ బ్రాంచ్. | | | | |
| 2. | శ్రీ షేక్ నసీర్, ఇం.నెం. 6-2-907, హుస్సేన్‌పురా, కరీంనగర్-505001 | మొత్తం బకాయిలు రూ. 3,18,929/- | Reg. No: TS02UB2263 ATUL AUTO GEM Model: 2015 | రూ. 15,000/- | రూ. 3,000/- |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 1000/- (ఒక వెయ్యి మాత్రమే) | |
| | ఖాతాదారుని పేరు: శ్రీ షేక్ నసీర్, ఖాతా నెం. 868472310000131, IFSC కోడ్ BKID0008684, బ్యాంకు & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ ఇండియా, కరీంనగర్ బ్రాంచ్. | | | | |
| 3. | శ్రీ వల రాజు, ఇం.నెం. 12-33/2, ఐ హాస్పిటల్ వెనుక, రాజీవ్ గృహ కల్ప, రేకుర్తి, కరీంనగర్-505527 | మొత్తం బకాయిలు రూ. 4,98,687/- | Reg. No: TS02UB2094 APE CARGO D600 Model: 2015 | రూ. 20,000/- | రూ. 4,000/- |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 1000/- (ఒక వెయ్యి మాత్రమే) | |
| | ఖాతాదారుని పేరు: శ్రీ వల రాజు, ఖాతా నెం. 868472310000151, IFSC కోడ్ BKID0008684, బ్యాంకు & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ ఇండియా, కరీంనగర్ బ్రాంచ్. | | | | |

బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 20.03.2025, గురువారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును ఉ. 11.00 గం॥ల నుండి మ. 1.30 గం॥ల మధ్య ఏ పనిదినమునైనా తనిఖీ చేసుకొనవచ్చును. బ్రాంచ్ మేనేజర్, +91 9030274043, ల్యాండ్ లైన్: 0878-2243990 ను సంప్రదించవచ్చును.


వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:

1. టెండర్లు బిడ్డర్ల లభ్యత/హాజరు సమక్షములో 21.03.2025న ఉ. 11.00 గం॥ల నుండి మ. 1.30 గం॥ల వరకు బ్యాంక్ ఆఫ్ ఇండియా, కరీంనగర్ బ్రాంచ్ వద్ద దిగువ సంతకముదారుచే తెరువబడును. 2. బయానా యొక్క పే ఆర్డర్ లేదా డిమాండ్ [illegible]

తేది: 07.03.2025 సం/- అధీకృ అధికారి
ప్రదేశం: కరీంనగర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# ఈత చెట్లు తొలగింపునకు అనుమతి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్):** జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా ఈత చెట్ల తొలగింపు కొరకు అనుమతులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ కలిసి ఆబ్కారీ, మద్యనిషేధ, ఉద్యానవన, సింగరేణి, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బూదకలాన్ గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ కొరకు సింగరేణి స్థలంలో 464 ఈత చెట్ల తొలగింపు కొరకు సంబంధిత శాఖల నుండి అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. తొలగించిన చెట్లకు బదులుగా సింగరేణి భూములలో రెట్టింపు సంఖ్యలో మొక్కలు నాటాలనే నిబంధనతో అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈత చెట్లకు సంబంధించిన నష్టపరిహారం 50 శాతం భూమి యజమాని అయిన సింగరేణి సంస్థకు, 25 శాతం గీత కార్మికుల సొసైటీకి, మిగిలిన 25 శాతం ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని, ఒకవేళ సొసైటీ మనుగడలో లేనట్లయితే ఆబ్కారీ, మద్యనిషేధ శాఖకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

## నామ్‌కే వాస్తేగా కమిషనర్

# డబుల్ బెడ్రూం కాలనీ సందర్శన

- మిషన్ భగీరథ, బోర్లను పరిశీలించని అధికారులు
- మంచినీటి సమస్యపై ఆందోళన

**వనపర్తి ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శనగర్ డబుల్ బెడ్రూం కాలనీకి గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పరిశీలనకు వచ్చారు. ఆయన పర్యటన నామ్కే వాస్తేగా మారింది. డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిశారు. వెంటనే ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి కాలనీలో మిషన్ భగీరథ నీటి సరఫరా, బోర్ల పరిస్థితిని కాలనీకి వెళ్లి పరిశీలించాలని, పూర్తిస్థాయిలో అక్కడ ఉన్న పరిస్థితి నాకు వివరించాలని కమిషనర్ కు ఆదేశించారు. దీంతో కమిషనర్, మున్సిపల్ డిఈ, ఏఈ లు డబుల్ బెడ్రూం కాలనీకి వచ్చారు. కానీ ఒకే చోట ఉండి కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులతో, కాలనీవాసులతో మాత్రమే మాట్లాడారు. క్షేత్రస్థాయిలో మిషన్ భగీరథ ట్యాంకు, దాని సామర్థ్యం, పైపులైన్ల వివరాలు, ఎన్ని బ్లాకులకు భగీరథ మంచినీటి సౌకర్యం ఉంది, సౌకర్యం లేని బ్లాకులు, ఎక్కడెక్కడ బోర్లు ఉన్నాయి, వాటి పరిస్థితిని కాలనీలో తిరిగి పరిశీలించి ఒక నిర్ధారణకు రావాలి. కానీ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉదయం నుండి వెంటపడి కమిషనర్ ను పిలిపించుకున్నారు. కమిషనర్, ఇంజనీరింగ్ సిబ్బందితో వచ్చిన పూర్తిస్థాయిగా కాలనీ పరిశీలించక పోవడంతో కాలనీవాసులు అసం తృప్తి వ్యక్తం చేశారు. వేసవికాలం రావడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బోర్లు వేయించే ప్రయత్నం చేయాలని కోరిన వారు ఆసక్తి చూపలేదు. ఇక్కడి మంచినీటి పరిస్థితి ఎమ్మెల్యేకు చెప్పాలని కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు చెప్పగా కాదు కలెక్టర్ కు చెప్తామని అనడంలో అంతర్యం ఏమిటోనని సందేహం వ్యక్తం అవుతుంది. సమస్య పరిష్కారం అయ్యే పరిస్థితి కనపడటం లేదని, ఆందోళన చేయాల్సిందేనని కాలనీవాసులు చర్చించుకుంటున్నారు






## బీమా పాలసీలపై జిఎస్టీ దందా!

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిదశ ముగిసింది. మలిదశ సమావేశాలు మార్చి పదినుంచి పక్షం రోజులు జరుగనున్నాయి. ఇవే అత్యంత కీలకమైన రోజులు. విపక్షానికి ఇది నిజంగా పరీక్షా కాలం. వారు అనేకానేక సమస్యలను లేవనెత్తడానికి అవకాశం కొనితెచ్చుకోవాలి. గొడవలతో బాయ్‌కాట్లతో సమస్యలు పరిష్కారం కావు. ఇందులో అత్యంత ప్రధానమైనది జిఎస్టీ అని గుర్తించాలి. జిఎస్టీతో పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న బాదుళ్లను చర్చించాలి. ఎందుకంటే అధికార పార్టీ కాబూలీవాలాల లాగా వసూళ్లకు తెగిస్తోంది. పదేళ్లుగా పోరాటం చేస్తే..ఆదాయపు పన్నును 12 లక్షలకు చేర్చినా అందులోనూ మెలికలే పెట్టారు. మధ్యతరగతి ప్రపజలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఆర్థిక అంశాలపై పార్లమెంట్‌లో చర్చించడం లేదు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి మాత్రమే తమ వాదనలు చేస్తోంది. బిజెపి ఎంపిలు కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టుకోవడం లేదు. కుక్కిన పేనుల్లా మోడీ ముందు మోకరిల్లుతున్నారు. ఆహా మోడీ..ఓహో మోడీ అంటూ భజనలు చేయడానికే సమయం కేటాయిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడా చర్చ చేయడం లేదు. ఎవరైనా చర్చించినా దానిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎదురుదాడితో విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. జిఎస్టీపై గత పార్లమెంట్ సమావేశాల్లో ఆమె చేసిన ఎదురుదాడి ప్రసంగమే ఇందుకు నిదర్శనం. జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై కేంద్ర ప్రభుత్వ 18 శాతం జిఎస్‌టి విధించడం అత్యంత దుర్మార్గం. ఆపద వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ కష్టాన్ని సైతం ఖజానాను నింపుకోవడానికి మార్గంగా చూడటం అమానుషం! సొంత పార్టీ నుండే వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, సీనియర్ నేతలే ఈ నిర్ణయాన్ని తప్పు పడుతున్నా మోడీ ప్రభుత్వం మాత్రం కష్టకాలంలోనూ ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేయాలనే భావిస్తోంది. అందుకే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని టాక్స్ టెర్రరిజంగా అభివర్ణిస్తున్నాయి. జిఎస్‌టిలో వివిధ వస్తువులు, సేవలపై సున్నా నుండి గరిష్టంగా 28 శాతం వరకు పన్నులు విధించవచ్చు. ఈ పట్టికలో చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న 18 శాతం జిఎస్‌టిని బీమాపై పాలసీలపై విధిస్తున్న కేంద్రం బంగారం పై మూడు శాతం, వజ్రాలపై 0.25 శాతం మాత్రమే పన్ను వసూలు చేస్తుండటం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, గతేడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుం టున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించడంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా దీనిని లేవెనెత్తినా..ఆయనను ఈగలాగా తీసిపారేశారు. ఆయన సూచనలకు విలువనివ్వలేదు. దీంతో పాలసీలపై పడే భారం మరింత పెరుగుతుం దన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా ఉన్నప్పటికీ రోగగ్రస్థ దేశంగా మారే ప్రమాదం ఉంది. ఆరోగ్య పాలసీలను పక్కన పెట్టి ప్రభుత్వం ఇచ్చే ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆరోగ్యశ్రీలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇది కాస్తా కార్పొరేట్ ఆస్పత్రులను ప్రోత్సహించేలా మారుతోంది. నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న పాలక వర్గాలు ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. వైద్య సేవల కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడక తప్పని స్థితిని సామాన్యులకు కల్పించాయి. ప్రైవేటు రంగానికి లాభాల లెక్కలే కీలకం కావడంతో వైద్యం సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని తిరిగి పట్టాలెక్కిస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ పరిస్థితే వైద్య రంగంలో బీమా ఆవశ్యకతను పెంచాయి. గతేడాది ప్రారంభంలో దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ టి.బి రోగులపై ఒక సర్వే నిర్వహించగా 30 నుండి 61 శాతం మంది ఆర్థిక సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో చికిత్సను తీసుకోలేకపోయారని తేలింది. వీరికి ఆరోగ్య బీమా ఉండి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని ఆ సంస్థ పేర్కొంది. ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు అనేక రాష్ట్రాల్లో అమలవుతున్నప్పటికీ దేశ వ్యాప్తంగా 2021 గణాంకాల ప్రకారం 40 కోట్ల మంది ఎటువంటి ఆరోగ్య బీమా లేకుండా ఉన్నారు. మరోవైపు ప్రభుత్వ బీమా పథకాలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు వైద్య సేవలను నిరాకరిస్తున్నాయి. తాజా గణాంకాల ప్రకారం నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ బారిన పడి దేశంలో ఏటా 58 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. మెర్సర్ మార్ష్ బెనిఫిట్స్ (ఎమ్ఎమ్‌బి) హెల్త్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ఆసియా ఖండంలోని మెడికల్ క్లయిమ్‌లలో 55 శాతం క్యాన్సర్, 43 శాతం రక్త ప్రసరణ వ్యవస్థ ఆధారిత వ్యాధులు ఉంటున్నాయి. మన దేశంలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. జీవన శైలిలో మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేయడం తప్పనిసరి అవసరంగా మారింది. ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంల పైనే ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరంలో 8,263 కోట్ల రూపాయలు వసూలైందని ఆనాటి కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో తెలిపారు. అది చాలదన్నట్లు మరింతగా ప్రజల నుండి వసూళ్లు చేయాలని కేంద్రం భావిస్తోంది. 18 శాతం జిఎస్‌టి విధించడం ద్వారా ఏటా 24 వేల కోట్ల రూపాయలు కేంద్ర బొక్కసానికి చేరుతున్నాయని అంచనా! ప్రజల రక్త మాంసాలతో ఖజానాను నింపాలని చూడటం సబబు కాదు. దుర్మార్గమైన ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరిచుకోవాలి. దీనిపై పోరాటం ఒక్కటే శరణ్యం. లేదా దీనిపై కేంద్రమే ఓ నిర్ణయం తీసుకుని జీవితబీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టీ ఎత్తేయాలి. పేద, మధ్య తరగతి ప్రజలు రక్తమాంసాలు వెచ్చించి కడుతున్న పాలసీలపై జిఎస్టీ విధించడం దుర్మార్గం కాక మరోటి కాదని మోడీ ప్రభుత్వం గుర్తించాలి.

## వీసా గడువు ముగిసినా నగరంలోనే తిష్ట

### ముగ్గురిని విదేశీయులను అరెస్టు చేసిన పోలీసులు

హైదరాబాద్ :

నగరంలో చాలామంది విదేశాల నుంచి వచ్చి వీసా గడుపు ముగుస్తున్నా అక్కడకు వెళ్లడం లేదు. దీంతో ఇలాంటి వారిని పట్టుకునేందుకు పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వీసా గడువు ముగిసినా నగరంలో అక్రమంగా ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు విదేశీయులను వెస్ట్‌జోన్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి దేశాలకు పంపించారు. లైబీరియాకు చెందిన కర్మో మార్టిన్ స్టూడెంట్ వీసాపై 2019లో నగరానికి వచ్చాడు. నిజాం కళాశాలలో 2020 నుంచి 2023 వరకు చదువుకున్నాడు. బ్యాక్ లాగ్‌లు ఉన్నాయని తప్పుడు సమాచారం ఇస్తూ వీసాను పొడిగించుకుంటున్నాడు. సీసీఎస్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకొని ఫిబ్రవరి 26న లెబనాన్‌కు పంపించారు. ఉగాండాకు చెందిన పి కబటుకు మేరీ అపోలో ఆస్పత్రిలో చికిత్స తీసుకోవాలంటూ మెడికల్ వీసాపై 2024 డిసెంబర్‌లో నగరానికి వచ్చింది. నగరంలో ఉంటూ వ్యభిచారం చేస్తుండగా సీసీఎస్ అధికారులు అరెస్ట్ చేశారు. విచారణలో మెడికల్ వీసాపై వచ్చిన మేరీ ఇప్పటి వరకు అపోలో ఆస్పత్రికి వెళ్లలేదని తెలుసుకున్నారు. ఆమెను ఈనెల 4న ఉగాండాకు తిరిగి పంపించారు. నైబీరియాకు చెందిన స్టూడెంట్ వీసాపై 2022లో నగరానికి వచ్చాడు. ఏవీ కాలేజ్‌లో చదువుకునేందుకు వీసా తీసుకున్న ఇతడు కనీసం అడ్మిషన్ కూడా తీసుకోకుండా అక్రమంగా ఉంటున్నాడు. వ్యభిచార గృహం నిర్వహణ కేసులో సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతడిని ఈనెల 5న లైబీరియాకు పంపించారు.

## అధికార కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే షాక్

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో చతికిలపడ్డ పార్టీ

### క్షేత్రస్థాయిలో కానరాని సమన్వయం

### అధికారం దక్కడంతో ప్రజలకు దూరంగా కార్యకలపాలు






కరీంనగర్:

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే షాక్ తగిలింది. కాంగ్రెస్ కొత్త వ్యయహారాల ఇన్‌ఛార్జ్ ఇక్కడికి వచ్చిన సమయంలోనే ఎమ్మెల్సీ ఫలితాలు చేదు అనుభవాన్ని చూపాయి. కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్తాయిలో పనిచేయాలని, నటనలు చేయొద్దని హెచ్చరిస్తున్న నేపథ్యంలోనే రెండు ఎమ్మెల్సీలను బిజెపి కైవసం చేసుకుంది. ఇది ఓ రకంగా అధికార కాంగ్రెస్‌కు హెచ్చరిక లాంటిది. ఉత్తర తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా భావించే ఈ ఎన్నికల్లో రెండు స్థానాలను బిజెపి ఎగరేసుకు పోయింది. గ్యాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలను రెండూ బిజెపి ఖాతాలో పడ్డాయి. ఇది ఓ రకంగా విద్యావంతుల్లో కాంగ్రెస్ పట్ల నిరసనలకు నిదర్శనంగా చూడాలి. ఉద్యోగాల భర్తీపై నిరుద్యోగుల్లో ఉన్న నిసనగా చూడాలి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీలో మల్క కొమురయ్యలు విజయం సాధించారు. ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాన్ని ఆరేళ్ల క్రితం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెగ్గిన కాంగ్రెస్‌కు ఇప్పుడు అధికారంలో ఉన్నా ఎదురుదెబ్బ తగిలింది. సిటింగ్ స్థానం కావడం... రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నందున తప్పనిసరిగా గెలిచి తీరాలని అధిష్ఠానం పీసీసీకి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశర చేసినా చివరికి ఓటమి తప్పలేదు. త్వరలో మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల్లో నియామకాలు, పీసీసీ కార్యవర్గంలో పదవుల పంపకం ఉంటుంది కాబట్టి ఆశావహులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేస్తారని తొలుత అందరూ భావించారు. కానీ వారు కూడా పెద్దగా క్షేత్రస్థాయిలో తిరగలేదు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు వచ్చే మెజార్టీనే ఎమ్మెల్యేల పనితీరుకు గీటురాయిగా పరిగణిస్తామని పార్టీ ముందే అంతర్గతంగా చెప్పినా ఫలితం లేకపోయింది. కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టాలని భాజపాకు పరోక్షంగా మద్దతు ఇచ్చేందుకు భారాస లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తాము ముందే పలుమార్లు చెప్పినా ఈ వ్యూహాన్ని ఛేదించేందుకు క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో పనిచేయలేదని అధికార పార్టీ నేతలు పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సొంత జిల్లా నిజామాబాద్‌లో సైతం నేతలు సరిగా పనిచేయలేదు. పైగా ఆయన పీసీసీ పగ్గాలు చేపట్టిన తరవాత నేరుగా జరిగిన తొలి ఎన్నిక ఇది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఓటర్ల దగ్గరకు వెళ్లి చెప్పి ఆకట్టుకోలేకపోయారు. ఓటర్లంతా పట్టభద్రులు కావడంతో వారిని ఆకట్టుకోవడానికి ప్రత్యర్థులు సోషల్ మీడియాలో ప్రచారాన్ని ప్రధాన అస్త్రంగా వినియోగించుకుంటే కాంగ్రెస్ నేతలు ఈ విషయంలో పట్టనట్లు వ్యవహరించారనే విమర్శలున్నాయి. అభ్యర్థి ఎంపికలో జాప్యం జరగడం, ముందు నుంచి అనుకున్నవారికి కాకుండా చివరి క్షణంలో మరొకరికి టిక్కెట్ ఇవ్వడం కూడా పార్టీకి నష్టం కలిగించిందన్న విమర్శలు ఉన్నాయి. పోలింగ్‌కు కొద్దిరోజుల ముందు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి మూడు చోట్ల సభలు పెట్టినా ఫలితం దక్కలేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ భారాస ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండటంతో కాంగ్రెస్, భాజపాల మధ్య ద్విముఖ పోరు గురించే ఎక్కువగా చర్చ జరిగింది. కానీ బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గట్టి పోటీనివ్వడం కాంగ్రెస్‌ను దెబ్బతీసింది. వాస్తవానికి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ తనకే వస్తుందని హరికృష్ణ చాలా ముందు నుంచే క్షేత్ర స్థాయిలో పనిచేశారు. చివరిక్షణంలో నరేందర్‌రెడ్డిని తెరపైకి తేవడంతో హరికృష్ణ బీఎస్పీ నుంచి బరిలోకి దిగడం కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మారింది. హరికృష్ణకు టికెట్ ఇవ్వాలని కోరిన కొందరు కాంగ్రెస్ నేతలు పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి విజయానికి కష్టపడి పనిచేయలేదని తెలుస్తోంది. ఉద్యోగులకు, రిటైరైన వారికి బిల్లుల చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వం బాగా ఆలస్యం చేస్తుండటం కూడా విద్యావంతుల్లో అసంతృప్తి ఉన్నట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గం 15 జిల్లాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉంది. ఈ జిల్లాల పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు మంత్రులు, నలుగురు ఇంఛార్జి మంత్రులు, 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. పైగా భారాసకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్‌కు మద్దతిచ్చారు. నేరుగా ఎమ్మెల్యేలు లేని అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ ఇంఛార్జులను సైతం నియమించింది. ప్రధాన ప్రత్యర్థి భాజపాకు నలుగురు ఎంపీలుండటం, వారిలో ఒకరు కేంద్ర మంత్రి అయినందున గట్టిగా పోరాడతారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడికక్కడ పార్టీ స్థానిక శ్రేణులతో కలసి వ్యూహం రచించాలని సీఎం రేవంత్‌రెడ్డి ముందే సూచించారు. కానీ క్షేత్రస్థాయిలో చాలామంది ఆ మేరకు శ్రద్ధతో పనిచేయలేదు. ఈ ఎన్నికలతో ఓ రకంగా అధికార పార్టీకి హెచ్చరిక లాంటిది. మంత్రులు విమర్శలకే పరిమితం అవుతున్నారు. పనులు జరగడం లేదు. మూసపద్దతిలో పాలన సాగిస్తున్నారు. ఇచ్చిన హామీలు పక్కన పెట్టినా, రోజువారీ కార్యక్రమాలు సజావుగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

## బంగారం..బంగారమవుతోంది

### అందనంతగా రోజురోజుకూ పెరుగుదల

### పదిగ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకులు

### పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భారంగా ధరల పెరుగుదల

**న్యూఢిల్లీ, నినాదం:**

బంగారం..బంగారమవుతోంది. అందనంతగా రోజురోజుకూ ధరల పెరుగుదల కలవరానికి గురిచేస్తోంది. పదిగ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకుల మాటలతో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భారంగా ధరల పెరుగుదల సామాన్యులకు భారంగా మారింది. ఇలా బంగారం, వెండి ధరలు అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నాయి. గత మూడు నెలల్లోనే బంగారం ధరలు అమాంతంగా పదివేలకు పైగా పెరిగాయి. దీంతో దాని దూకుడు ఎలా ఉందో గమనించవచ్చు. శుభకార్యాలు, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలు రోజు రోజుకు ప్రజలకు అందనంతగా పెరుగుతున్నాయి. బంగారం ధర పెరగడానికి అంతర్జాతీయ పరిణామాలు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌హెచ్చరికలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత, ఫెడ్? వడ్డీ రేట్లు వంటి అంశాలు పసిడి ధరల్లో హెచ్చుతగ్గులకు కారణమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ బంగారం ధర భారీగా పెరిగిన నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడం తప్పనిసరి అవుతోంది. ప్రధాన నగరాలలో బంగారం ధరలు ఎలా అటుఇటుగా ఒకే రేట్లను పలుకుతున్నాయి. హైదరాబాద్‌లో ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 80,660గా ఉంది. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 87,990గా నమోదైంది. విజయవాడలో సైతం ఈ రేట్లే కొనసాగుతున్నాయి. విశాఖపట్నంలో కూడా ధరలు ఇలాగే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములు రూ. 80,810 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 88,140గా ఉంది. కోల్‌కతాలో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర రూ. 80,660 పలుకుతోంది. 24 క్యారెట్ల గోల్డ్.. 87,990గా ఉంది. ముంబై, బెంగళూరు, కేరళలోనూ ఇవే రేట్లు కొనసాగుతున్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల ధర 10 గ్రాములు రూ. 80,660 ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములు రూ. 87,990గా ఉంది. అలాగే పూణెలో 22 క్యారెట్ల గోల్డ్ రూ. 80,660 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ. 87,990గా నమోదైంది. అహ్మదాబాద్?లో.. 22 క్యారెట్ల ధర రూ. 80,710 కాగా.. 24 క్యారెట్ల పసిడ ధర రూ. 88,040గా కొనసాగుతోంది. భువనేశ్వర్ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 80,660.. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 87,990గా ఉంది. దేశంలో వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం కేజీ వెండి ధర రూ. 100 తగ్గి రూ. 97,900 వద్ద కొనసాగుతోంది. క్రితం రోజు ఈ ధర రూ. 98,000గా ఉండేది. కాగా.. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 1,06,900గా ఉంది. కోల్‌కతాలో రూ.? 99,400, బెంగళూరులో రూ. 97,900గా ఉంది. బంగారు పదిగ్రాముల ధరల లక్షకు ఏరడం ఖాయమని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## అడుగంటుతున్న భూగర్భ జలాలు

### ఆందోళన చెందుతున్న రైతులు

పెద్దపల్లి : రోజురోజుకూ భూగర్భ జలాలు పడిపోతున్నాయి. దీంతో ఒక వైపు బోర్లు ఎత్తిపోతుండగా.. మరో వైపు బావుల్లో నీరు అడుగంటి పోతున్నాయి. దీంతో సాగు కష్టాల్లో, ఆర్థిక నష్టాల్లో రైతులు కూరుకుపోతున్నారు. నిన్న మొన్నటి వరకు పెద్దపల్లి జిల్లాపై కుండగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చుక్కనీరు లేకపో వడంతో బోర్లు, బావులు అడుగంటుతున్నాయి. దీంతో రైతులు తిరిగి బోర్లు వేసుకోవడం, బావులను పూడిక తీయడం లాంటి పనులను చేపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.



## స్మార్ట్ ఫోన్ మన ప్రాణమిత్రుడైన, శత్రువా!

**స్మార్ట్ ఫోన్ లేని వాడు నేటి డిజిటల్ యుగపు మనిషే కాడు అనే విపరీతమైన రోజులు వచ్చాయి. ఇంటర్నెట్ వాడకపోతే మానసిక దిగులు పెరుగుతుంది. వాట్సాప్, ఫేస్‌బుక్‌లు చూడకపోతే ముద్ద దిగడం లేదు. స్మార్ట్ ఫోన్ జేబులో లేక పోతే క్షణం గడవడం లేదు. స్మార్ట్ ఫోన్‌ను ఇంట్లో మరచిపోతే ఊపిరి ఆగినంత పని అవుతుంది. అన్నింటి కన్నా స్మార్ట్ ఫోన్ మిన్న అయిపోయింది. ఇటీవల విదేశీ విశ్వవిద్యాలయం చేసిన సర్వేలో ఆసక్తికరమైన, ప్రమాదకరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. తమ ఆప్త మిత్రుల కన్న స్మార్ట్ ఫోన్ మిన్న అని 37 శాతం మంది అభిప్రాయపడగా, తమ తల్లి దండ్రుల కన్న స్మార్ట్ ఫోన్ ముఖ్యమని 29 శాతం యువత తెలుపడం మన స్మార్ట్ ఫోన్ బలహీనతను స్పష్టం చేస్తున్నది. మూడు నెలల పిల్లాడు సహితం స్మార్ట్ ఫోన్ బొమ్మ చూపకపోతే ముద్ద మింగడం లేదు. మన ముఖ్యమైన విధులను సహితం పక్కన పెట్టి స్మార్ట్ ఫోన్ సామాజిక మాధ్యమ సాగరంలో ఈదుతున్నాం. నేడో రేపో స్మార్ట్ ఫోన్ సొరచేపగా మారి మన భవిష్యత్తును మింగేయ చూస్తున్నది.**

### స్మార్ట్ ఫోన్ ఎంత పని చేస్తున్నది !

స్మార్ట్ ఫోన్ ఎంత మాయ చేస్తున్నది ? నాతో నేను మాట్లాడడమే ఎప్పుడో మానేసా. అమ్మనాన్నలతో ముచ్చట్లు లేవు, స్నేహితులు పలుచబడుతున్నారు. ఒంటరితనం మానసిక వ్యాధిగా మారుతున్నది. చికాకు పెరుగుతున్నది. అన్నం తినాలనిపించదు. మైదాన ఆటలు అంతరించి పోతున్నాయి. ఏకాగ్రత మంటగలుస్తున్నది. మానవ సంబంధాలు పలుచబడి పోతున్నాయి. భార్య సహితం పరాయి స్త్రీగా మిగిలి పోతున్నది. భార్యను భర్తకు, తల్లిని పిల్లకు, తండ్రిని కొడుక్కు, విద్యార్థిని చదువుకు దూరం చేస్తున్నది. తల్లితండ్రులు అవసరాలను తీర్చే యంత్రాలుగా మారిపోయారు. స్మార్ట్ ఫోన్ ప్రమాదకరంగా మారి మానసిక, సమయ ఒత్తిడిని పెంచుతూ, ఆదుర్దా, నిరాశ, అనవసర ఆవేశాలకు ఆజ్యం పోస్తున్నది. మన సాధారణ ప్రవర్తనను కొన్ని మాసాల్లో మార్చివేయగల అతి తెలివిగల ఎలక్ట్రానిక్ సాధనంగా స్మార్ట్ ఫోన్ ఫోజులు కొడుతున్నది. ముఖ్యమైన పనిలో నిమగ్నమైన మరు క్షణమే ఫోన్ రింగ్ లేదా సామాజిక మాధ్యమ అలెర్ట్స్ మన దృష్టిని లాగేసుకుంటున్నాయి. “ఆలిని వదలగలను కాని నా అందాల ఫోన్ సుందరిని వదలలేను” అనే అకాలాలు వచ్చాయి. మనీ పర్సు కూడా అవసరం లేదంటూ స్మార్ట్ ఫోన్ కాలర్ ఎగరేస్తున్నది, మనిషిని కట్టు బానిసను చేస్తున్నది.

### స్మార్ట్ ఫోన్‌కు దూరం జరగండి, విజయానికి దగ్గరుండి:

మన స్మార్ట్ ఫోన్ హిత శత్రువును జేబులో, టేబుల్ మీద, కప్ బోర్డులో లేదా చాలా దూరంగా పెట్టి మీ పనులు చేయడం ప్రారంభించండి. మీకే అర్థం అవుతుంది, ఏది మనకు విజయాన్ని, అధిక ఉత్పాదకతను పెంచుతుందో లేదా ఏది వైఫల్యాలను అంటకడుతుందో తెలుస్తుంది. స్మార్ట్ ఫోన్ జేబులో ఉన్నపుడు పని అసలే జరగదు. జేబుపై పెడితే 25 శాతం జరుగుతుంది. డ్రాలో వేస్తే 40 శాతం ఫలితాలు నమోదు అవుతాయి. దూరం పెడితే మన సామర్థ్యానికి తగిన గరిష్ట ఉత్పాదకత రికార్డు అవుతుంది, విజయాలను వెంట వెంటనే బహుకరిస్తుంది. అనగా ఫోన్ దూరం అయిన కొద్దీ విజయాలు మనకు దగ్గరవుతాయి.

### స్మార్ట్ ఫోన్‌ను సక్రమంగా వాడడం ఎలా !

విధి నిర్వహణ లేదా చదుకునే సమయాల్లో స్మార్ట్ ఫోన్/సందేశాలు/కాల్స్ అందనంత దూరంగా, ఆఫ్ చేసి పెట్టండి. సన్నిహిత వాట్సాప్ గ్రూపుల మినహా ఇతర అనవసర గ్రూపుల నుండి తొలగిపోదాం. వార్తల యాప్‌లను సాయంత్రం వరకు దూరం పెడదాం. అతి ముఖ్యమైన కాల్స్ మాత్రమే చేద్దాం లేదా రిసీవ్ చేసుకుందాం. విడియో గేమ్స్, ఆడియో వ్యర్థ సమాచారాలకు దూరంగా ఉందాం. మనకు అత్యవసరం అనుకున్నపుడు మాత్రమే అవసర సమాచారం కోసం గూగులమ్మ తలుపులు తెరుద్దాం. ప్రతి అనవసర ప్రకటనలు లేదా సూచనలకు సమాధానాలు ఇవ్వవద్దు. అవసరమైన ఆడియో లేదా వీడియోలను మాత్రమే ఉపయోగిద్దాం. సామాజిక మాధ్యమాలు మన మెదడును తినేస్తున్నాయి. మనల్ని బుద్ధిహీనులుగా మారుస్తున్నాయి.

### స్మార్ట్ ఫోన్ రోజుకు ఎన్ని గంటలు మింగుతోంది !

స్మార్ట్ ఫోన్ సాధనానికి స్వల్ప విరామమిచ్చి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం, వ్యాయామానికి సమయం ఇవ్వడం, స్నేహితులతో అప్పుడప్పుడూ మాట్లాడడం, అమ్మనాన్నల ఆప్యాయతను రుచి చూడడం, భార్యతో కాలక్షేపం చేయటం, ఏకాగ్రతతో చదవడం లాంటివి చేసి చూడండి, మీకే తెలుస్తుంది మీ మనసు ఎంత తేలిక అవుతుందో, మానసిక ఒత్తిడి దిగిపోతుందో. అందరికీ రోజుకు 1440 నిమిషాలు, 86,400 సెకన్ల సమయం మాత్రమే ఉంది. మీరు దీనిలో ఎంత సమయం స్మార్ట్ ఫోన్ వినియోగానికి వెచ్చిస్తున్నారో అంచనా వేయండి. కొంత మంది 500 నుండి 600 నిమిషాల వరకు ఫోన్‌తోనే సంసారం తేస్తున్నారు. వీరికి అపజయాలు నిర్ధారణ అయినాయి. ఫోన్‌ను పక్కన పెట్టి పనిపై ఏకగ్రత పెంచండి.

ఫోన్లో వ్యాసాలు/పుస్తకాలు చదవండి, విద్య విషయాలు సేకరించండి, ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొండి. స్మార్ట్ ఫోన్ అంటే అందరికీ ఇష్టమే, కాని అది మన భవిష్యత్తును పాతాళంలోకి నెట్టకుండా చూసుకొండి. ఫోన్ యాప్ ఆవిష్కర్తలు చాలా తెలివైన వారు. మన ఏకాగ్రతకు తెలియకుండానే గాలం వేసి లాగేసుకోగలవు. స్మార్ట్ ఫోన్ పై పరిమిత ప్రేమను పెంచుకోండి. మన ఉత్పాదకత మన ధ్యాస మీదనే ఆధారపడుతుంది. మన ధ్యాసను ఫోన్ ధ్వంసం చేసి మనల్ని చేతగాని వాడిగా మారుస్తుంది. మన ధ్యాసను మన అదుపులో పెట్టుకోవడానికి స్మార్ట్ ఫోన్‌కు పని వేళల్లో తాత్కాలికంగా విడాకులు ఇవ్వండి. జీవితాలను విజయ తోరణాలతో నింపేయండి. స్మార్ట్ ఫోన్ సాధనాన్ని స్మార్ట్‌గా వాడండి, స్మార్ట్‌గా సమాజంలో/చదువుల్లో/విధి నిర్వహణలో పేరు తెచ్చుకోండి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఎన్టీఆర్ దగ్గర ఇద్దరమూ తర్ఫీదు పొందాం


- ఎన్టీఆర్ ఆదేశాలను తప్పకుండ పాటించేవాళ్లం
- దగ్గుబాటిలో ఇంతటి డెప్త్ ఉందనుకోలేదు
- ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణలో సీఎం చంద్రబాబు




**విశాఖపట్నం, మార్చి6(నినాదం న్యూస్):** మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రపంచతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తారని.. ఆయన పుస్తకం రాస్తారని ఎప్పుడూ అనుకోలేదని.. వెంకటేశ్వరరావులో ఇంత డెప్త్ ఉందని తెలియదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలోని గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు , మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,ఎంపి శ్రీభరత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తమ కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి అని, వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు. ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందు పరిచారు. ఎన్టీఆర్ అప్పజెప్పిన బాధ్యతలు నెరవేర్చేవాళ్లమి చెప్పారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. కలిసి 40 ఏళ్ల ఉన్నామని.. ఆయనలో ఇంత డెప్త్ ఉందని.. పుస్తకం రాస్తారని ఎప్పుడూ ఊహించలేదని అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఒక డాక్టరని.. ఆయన లైఫ్‌ను చాలా బాగా గడుపుతారని, ఆయన డాక్టర్ ప్రాక్టీస్ చేయకుండా సినిమాలు తీశారని.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రిగా పనిచేశారని, ఒకసారి లోక్ సభ, మరోకసారి రాజ్యసభ మెంబర్‌గా ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటి వరకు ఆయన ఐదు పుస్తకాలు రాశారన్నారు. మొదటిది 'చరిత్రలో కొన్ని నిజాలు' రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 'ఏర్పాటు వాదం ఎందుకొచ్చింది' పుస్తకం రాశారని.. మూడో పుస్తకం.. 'ప్రపంచ తత్వం.. నాయకత్వం' రాశారన్నారు. నాలుగోది.. 'ప్రపంచ దేశాలు..పాలనా వ్యవస్థలు' రాశారు. ఇప్పుడు 'ప్రపంచ చరిత్ర' ఆది నుంచి నేటి వరకు పుస్తకం రాశారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం. గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడిందని చంద్రబాబు అన్నారు. తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని.. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు. భారత దేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని.. అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని ఆమె కోరారు.

## మూడు దశాబ్దాల తరువాత..
# ఒకే వేదికపై తోడళ్లుల్లు

- పరస్పరం ఆలింగనం చేసుకున్న బాబు, దగ్గుబాటి



**విశాఖపట్నం, మార్చి6(నినాదం న్యూస్):** తోడల్లుళ్లు సీఎం చంద్రబాబు, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు దాదాపు 3 దశాబ్దాల తర్వాత ఒకే వేదికపైకి వచ్చారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమం విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో జరిగింది. దీనికి సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడిన అనంతరం చంద్రబాబు ఆయన్ను అభినందిస్తూ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. చంద్రబాబు, దగ్గుబాటి కొన్నేళ్లుగా కుటుంబ కార్యక్రమాల్లో కలుస్తున్నా.. ఇద్దరూ ఒకే బహిరంగ వేదికపైకి రావడం 30 ఏళ్లలో ఇదే మొదటిసారి కావడం విశేషం.

# మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంపు

**అమరావతి, మార్చి6(నినాదం న్యూస్):** మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంచినట్టు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ ఏడాది జనవరిలో 161 సేవలతో ప్రారంభించిన 'మనమిత్ర' అనతి కాలంలోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయి సాధించిందన్నారు. ఏపీలో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనమని చెప్పారు. పౌర సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం, సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు సౌలభ్యం, పారదర్శకతను పెంచుతుందని అభిప్రాయపడ్డారు. సామాన్యుల ప్రయోజనం కోసం పౌర, కేంద్రీకృత సేవలను తాము విస్తరిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. మన మిత్ర కోసం 955 2300 009కు సందేశం పంపాలని సూచించారు.

## శ్రీవారి అన్నప్రసాదంలో..
# మసాలవడ

- లాంఛనంగా ప్రారంభించిన టిటిడి



**తిరుమల, మార్చి6(నినాదం న్యూస్):** శ్రీవారి దర్శనానికి తిరుమలకు వెళ్లే భక్తులు అన్నప్రసాదాన్ని మహా ప్రసాదంగా స్వీకరిస్తారు.. ఇప్పుడు శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం మరో శుభవార్త చెప్పింది.. తిరుమలలో భక్తులకు ఉచితంగా అందించే అన్నప్రసాదంలో మసాలా వడను చేర్చింది. తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు వడ ప్రసాదం అందించే కార్యక్రమాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఇప్పటికే శ్రీవారి అన్నప్రసాద మెనులో మసాలా వడను చేర్చింది టీటీడీ.. అవి ఇప్పటి వరకు కొంతమందికే అందుతుండగా.. గురువారం నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి తెచ్చారు..ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. తాను టీటీడీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, అన్నప్రసాద మెనూలో భక్తులకు అదనపు వస్తువును వడ్డించే ఆలోచనను ముందుకు తెచ్చాను అన్నారు.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినప్పుడు, ఆయన ఆ ఆలోచనకు అంగీకరించి ఆమోదించారని గుర్తుచేసుకున్నారు.. ఆలయ నిర్వహణలో ఇప్పటికే అధిక నాణ్యత గల పదార్థాలతో భక్తులకు అన్నప్రసాదాలను అందిస్తున్నట్లు తెలియజేశారు. భక్తులకు వడ్డించే వడల తయారీలో పప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పుదీనా మరియు సోంపులను ఉపయోగిస్తారని వెల్లడించారు.. అన్న ప్రసాద కేంద్రంలో ప్రతిరోజూ ఉదయం 10.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు సుమారు 35,000 వడలను భక్తులకు వడ్డిస్తారని.. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింత పెంచుతామని పేర్కొన్నారు..ఇక, ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ వెల్లడించారు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు.. తాను టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాక అన్నప్రసాదం మెనూలో అదనంగా ఒక పదార్థం పెట్టాలని ఆలోచన నాకు కలిగింది.. నా ఆలోచనను సీఎం దృష్టికి తీసుకెళ్లాను, ఆయన అంగీకారంతో.. గారెలను ఇవాళ ప్రవేశపెట్టాం.. నాణ్యమైన దినుసులతో భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలను మా అధికారులు వడ్డిస్తున్నారు.. ప్రతీ రోజు ఉదయం 10:30 నుండి సా 4 గంటల వరకు ప్రతిరోజు 35 వేల గారెలను భక్తులకు వడ్డిస్తాం.. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింతగా పెంచి, భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తామని ఎక్స్ లో పేర్కొన్నారు.

## విజయవాడలో..
# ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం





- శంకుస్థాపన చేసిన ట్రస్టీ నారా భువనేశ్వరి
- వచ్చే ఏడాదికల్లా అందుబాటులోకి తెస్తామని ప్రకటన

**విజయవాడ, మార్చి6(నినాదం న్యూస్):** విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గురువారం ఉదయం శంఖుస్థాపన చేశారు. స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలోని సాయిబాబా గుడి వీధిలో 600 గజాల స్థలంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. ఐదంతస్థుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని.. సమాజానికి ఏది అవసరమో, సేవభావంతో అది చేసేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఏదైతే చెప్పామో అది చేసి చూపటమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. రక్తదానంతో పాటు తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులను ఆదుకునే లక్ష్యంతో ఇక్కడ సేవలు అందిస్తామని భువనేశ్వరి స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవకు ట్రస్టు తలుపులు ఎప్పుడు కొట్టినా 24 గంటలూ అందుబాటులో ఉంటామన్నారు. ఫిబ్రవరి 2026లో విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని నారా భువనేశ్వరి చెప్పారు. విద్య, వైద్య సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో భవన నిర్మాణం చేపడతామన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలని దాతృత్వం చాటుకునే వారు తమతో చేతులు కలపాలని కోరుతున్నామన్నారు. 25 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా హైదరాబాద్‌లో ప్రారంభమైన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నామన్నారు. నైపుణ్యం శిక్షణ ద్వారా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఎందరికో ఉచిత విద్య ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నామని, ఎప్పుడు ఎక్కడ విపత్తులు వచ్చినా సేవలు అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటోందని పేర్కొన్నారు. న్యూట్రిఫుల్ యాప్ ద్వారా డైట్ వివరాలు అందిస్తున్నామని, రక్తదానాన్ని ప్రతీ ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని కోరుతున్నానని నారా భువనేశ్వరి అన్నారు.

# మనదేశ చరిత్రను వక్రీకరించారు



- దేశానికి న్యాయం జరిగేలా చేయలేదు
- ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణలో నిర్మలా సీతారామన్
- పుస్తకం కోసం బాగా అధ్యయనం చేసానన్న దగ్గుబాటి

**విశాఖపట్నం, మార్చి6(నినాదం న్యూస్):** చరిత్ర అనేది ఒక సముద్రం అని... తెలుసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర, అనే పుస్తక , తెలుగు ఇంగ్లీష్ వెర్షన్ ఆవిష్కరణ కార్యక్రమంలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. పుస్తకంలో కొన్ని అంశాలను చదివానని.. ప్రపంచ చరిత్రను క్రోడీకరించి సమగ్రంగా రాశారని తెలిపారు. గతంలో చరిత్ర రాసిన వాళ్ళు దేశానికి న్యాయం జరిగేలా రాయలేదని.. దేశంపై ఆధిపత్యం చలాయించిన వాళ్ళు తమకు అనుకూలంగా చరిత్రను రాసుకునే ప్రయత్నం జరిగిందని అన్నారు. జరిగినవి జరిగినట్టుగా రాయగలిగే ఆత్మవిశ్వాసం ఉండాలన్నారు. జరిగిన చరిత్రను జరిగినట్టు చెప్పాల్సిన సంస్కృతి మనదని చెప్పుకొచ్చారు. చరిత్రకారులు వారి ఆలోచనలకు అనుకూలంగా చరిత్రను రాశారు కానీ.. వాస్తవాలు వెలుగులోకి తీసుకురాలేదని తెలిపారు. చరిత్రను వక్రీకరించి రంగు పులిమే కార్యక్రమం పాశ్చాత్య దేశాల్లో కూడా జరిగిందన్నారు. ఓకిజం అనేది అమెరికాలో జరిగిందని.. ఇప్పుడు ట్రంప్ వచ్చాక ఓకిజం లేదంటే అందులో అర్థం ఏముందని అన్నారు. ఆఫ్టర్ ట్రంప్ వరల్డ్ హిస్టరీ ఇన్ డిఫరెంట్.. దానిపై కూడా అధ్యయనం చేయాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కుటంబమంతా రాజకీయంగా, సామాజికపరంగా విజయాలు సాధించిన కుటుంబమని... ఈ పుస్తకం ఆవిష్కరణ ద్వారా మరో విజయాన్ని సాధించగలరని కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ పేర్కొన్నార్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి మాట్లాడుతూ.. ప్రపంచ చరిత్ర పుస్తకంలో.. చేయాలని లోతుగా అధ్యయనం చేసి అందులో కొన్ని అంశాలను మాత్రమే 340 పేజీల్లో రాసినట్లు తెలిపారు. ఆది నుంచి నేటి వరకు టెక్నాలజీతో సహా అన్ని అంశాలను, ఇందులో క్రోడీకరించానని అన్నారు. తాను వేదికపై ఎక్కి 30 సంవత్సరాలయిందని.. రాజకీయాల్లో ఉన్నా పుస్తకాలు రాస్తారా అని చాలామందికి అనుమానం ఉంటుందని.. చంద్రబాబు కూడా ఇదే విషయాన్ని అడిగారన్నారు. ఇప్పటికీ నాలుగు పుస్తకాలు రాశానని.. ఇది ఐదో పుస్తకమని.. దీన్ని మాత్రం తాను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో టెక్నాలజీ ద్వారా 50 ఏళ్లు బ్రతకొచ్చు అంటున్నారని.. చంద్రబాబు 50 సంవత్సరాలు అంటే మీ అబ్బాయి బాధపడతాడేమో అంటూ చలోక్తులు వేశారు దగ్గుబాటి. 'చాలామంది చంద్రబాబుకు నాకు విభేదాలు అంటారు.. ఒకప్పుడు గతంలో ఉండేవి.. ఇది నిజం. కాలంతో పాటు మనం మారాలి. భవిష్యత్తు అనేది ఆశాజనకంగా ఉండాలి. నాకు కోరిక లేవు.. కుటుంబం ఆత్మీయులతో సరదాగా ఉండాలి. నేను చాలా సభల్లో పాల్గొన్నా.. 30 ఏళ్లలో వేదిక మీద మాట్లాడుతున్నా.. ఒక మంచి ఉపన్యాసం చేశానని భావిస్తున్నా. చంద్రబాబు చేస్తున్న కృషికి అభినందనలు.. జరిగిపోయిన గతం గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు' అని దగ్గుబాటి వెంకటేశ్వరరావు వెల్లడించారు. ప్రపంచ చరిత్రపై పుస్తకం రాసేందుకు చాలా విషయాలు తెలుసుకోవాల్సి వచ్చిందని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ నేతలు, తత్వవేత్తల గురించి పూర్తిగా అధ్యయనం చేసినట్లు తెలిపారు.'ఈ పుస్తకం ఎలా రాశావని చాలా మంది నన్ను అడిగారు. రచనకు ముందు చాలా కృషి జరిగింది. నేను సైన్స్ స్టూడెంట్‌ను.. ఎంబీబీఎస్ చదివా. సోషల్ స్టడీస్‌కు సంబంధించిన అనుభవం, పరిజ్ఞానం అంతగా లేదు. చరిత్ర తెలియకుండా పుస్తకం ఎలా రాయాలని ఆలోచించా. పుస్తకాలు ఎక్కడ దొరికినా కొనేవాణ్ని. గొప్ప నాయకుల చరిత్రలు కూడా అభ్యసించడం మొదలుపెట్టాను. రాష్ట్ర విభజనకు ముందు చరిత్రేంటి అనే విషయాలు తెలుసుకున్నా. ప్రపంచ చరిత్ర రాయాలంటే చాలా విషయాలు తెలుసుకోవాల్సి వచ్చింది. చరిత్ర గతినే మార్చిన మహానుభావుల పాలనపై వివరాలను సేకరించానని వెంకటేశ్వరరావు వివరించారు.

# గంజాయి మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

- రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చుతాం
- హోంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి, మార్చి6(నినాదం న్యూస్):** గంజాయి మాదక ద్రవ్యాల వినియోగంలో కూటమి ప్రభుత్వం సహించేదే లేదని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. ఏపీ శాసమండలిలో మాదక ద్రవ్యాల వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని మొట్టమొదటి టార్గెట్‌గా పెట్టుకొని ముందుకు వెళున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం ఇంటి దగ్గరే గంజాయి తాగి అత్యాచారం చేస్తే కనీసం నిందితులను గుర్తించే పరిస్థితి లేకుండా ఉన్నాయని మండిపడ్డారు. 2021 దేశ వ్యాప్తంగా 7 లక్షల 40 వేల గంజాయి దొరికితే అందులో 2 లక్షల గంజాయి ఏపీలో పట్టుపడిందని వెల్లడించారు. డ్రోన్ కార్పొరేషన్‌తో డ్రోన్‌లు వాడకం తీసుకొచ్చామని తెలిపారు. డ్రోన్ వస్తే పోలీసులు వస్తారని అనేక ప్రాంతాల్లో స్వయంగా గంజాయి పండిస్తున్న వాళ్లే ధ్వంసం చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. గంజాయి సాగు అనేది 90% వరకు తగ్గిపోయిందని తెలిపారు. నార్కోటిక్ చట్టం ప్రకారం సాగు చేసిన, అమ్మిన, దానిని ప్రేరేపించిన, దానిని ఉపయోగించిన గంజాయి విషయంలో కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. అనేక మంది వెనుకబడిన వర్గాల పిల్లలు ఈ కేసుల్లో ఇరుక్కున్న మాట వాస్తవమన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో గంజాయి నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి నియంత్రణలో భాగంగా ఆస్తులు జప్తు కూడా చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి కొకైన్ కేసు కూటమి ప్రభుత్వంలో కాదని.. 2021లో వైజాగ్‌లో మూడు గ్రాములకు సంబంధించి కొకైన్ కేసు నమోదు జరిగిందని చెప్పారు. 2025లో గుంటూరులో కొకైన్ కేసు నమోదు చేశామన్నారు. డ్రగ్ కంట్రోల్.. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లతో కోఆర్డినేషన్ చేస్తున్నామన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని మత్తు పదార్థాలకు బానిసలైన వారిని డీ అడిషన్ సెంటర్లకు పంపిస్తున్నామన్నారు. ఏపీలో సాగు తగ్గిన తర్వాత ఒడిస్సా నుంచి ఏపీకి ఎక్కువగా ట్రాన్స్‌పోర్టు అవుతుందన్నారు. 70 వేల కిలోల గంజాయిని ఒడిస్సా నుంచి వస్తున్న నేపథ్యంలో పట్టుకోవడం జరిగిందని.. దానిని స్మాష్ చేయడం జరిగిందన్నారు. ఒడిస్సా ప్రభుత్వంతో కూడా ఒక కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలతో కూడా కోఆర్డినేషన్ మీటింగ్లు ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# విద్యార్థుల ఆత్మహత్యలు బాధాకరం

- ఘటనలపై పూర్తిస్థాయి విచారణ
- మంత్రి నారా లోకేశ్



**అమరావతి, మార్చి6(నినాదం న్యూస్):** విద్యాసంస్థల్లో పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని మంత్రి లోకేశ్ అన్నారు కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలపై శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. పలు సమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయన్నారు. పాఠశాల విద్యలోనూ మానసికంగా వేధిస్తున్నారనే అంశాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.స్కూళ్లలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని నారా లోకేష్ అన్నారు. పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా సీరియస్‌గా భావిస్తుందని పేర్కొన్నారు. ఆత్మహత్యలపై నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపైనా ఉందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల మంది పిల్లలు దూరమయ్యారని అన్నారు. చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థలవైపు వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, టీచింగ్ స్టాఫ్ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# గత కాలాన్ని చెప్పేదే చరిత్ర


- ప్రపంచ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన వెంకయ్యానాయుడు
- తెలుగులో పుస్తకం రాయడం అంత తేలికేమీ కాదు
- వెంకయ్యానాయుడు



**అమరావతి, మార్చి6(నినాదం న్యూస్):** తెలుగు భాషలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ హర్షణీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విశాఖ గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వెంకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన గుర్తింపునకు చరిత్ర అనేది ఒక పునాది అని తెలిపారు. ప్రపంచ చరిత్రను పుస్తకంగా రాయడం అంత తేలికేమీ కాదన్నారు. ఎన్టీఆర్ నటన గురించి పుస్తకం రాయడం కూడా సాధ్యమయ్యే పని కాదన్నారు. వివిధ సంఘటనల క్రమేణా ఎలా మారాయో చరిత్ర చెబుతుందని తెలిపారు. రాజకీయాలు, ఆర్థికశాస్త్రం, మానవ సమాజంలోని అన్ని అంశాలు చరిత్ర చెబుతుందని చెప్పారు. చరిత్ర ద్వారా అన్ని తెలుసుకుని భవిష్యత్‌లో ముందుకెళ్లాలని ఆయన అన్నారు. చరిత్రను సరిగా నమోదు చేయడం చాలా అవసరమని చెప్పుకొచ్చారు. భారత దేశ చరిత్ర వక్రీకరణకు గురైందన్నారు. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని పేర్కొన్నారు. “నేను ప్రస్తుతం రాజకీయాల్లో లేను. నేను పదవి విరమణ చేశానే కానీ పెదవి విరమణ చేయలేదు” అని అన్నారు. మాతృభాషలో విద్యను ప్రోత్సహించాలని తెలిపారు. ముందు మాతృభాషను అందరూ నేర్చుకోవాలని సూచించారు. మాతృభాష కళ్ల వంటిది.. ఆంగ్ల భాష కళ్లద్దాల వంటిదని మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ హాజరయ్యారు.

## రాష్ట్ర సమస్యలపై..
# పార్లమెంటులో నిలదీయండి

- పోలవరం ఎత్తు తగ్గింపు..విశాఖ స్టీల్ ప్రైవేటీకరణలపై మాట్లాడండి
- డీ లిమిటేషన్ వ్యవహారంపైనా కేంద్రాన్ని నిగ్గదీయండి
- పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపిలకు జగన్ సూచన



**అమరావతి, మార్చి6(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు.. రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో గట్టిగా గళం వినిపించండని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశర చేశారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తు ఎంతో కీలకం అన్నారు. ఈ ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం.. కేంద్ర కేబినెట్‌లో ఇద్దరు టీడీపీ మంత్రులున్నా.. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించక పోవడం దారుణం అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు టీడీపీ ఎంపీలు వ్యవహరిస్తున్నారని జగన్ మండిపడ్డారు.. ఆంధ్రుల హక్కుగా, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడుకోవాలి.. ప్రైవేటీకరణ జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజనపై రకరకాలుగా చర్చ సాగుతుంది.. ఉత్తరాదిలో పెరిగనట్లుగా దక్షిణాదిన సీట్లు పెరగవన్న ప్రచారం ఉంది.. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్రం నుంచి స్పష్టత వచ్చేలా పార్లమెంటలో ప్రస్తావించాలని ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు.. కేంద్రం, రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం డిమాండ్ చేయాలి.. అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు జరుగుతున్నాయి.. మొదట్లో ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించిన దేశాలు ఆ తర్వాత బ్యాలెట్ విధానానికే మారాయని గుర్తుచేశారు. నిరుపేదలకు వైద్య విద్యను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేశాం.. పూర్తయిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దిశలో చంద్రబాబు ప్రభుత్వం ఉందని.. విద్యార్థులకు వైద్య విద్య.. ప్రతి జిల్లాలో పేదలకు అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందించే ఉద్దేశంతో కొత్త మెడికల్ కాలేజీలు నిర్మించామన్నారు.. ఎన్నో వ్యవప్రయాసలకోర్చి అన్ని రకాలుగా నిధులు, భూములు సేకరించి కాలేజీలను నిర్మించాం.. వాటిని ప్రైవేటుపరం చేస్తూ మంచి ఉద్దేశాలను కూటమి ప్రభుత్వం నీరుగారుస్తోందని దుయ్యబట్టారు.

# రానున్న రోజుల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోనే కొనసాగుతా

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో నైతిక విజయం నాదే
- కరీంనగర్ కాంగ్రెస్‌కు నాయకత్వ లోపం
- పార్టీ పటిష్టతకు కృషి చేస్తా
- కాంగ్రెస్ పార్టీలో లోటుపాట్లపై పార్టీ పెద్దలకు నివేదిక ఇస్తాను
- రానున్న రోజుల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోనే కొనసాగుతా
- మీడియా సమావేశంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, మర్చి 6(నినాదం న్యూస్)** : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టెక్నికల్‌గా తాను ఓడిపోయినప్పటికీ నైతిక విజయం మాత్రం తనదేనని పట్టబద్రులంతా తనకు అండగా నిలిచి ఓట్లు వేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.. గురువారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తనకు మరింత బాధ్యతను పెంచిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ వాదిగా పార్టీలో మరింత చురుకుగా పని చేస్తానని.. పార్టీ పటిష్టతకు అధిష్టానం తనకు ఏ బాధ్యత ఇచ్చిన నిర్వహిస్తానని వెల్లడించారు.. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ లోపం స్పష్టంగా కనబడుతుందని... పార్టీ ప్రక్షాళనకు తనవంతుగా కృషి చేస్తానని వెల్లడించారు.రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసికట్టుగా పని చేసేలా కృషి చేస్తానన్నారు..చెల్లుబాటు కానీ ఓట్లు 11శాతం 28686 ఓట్లు తన ఓటమికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు.. చెల్లుబాటు కానీ పదివేల ఓట్లు తనకు వచ్చేవేనని వెల్లడించారు.. ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా చేసిన విష ప్రచారాన్ని పట్టభద్రులు పట్టించుకోలేదని ఓటర్లు మాత్రం తనకు మద్దతు పలికారని వెల్లడించారు. టెక్నికల్ గా తాను ఓటమిపాలైనా నైతికంగా తానే విజయం సాధించానని వెల్లడించారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ శ్రేణులకు, అల్ఫోర్స్ కుటుంబ సభ్యులకు సిపిఐ సిపిఎం టీజేఎస్ వివిధ కుల సంఘాల నాయకులకు ప్రత్యేకంగాధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని తనకు అండగా నిలిచిన మంథని శాసనసభ్యులు ఐటీ శాఖ మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఎన్నికలకు ముందు 42 నియోజకవర్గాల్లో పట్టభద్రులకు ఇచ్చిన హామీల అమలుకు రేపటి నుంచే నా కార్యాచరణ ఉంటుందని .అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని తెలిపారు..చొప్పదండి వేములవాడ,సిరిసిల్ల లో కాస్త వెనుకబడి ఉన్నామని పేర్కొన్నారు..చెల్లుబాటు కానీ ఓట్లపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని..50 శాతం ప్లస్ వన్ ఓటు రాకపోయినా విజేతనుఎలా ప్రకటించారని ఆవేదన వ్యక్తం చేశారు..కాంగ్రెస్ పార్టీలో లోటుపాట్లపై పార్టీ పెద్దలకు నివేదిక ఇస్తానని పార్టీలో స్తబ్దత నెలకొందని పార్టీ శ్రేణులను ఉత్సాహ పరిచేందుకు కృషి చేస్తానని పునరుద్ఘాటించారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక పట్టివేత



**మంథని మార్చి 6( నినాదం న్యూస్) :** మంథని మండలం, వెంకటాపూర్ గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకున్నట్లు మంథని ఎస్ఐ టి రమేష్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న %ూ 25 ు 6542, 6622 అను నెంబర్ గల టిప్పర్లను పట్టుకున్నమన్నారు. ఈ తరలింపులో భాగస్వాములైన ములుగు జిల్లా ఇంచర్ల గ్రామం మామిడి రామకృష్ణ, ములుగు జిల్లా పిట్టల శ్రీనివాస్ మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి మేకల రమేష్, అక్రమంగా టిప్పర్ లో ఇసుకను నింపిన జెసిబి డ్రైవర్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన జెసిబి ఓనర్ ఐలి కరుణాకర్ల పై కేసు నమోదు చేశారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,మార్చి06(నినాదం న్యూస్)** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండల కేంద్రంలో గురువారం అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం 5 క్వింటాళ్లు పట్టుకున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ డిటి శ్రీనివాస్ తెలిపారు. చింతల మానేపల్లి మండలం బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన జునగరి సంజీవ్ అహిరి(మహారాష్ట్ర)కు తరలించి అమ్ముకుంటున్నట్లు అంగీకరించాడని తెలిపారు. నిందితుడు బాలాజీ అనుకోడ కు చెందిన జునగరి సంజీవ్ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం పై అధికారులకు నివేదించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని దుర్వినియోగం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్ఫోర్స్మెంట్ డీటీ శ్రీనివాస్ హెచ్చరించారు.

## చెట్టును ఢీకొని వ్యక్తి మృతి

**మంథని మార్చి6 (నినాదం న్యూస్):** మంథని మండలం బిట్టుపల్లి సమీపంలో బైక్ చెట్టును ఢీకొని గురువారం రాత్రి వ్యక్తి మృతి చెందాడు.. స్థానికుల కథనం ప్రకారం హైదరాబాద్ కు చెందిన ఉదయ్ మంథని నుండి ఖమ్మం పల్లి కి వెళ్తుండగా అదుపు తప్పి చెట్టుకు ఢీకొన్నాడు.ఈ ఘటనలో ఉదయ్ అక్కడిక్కడే మరణించగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.ఘటన స్థలాన్ని పోలీస్ లు పరిశీలించారు.

## క్వార్టర్ల కౌన్సిలింగ్

**8ఇంక్లైన్ కాలనీ, మార్చి6 (నినాదం న్యూస్) :** ఈ రోజు సిఇఆర్ క్లబ్ నందు ఆర్జీ-2 ఏరియా, జిడికే 11 ఇంక్లైన్ మరియు ఓసిపి-1 ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు మరియు చేంజ్ అఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ లో 565 క్వార్టర్లకు గాను 233 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 127 మంది హాజరైనారు అందులో 108 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనెల్) %ు% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, మరియు క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమతా, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి మరియు జయ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో దంపతుల ఆత్మహత్యాయత్నం

**ఆదిలాబాద్, మార్చి6 (నినాదం న్యూస్)** :అటు ప్రకృతి కన్నెర్ర.. ఇటు ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు ఆత్మహత్య బాట పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరేడుకొండ మండలంలో ఓ రైతు దంపతులు అప్పుల ఇబ్బందులతో ఆత్మహత్యకు ఒడిగట్టారు. వీరిలో భర్త మృతి చెందగా భార్య పరిస్థితి విషమంగా ఉంది. మండలంలోని వడూర్‌కు చెందిన ఆడెపు పోశెట్టి(60), ఇందిరా(52) అనే రైతు దంపతులు ఆర్థిక సమస్యల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. పోశెట్టి మరణించగా భార్య ఇందిరాను చికిత్స కోసం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి దంపతులకు మూడెకరాల భూమి ఉండగా ఇటీవల పత్తి కంది పంటలను సాగు చేశారు. వీరికి రెండు లక్షల 30 వేల వరకు అప్పులు ఉన్నాయి. పంట నష్టంతో పాటు వారికి ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ సైతం మాఫీ కాలేదు. ఇటీవల ఇద్దరు కూతుర్ల వివాహం చేయడంతో పాటు, నూతన గృహం సైతం నిర్మించినట్లు స్థానికులు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం

- కాంగ్రెస్ అభ్యర్థికి అండగా నిలిచిన నిరుద్యోగులు, పట్టభద్రులు, ఉద్యోగులు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, మర్చి 6(నినాదం న్యూస్) :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం చేసుకున్నాయని, కేసులకు భయపడే కెసిఆర్ బిజెపికి మద్దతు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. ఎన్నికల్లో బిజెపి కోట్లాది రూపాయలను వెదజల్లి ధన ప్రవాహంతోనే గెలిచిందని విమర్శించారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీకి భయపడే బిజెపితో కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకొని, లోపల నుంచి మద్దతు ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలువద్దనే దురుద్దేశంతోనే బీఆర్ఎస్ బిజెపి ఒకటయ్యాయని పేర్కొన్నారు. కేసుల నుంచి బయటపడదుకే కేసీఆర్ కొత్త నాటకం ఆడారని, చేసిన పాపం ఊరికే పోదని చెప్పారు. నరేంద్ర మోడీ ఎక్కడ తమ కుటుంబాన్ని ఇబ్బందులు పాలు చేస్తాడని భయంతోనే కెసిఆర్ బిజెపికి సపోర్ట్ ఇచ్చారని మండిపడ్డారు. బిజెపి నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోట్లాది రూపాయలను విచ్చలవిడిగా వెదజల్లారని ఆరోపించారు. ఆ పార్టీ రోజు రోజుకు ఆదరణ కోల్పోతున్నదని, ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిరుద్యోగులకు పదేళ్ల కాలంలో ఎన్ని ఉద్యోగాలు కల్పించారు వారికి ఏం న్యాయం చేశారు బిజెపి నేతలు ఆత్మవంచన చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి పిట్టకథలు చెప్పుకుంటూ కాలం వెళ్ళదిస్తున్నారు తప్ప గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేక పోయారని మండిపడ్డారు. దమ్ముంటే బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల కాలంలో నిరుద్యోగులకు ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందో వెల్లడించాలని సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలోనే 55, వేల ఉద్యోగాలను కల్పించి నిరుద్యోగుల కు అండగా ఉంటున్నదని, నిరుద్యోగుల పక్షపాతిగా తమ ప్రభుత్వం వ్యవహరి స్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి అండగా నిలిచిన నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేందర్ రెడ్డి గెలుపు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబుతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఎంతో కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కమలం పార్టీలో నయా జోష్

**- మాదారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు**

**జిన్నారం/ పటాన్ చెరు మార్చి 6 (నినాదం న్యూస్) :** ఎమ్మెల్సీ గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్తేజం నెలకొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా జోష్ వచ్చి చేరింది. ఈ జోష్‌తోనే రాబోయే ఎన్నికల్లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను కూడా రూపొందిస్తోంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు.తెలంగాణ లో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ నాయకులు అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్క కొమరయ్య , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి విజయం కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని అన్నారు. జిన్నారం మండల మాదారం గ్రామ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం రామాలయం మందిరం నుండి వీధి వీధి జై బిజెపి, జై భారత్ మాత, జై మోడీ అంటూ ర్యాలీ నిర్వహించి, సంతోషంగా సీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ.... ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, ఎమ్మెల్సీల ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలిపిన అభ్యర్థులే ఈ విజయానికి కారణమని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సైతం విజయం సాధిస్తుందన్నారు. మల్లేష్ యాదవ్, విక్రమ్ సింగ్, రమణ సింగ్, అశోక్, గోవింద్, రవి, రాజు, ఉమేష్ , మహేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఈఏపీసెట్‌కు భారీగా దరఖాస్తులు

**- ఐదు రోజుల్లోనే దాదాపు 48,158 మంది అభ్యర్థుల దరఖాస్తుల సమర్పణ**

**హైదరాబాద్, మార్చి6 (నినాదం న్యూస్) ::** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించనున్న ఈఏపీసెట్ 2025కు గత శనివారం నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమైన సంగతి తెలిసిందే. మార్చి 1వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అయితే కేవలం ఐదు రోజుల్లోనే ఊహించని రీతిలో దరఖాస్తులు వచ్చాయి. దాదాపు 48,158 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఈఏపీసెట్ కో కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్ రెడ్డి తెలిపారు. వీరిలో 31,805 మంది ఇంజినీరింగ్, 16,317 మంది అగ్రికల్చర్-ఫార్మసీ, మరో 36 మంది రెండు విభాగాల పరీక్షలు రాసేందుకు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. రూ.2,500, రూ.5 వేల ఆలస్య రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకున్నవారికి హైదరాబాద్‌లోని జోన్ 4లో మాత్రమే పరీక్షా కేంద్రాలు కేటాయిస్తారని ఇప్పటికే నోటిఫికేషన్‌లో ఉన్నత విద్యాశాఖ స్పష్టం చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఉంటుంది. రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు, రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థులకు తప్పనిసరిగా 2025 డిసెంబరు 31 నాటికి 16 సంవత్సరాల వయసు నిండి ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి అంటూ ఏమీ లేదు. ఇక బీటెక్ డెయిరీ టెక్నాలజీ, అగ్రికల్చర్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీతోపాటు బీఎస్సీ అగ్రికల్చర్, వెటర్నరీ సైన్స్, హార్టికల్చర్ కోర్సులకు 2025 డిసెంబరు 31 నాటికి 17 ఏళ్లు నిండి ఉండాలి. ఈ కోర్సుల్లో చేరేందుకు ఎస్సీ, ఎస్టీలకు 25, ఇతరులకు 22 సంవత్సరాలు గరిష్ఠ వయోపరిమితి నిర్ణయించారు. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అలాగే ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు ర్వహించనున్నారు. మరోవైపు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏపీలోని విజయవాడ, కర్నూలు పరీక్ష కేంద్రాలను రద్దు చేస్తూ ఇప్పటికే ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. 15 శాతం నాన్ లోకల్ కోటాలో ప్రవేశాలు పొందేందుకు ఏపీ విద్యార్థులకు ఇకపై అనుమతి లేదని తేల్చి చెప్పింది.

## తాగునీటిని ఇతర అవసరాలకు వాడితే జరిమానా

**సిద్దిపేట,మార్చి6 (నినాదం న్యూస్)** :వాటర్‌బోర్డు సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించిన ఘటన జూబ్లీహిల్స్‌లో బుధవారం చోటుచేసుకుంది. వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ ప్రధాన రహదారిపై వెళుతుండగా రోడ్డు నంబర్ 78లో నీరు లీకేజీ అవుతున్నట్లు గమనించాడు. స్థానిక జీఎం హరి శంకర్‌ను పరిశీలించాలని ఆదేశించారు. దీంతో ఆయన మేనేజర్‌తో కలిసి అక్కడికి వెళ్లి చూడగా ఓ వ్యక్తి వాటర్‌బోరు సరఫరా చేసే నీటితో బ్రెక్‌ను కడుగుతున్నాడు. ఈ విషయాన్ని ఎండీకి వివరించగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడికి నోటీసు అందించి రూ.వెయ్యి జరిమానా విధించారు. తాగునీటి కోసం ఉద్దేశించిన రక్షిత నీటిని వాహనాలను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్, ఇళ్ల పరిసరాలను కడగడానికి వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# బీజేపీ శ్రేణుల సంబురాలు



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 6(నినాదం న్యూస్) :** తెలంగాణలో ఒక టీచర్, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీగా కొమురయ్య జయకేతనం ఎగురవేశారు. దీంతో గురువారం బిజెపి శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందం, కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

## సమయపాలన పాటించని ఆర్టీసీ బస్సు

**- తీవ్ర ఇబ్బందులు పడుతున్నా విద్యార్థులు**




**మంథని మార్చి 6( నినాదం న్యూస్):** ముత్తారం మండలం దడియపూర్ గ్రామ శివారులోని ఆదర్శ పాఠశాల నుండి వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులు రాత్రి 7.30 గంటల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రోజువారి సమయానికి వచ్చే బస్సు గురువారం రాత్రి 7.30 గంటల సమయాన్ని వచ్చేసరికి విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తానికి గురైనట్లు విద్యార్థులు తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**అల్వాల్, మార్చి 6( నినాదం న్యూస్) :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిఎన్వి సతీష్ కుమార్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు పరామర్శించడం జరిగింది. ఇటీవల యాక్సిడెంట్ లో కాలు ఫ్రాక్చర్ అయింది విషయం తెలుకుని సతీష్ కుమార్ నివాసం లో పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్ ,నక్క ప్రభాకర్ గౌడ్,బీకే శ్రీనివాస్,గుండా నిరంజన్,సంతోష్, రాందాస్, ముదిరాజ్,కన్నా,ఇస్తారి,తదితరులు పాల్గొన్నారు

## బీరంగుడాలో జియో మార్ట్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ప్రారంభం



**జిన్నారం/ పటాన్ చెరు మార్చి 6 (నినాదం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం బీరంగూడ కమాన్ వద్ద శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్ జియో మార్ట్ డిస్ట్రిబ్యూషన్ స్టోర్ ను ప్రారంభించిన జియో బిజినెస్ హెడ్ రఘు, జియో డిస్ట్రిబ్యూటర్ సిరిసిల్ల సాయి, ఈ సందర్భంగా కస్టమర్స్ తో కలిసి జియో ఫైబర్లో సినిమా తిలకించారు అనంతరం వారు మాట్లాడుతూ... జియో కస్టమర్లకు జియో కు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న జియో ఫైబర్ కనెక్షన్ల కోసం అయినా జియో ఫోన్లు జియో సిమ్ లు ప్రతిదీ కస్టమర్లకు అందుబాటులకు ఈ డిస్ట్రిబ్యూషన్ ఆఫీస్ అందుబాటులో ఉంటుందని తెలిపారు గచ్చిబౌలి నుండి పటాన్చెరు వరకు నివసించే ప్రజలందరికీ ఈ కార్యాలయం అన్నివేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా జియో హెడ్ రోహిత్ ,మల్లేష్ ,కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు



కుషాయిగూడ ఏసీపీ అద్వర్యం లో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధి లో గల ప్రయివేట్ ఆసుపత్రి యాజమాన్యాలతో గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆసుపత్రి మరణాలు, పేషెంట్స్ తో ప్రవర్తించే విధానం ఆసుపత్రి నందు ఏర్పడే శాంతి భద్రతలకు చెందిన అంశాల గురించి యాజమాన్యాలకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమునందు కుషాయిగూడ సిఐ భాస్కర్ రెడ్డి, ఎస్ఐ లు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాములు, సాయిలు పాల్గొన్నారు.

**- మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి06,( నినాదం న్యూస్)**

# అనర్హులకే అందలం

- ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల ఎంపికలో అవినీతి
- అవినీతిని ప్రోత్సహిస్తున్న ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి
- లబోదిబోమంటున్న నిరుపేదలు



**జిన్నారం / పటాన్‌చెరు మార్చి 6 (నినాదం న్యూస్):** అర్హులైన నిరుపేదలందరి సొంతింటి కల నెరవేర్చడమే మా లక్ష్యం. అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇల్లు ఉండాల్సిందే. అన్న నినాదంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ అందుకు తగ్గట్టుగానే ఇందిరమ్మ గృహ పథకం పేర రాష్ట్రంలోని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలనే సంకల్పంతో ప్రత్యేక కమిటీలు వేసి ఆ కమిటీల ద్వారా గ్రామాల్లో నిజమైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను గ్రామసభల ద్వారా చేపట్టి, లబ్ధిదారులను గుర్తించి లబ్ధిదారులు చిట్టాను ఒకటికి రెండు సార్లు సరిచూసి చివరకు నిజమైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు కాగా ఇప్పటిలానే మళ్లీ కొందరు ప్రజా ప్రతినిధుల మనుషులు రంగ ప్రవేశం చేసి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ పథకానికి అవినీతి బురద పూసి ఆ పథకాన్ని భ్రష్టు పట్టించి కార్యాచరణ సాగిస్తూ నిజమైన లబ్ధిదారులను పక్కకు జరిపి అనర్హులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చి ఇంటికింత అంటూ వెనకేసుకుంటుంది ఆరోపణలు వినిపిస్తున్నాయి ఉదాహరణకు జిన్నారం మండలానికి ఇందిరమ్మ గృహ పథకంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా మాదారం గ్రామా న్ని ఎంచుకున్నారు అయితే ఈ గ్రామంలో ఉండే ఇందిరమ్మ గృహ పథకం కింద సుమారు ఏడు వందల మంది అర్జీ పెట్టుకున్నారు. 291 ఒక లిస్ట్, 65 మరో లిస్ట్ రాగా, 291 లిస్టులో నుంచి అధికారులు 216 కి తగ్గించారు. 65, 216 ల నుంచి గత వారం కిందిట 53 మొదటి జాబితాగా అధికారులు ఎంపీడివో, ఎంపీవో, పంచాయతీ సెక్రెటరీ ఇష్టం వచ్చినట్లు ఎంపిక చేశారు.

**మేము అద్దె ఇంట్లో ఉంటాం**

మేం మా గ్రామంలోనే లో 6 ఏండ్ల నుంచి అద్దె ఇంట్లో ఉంటున్న. మాకు గుంట జాగ కూడా లేదు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నాం. రెండుసార్లు సార్లు మా ఇంటికి వచ్చి ఫొటోలు తీసుకుని వెళ్లారు. మా ఊళ్లో గ్రామ సభ ఉందంటే సంబురపడ్డా. ఇల్లు వస్తది ఆశ పడ్డా. కానీ మొదటి జాబితాలో నుంచి తీసి మూడో జాబితాలో అధికారులు తప్పుడు సర్వే తోనే మొదటి జాబితాలో నుంచి మమ్మల్ని తీసేశారు. మాకు ఇల్లు లేవు కానీ స్థలాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు దయచూపి మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి. మాదారం కు చెందిన ఎరుకలి మాధవి, చాకలి వనజ ఎంపీడీవో స్పందించి మొదటి జాబితాలో చేర్చాలని కోరుతున్నామన్నారు. లేనియెడల కలెక్టర్ నైనా ఆశ్రయిస్తామన్నారు.

## యువకుడి ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

- దాడిలో మృతి చెందిన సున్నం శివ



**దమ్మపేట, మార్చి 6,(నినాదం న్యూస్):** తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నడన్నా నేపంతో యువకుడిపై భర్త దాడి చేయడంతో మృతి చెందిన ఘటన దమ్మపేట మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామానికి చెందిన సున్నం శివ అనే వ్యక్తి అర్లపెంట గ్రామానికి చెందిన వగ్గేల శ్రీను భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని కారణంతో బుధవారం ఆటో యూనియన్ తరపున జరుగుతున్న ఓ ఫంక్షన్ కు వెళ్లొస్తున్న క్రమంలో సున్నం శివ పై వగ్గేల శ్రీను విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి లంకాలపల్లి గ్రామ శివారులో పడేశారు. అటుగా వెళుతున్న స్థానికులు గమనించి బంధువులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకొని రక్తపు మడుగులో ఉన్న శివాను పట్వారిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. అక్కడి నుంచి సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున 3 గంటలకు మృతి చెందాడు. ఈ ఘటనతో పట్వారిగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి సోదరి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## న్యాయం కోసం సిఎం వద్దకు పాదయాత్ర

- తన కొడుకు చావుకు కారకులను శిక్షించాలని నిరసన
- గత కొన్ని రోజులుగా వంగర పోలీస్ స్టేషన్ ఎదుట దీక్ష



**భీమదేవరపల్లి మార్చి 6 (నినాదం న్యూస్):** తన కొడుకు చావుకు కారకులను న్యాయ విచారణ చేసి శిక్షించాలని తల్లిదండ్రులు గురువారం ముఖ్యమంత్రి వద్దకు పాదయాత్రగా బయలుదేరారు, వారిని ములుకనూరు, వంగర పోలీసులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యవల్లి గ్రామానికి చెందిన ఆషాడవు దశరథం కొడుకు రాజేష్ 2018లో అదే గ్రామంలో ఓ పెళ్లి బారత్లో డ్యాన్స్ చేస్తూ మృతిచెందాడు. తన కొడుకు విష ప్రయోగంతో చనిపోయాడని, నిందితులను శిక్షించాలని అప్పటి నుంచి పోలీసుల చుట్టూ తిరుగుతున్నాడు. గత కొన్ని రోజులుగా దశరథం దంపతులు వంగర పోలీస్ స్టేషన్ ఎదుట ఫ్లెక్సీతో నిరసన దీక్ష చేస్తున్నారు. కాగా గురువారం న్యాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు అని బ్యానరుతో పాదయాత్ర చేస్తూ హైదరబాద్ బయలు దేరారు. మండలంలోని రాంనగర్ వద్దకు వెళ్లాగానే ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, ముల్కనూర్, వంగర ఎస్సైలు సాయిబాబు, దివ్య వారిని అడ్డుకొని వంగర పోలీస్ స్టేషన్కు తరలించారు. అక్కడ నుండి బైండోవర్ చేసేందుకు తహసీల్దార్ ఆఫీస్కు తరలించగా,మరోసారి పాదయాత్ర చేస్తూ వెళ్లనని లిఖిత పూర్వకంగా రాసిచ్చాడు.

## రాబోయే రోజుల్లో.. బిజెపిదే అధికారం

- బిజెపి శ్రేణులు నూతన ఉత్సాహం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు
- మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి



**చేవెళ్ల మార్చ్ 06 (నినాదం న్యూస్):** ఉత్కంఠ రేపిన కరీంనగర్ – నిజామాబాద్ – అదిలాబాద్ – మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ విజయాన్ని బిజెపి బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సి అంజిరెడ్డి, ఉమ్మడి మెదక్ – నిజామాబాద్ – అదిలాబాద్ – కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఘనవిజయం సాధించిన శ్రీ మల్క కొమరయ్య భారీ విజయం పై చేవెళ్ల బీజేపీ మండల అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి హర్షవర్తం చేశారు.అనంతరం బిజెపి పై నమ్మకంతో బిజెపి బలపరిచిన అభ్యర్థుల పక్షాన నిలబడి విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయంతో ఉపాధ్యాయ పట్టభద్రులకు బిజెపిపై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడిందనీ అన్నారు. బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ కుటుంబానికి నిత్యం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని హర్ష వ్యక్తం చేశారు.ఈ రెండు ఎమ్మెల్సీ విజయాలతో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ఎంత బలపడుతుందో అర్థమవుతుంది రాబోయే రోజుల్లో కచ్చితంగా తెలంగాణలో అధికారం లోకి వస్తుందని దిమా వ్యక్తం చేశారు.

## మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన కమిషనర్





- స్టేషన్‌లో రికార్డులు, రక్షణ ఏర్పాట్ల పరిశీలన
- స్థానిక ప్రజలతో మాట్లాడిన సీపీ సుదీర్‌బాబు

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి06(నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది పనితీరును ప్రజల సమస్యలపై పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు ప్రత్యేకంగా పర్యటిస్తూ సమీక్షిస్తున్నారు. సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకుంటున్నారు. అందులో భాగంగా గురువారం మీర్ పేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని స్థానిక ప్రజలతో మమేకమై వారి స్పందనను తెలుసుకున్నారు. వేలి ముద్రల ద్వారా నేరస్తులను గుర్తించేందుకు ఉపయోగించే అత్యధిక సాంకేతిక పరికరం పాప్లాన్ ను స్వయంగా పరీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## విద్యార్థులకు సమస్యలు లేకుండా చూసుకోవాలి

- శాసనసభ్యులు కాలే యాదయ్య







**చేవెళ్ల మార్చి 06 నినాదం న్యూస్):** విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు.చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య సందర్శించారు. అనంతరం ఇటీవల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి ఎలుకలు కరిచిన విషయం పై ఆరా తీశారు. అదేవిధంగా విద్యార్థులను పరామర్శించి, ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి మధురమైన జ్ఞాపకం



- యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లేశం

**కొడంగల్, మార్చి 06 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంచి సౌకర్యాలు ఉంటున్నాయని, పాఠశాల స్థాయి ఒక మధురమైన జ్ఞాపకం లాంటిదని, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లేశం అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎన్కేపల్లి ఎంపీ యూపీఎస్ పాఠశాలలో స్వయం వరిపాలన, వార్షికోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఎనమిదో తరగతి వరకు పదేళ్ల క్రితం స్థాయి పెరిగిన పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను, పదో తరగతి వరకు తరగతులను పెంచుకొని ఉన్నత పాఠశాలగా నిలబెట్టుకోవాలన్నారు. అందుకు రేగడిమైలారం ను ఆదర్శంగా భావించాలన్నారు. ఈ శుభవేళ విద్యార్థుల సందేశాత్మక సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.

**విద్యార్థులే ఉపాధ్యాలైన వేళ..**

స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాలై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాలలోని 16మంది విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులుగా ఒకరోజు విధులు నిర్వహించి తమ అనుభూతి ని చాటుకున్నారు. జిల్లా కలెక్టర్ గా నరేశ్, డీఈఓగా పుష్పలత, ఎంఈఓగా మహేశ్, సీహెచ్ఎంగా మోహన్, హెచ్ఎంగా భవాని, ఉపాధ్యాయులుగా మాధవి, ముఖీన, స్నేహశ్రీ, నిశిత్, విరాట్, నందిని, శిరీష, 'సింధూజ, డ్రాయింగ్ నాని, పీఈటీగా శివసాయి, అటెండర్ గా శివానంద్ విధులు నిర్వహించారు. వీరికి బహుమతులు 'అందజేశారు.ఈకార్యక్రమంలో వడిచర్ల హెచ్ఎం నరేందర్ గౌడ్, హెచ్ఎం జ్యోతి పరమేశ్వరి, . నాయకులు శేఖర్, నర్సింలు, మాణెమ్మ, చంద్రమ్మ, ఉపాధ్యాయులు మహేక్ కుమార్, అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లు శివ నీల, సంతోష, అంజిలప్పలు ఉన్నారు.

## గుర్తింపు లేని పాఠశాలలపై.. కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్



**చేవెళ్ల మార్చి 06( నినాదం న్యూస్):** అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పట్టణ కేంద్రంలో గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలో మాస్టర్ మైండ్ శ్రీ చైతన్య పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా (నినాదం న్యూస్) ప్రతినిధితో మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అనేక పోరాటాలను నిరంతరం చేస్తుందనిఅన్నారు. గుర్తింపు లేని విద్యా సంస్థలు అయినా మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించరాదని భవిష్యత్తులో ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం వస్తే అనేక ఇబ్బందుల పాలు అవుతారని కాబట్టి గుర్తింపు లేని విద్యాసంస్థలలో తమ పిల్లలను అడ్మిషన్ చేయరాదని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా శంకర్పల్లి పట్టణంలో గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యా సంస్థలు అయినా మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య విద్యాసంస్థలలో బిల్లింగ్ లకు ఫైర్ సేఫ్టీ లేదు, క్వాలిఫైడ్ టీచర్స్ లేరు పిల్లలకు ఆడుకోవడానికి ఆట స్థలం లేవు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూంలు కూడా లేవు కాబట్టి వెంటనే మాస్టర్ మైండ్ శ్రీ చైతన్య యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పామేన జ్యోతిబీమ్ భరత్



**చేవెళ్ల మార్చి 06 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని గురువారం నగరంలోని ఆయన నివాసంలో రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పామేన జ్యోతిభీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పామేన జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ శ్రేణులను కలుపుకొని పోవాలని వేం నరేందర్ రెడ్డి సూచించినట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో యూత్ లీడర్ వెంకటేష్ ఉన్నారు.

## బొల్లారం బీజేపీ శ్రేణుల సంబరాలు



**జిన్నారం/ పటాన్ చెరు, మార్చి 6 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా బొల్లారంలో బీజేపీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల బీజేపీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బిజెపి పార్టీ బొల్లారం పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, కార్యకర్తలు బాణాసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మిఠాయిలను పంచుకొని, ఒకరినొకరు అభినందించుకున్నారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ, అంజిరెడ్డి గెలుపు బీజేపీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.బీజేపీ బొల్లారం పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంజిరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ గెలుపు బీజేపీ సిద్ధాంతాలకు, ప్రజల మద్దతుకు నిదర్శనమని వారు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి,సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి. స్రవంతి రెడ్డి,బీజేపీ బొల్లారం మాజీ ఉపాధ్యక్షులు వి. శ్రీకాంత్ చారి,దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శిలు అఖిల్, రవీందర్ రెడ్డి, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పి. సరిత రెడ్డి, భారీ ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గాయనిని పెళ్లాడిన ఎంపీ తేజస్వీ సూర్య



**న్యూఢల్లీ, మార్చి6(నినాదం న్యూస్):** దేశంలోనే అత్యంత పిన్న వయస్సు ఎంపీల్లో ఒకరిగా గుర్తింపు పొందిన తేజస్వి సూర్య ఓ ఇంటివాడు అయ్యాడు. చెన్నైకి చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్‌ను మను వాడారు. వీరి వివాహం బెంగళూరులో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు, పలువురు నేతలు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. శివశ్రీ శాస్త్ర యూనివర్సిటీ నుంచి బయో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. మద్రాస్ యూనివర్సిటీ నుంచి భరతనాట్యంలో ఎంఏ, మద్రాస్ సంస్కృత కాలేజీలో సంస్కృతంలో ఎంఏ పట్టా పుచ్చుకున్నారు. పొన్నియిన్ సెల్వన్ పార్ట్ -2లో కన్నడ వర్షన్‌లో శివశ్రీ ఓ పాట ఆలపించారు. ఆమె యూట్యూబ్ చానెల్‌కు 2 లక్షల మందికిపైగా సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు.

## జానారెడ్డితో సిఎం రేవంత్ భేటీ

### -తాజా రాజకీయాలపై ఇరు నేతల చర్చ



**హైదరాబాద్,మార్చి6(నినాదం న్యూస్):** తాజా రాజకీయాల నేపథ్యంలో అనూహ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తాననని జానారెడ్డి బుధవారం విరిడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది. అలాగే ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు తదితర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించివుంటారని అనుకుంటున్నారు.

## ఎమ్మెల్సీ కావాలని అడగబోను

### -కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్,మార్చి6 (నినాదం న్యూస్):** తాను ఎమ్మెల్సీ అడగటం లేదని, తాను అడగనని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కావాలని దేబురించే పరిస్థితి తనకు లేదన్నారు. తనకు పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందని, పోటీ చేసినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయాయని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి కావాలని పదేపదే అడిగే గుణం తనది కాదని ఆయన తెలిపారు. గురువారం ఆయన ఢల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో విరిడియా మిత్రులు ఎవరూ కూడా ఎమ్మెల్సీ విషయంలో ఊహాగానాల వార్తలు రాయొద్దని ఆయన సూచించారు. 2017 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఏర్పాట్ల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, ఆరు నెలల నుంచి ఢల్లీకి వెళ్లి రాహుల్‌కు చెప్పాలని అనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లు, ఎలాంటి పరిస్థితుల్లో ఆ సభ ఏర్పాట్లు చేశానో రాహుల్‌కు స్వయంగా చెప్పాలని ఢల్లీకి వెళుతున్నట్లు ఆయన వెల్లడిరచారు. ఢల్లీకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరికితే ఆయనతో మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు.

## ఎక్కడ రేవంత్ బాధ్యతలు తీసుకుంటే అక్కడ బీజేపీ గెలుపు తథ్యం : కేటీఆర్

**హైదరాబాద్,మార్చి6(నినాదం న్యూస్):** కరీంనగర్..నిజామాబాద్..మెదక్..ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ బాధ్యత తీసుకుంటే అక్కడ బీజేపీ గెలుస్తుందని అన్నారు. రేవంత్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ కాంగ్రెస్ భస్మమే అని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్, మల్కాజిగిరి బాధ్యత తీసుకుంటే.. ఆయా స్థానాల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యత తీసుకుంటే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని అన్నారు. ఢల్లీ అసెంబ్లీ ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్తే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని పేర్కొన్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి హోదాలో క్యాంపెయిన్ చేశారని చెప్పారు. కానీ అనూహ్యంగా అక్కడ కూడా బీజేపీ అభ్యర్థినే విజయం సాధించారని.. ఇందులో మర్మం ఏమిటో అని సందేహం వ్యక్తం చేశారు. ఈ మర్మం "భడే భాయ్ ఈ చోటే భాయ్" కే తెలియాలని అన్నారు.

## అమెరికా పరిణామాలతో ఆందోళన

### -ట్రంప్ బెదరింపులపై మోడీ స్పందించాలి
### -మోడీతో చంద్రబాబు మాట్లాడాలి
### -విరిడియా సమావేశంలో సిపిఐ కార్యదర్శి నారాయణ




**హైదరాబాద్, మార్చి 6(నినాదం న్యూస్):** ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక భారతీయులకు రక్షణ లేకుండా పోయిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అమెరికాలో తాజా పరిస్థితిపై ఆయన విరిడియాతో మాట్లాడారు. 'మోడీ వివిధ దేశాల అధినేతలతో సమావేశాలకే పరిమితం అవుతున్నారు.. ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన దేశంగా ఉన్న అమెరికా బెదిరింపులకు దిగడం సరికాదు.. ఇతర దేశాల సంపదను కొల్ల గొట్టేందుకు అమెరికా ప్రయత్నం చేస్తుంది.. ఎలాన్ మాస్క్ తో డిబేట్ సందర్బంగా వీధి రౌడీ లాగ ట్రంప్ ప్రవర్తన ఉంది.. ప్రపంచ వ్యాప్తంగా ట్రంప్ కు వస్తున్న వ్యతిరేతను భారత్ తరుపున మోడీ ఉపయోగించుకోవాలి.. లేదంటే వంద కోట్ల భారతియుల ప్రయోజనాలను అమెరికా కు తాకట్లు పెట్టినట్లు అవుతుందని నారాయణ అన్నారు. ప్రపంచ పెట్టుబడి దారులంతా ఏకం అయ్యే ప్రమాదం ఉంది.. దీనివిరీద చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పి..మోడీతో ట్రంప్ కు చెప్పించే బాధ్యత చంద్రబాబు తీసుకోవాలని నారాయణ వ్యాఖ్యానించారు. అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను అక్కడి ప్రభుత్వం వెనక్కి పంపిస్తోంది. ఇప్పటికే మిలిటరీ విమానంలో వందలాది మంది భారతీయులకు తిరిగి పంపించింది. ఈ అంశంపై ఇప్పటికే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. ఈ అంశంపై స్పందించారు. అక్రమ మార్గాల ద్వారా దేశంలోకి ప్రవేశించిన వారిని తొలుత అమెరికా తిప్పి పంపిందన్నారు. వారంతా అమెరికా భద్రతకు ముప్పుగా పరిణమించారని అక్కడి ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు.

## గిరి గిరి మిత్తి

# చిరువ్యాపారులపై కత్తి





> మంచిర్యాల జిల్లా చెన్నూరులో అక్రమ చిట్టీలు, ఫైనాన్సుల మాఫియా ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. వారు వసూలు చేస్తున్న గిరిగిరి మిత్తి చిరువ్యా పారుల మెడపై కత్తిలా మారింది. పొద్దంతా కష్టపడితే మిగిలిన అరా కొరా డబ్బు లు కాస్తా అధిక వడ్డీల రూపంలో ఆవిరవుతోందని పలువురు ఆవేదన చెందుతున్నారు....

**చెన్నూర్, ఫిబ్రవరి 06 (నినాదం న్యూస్):** రిజిస్ట్రేషన్ లేకుండా ,ఇతర నిబంధ లేవీ పాటించకుండా స్థానికంగా పదుల సంఖ్యలో ఆర్థిక దందాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో రుణాలు పొందిన చిరువ్యాపారులు ఫైనా న్సు కంపె నీలు వేసే అధిక వడ్డీలు తాలలేక డీలా పడుతున్నారు. ఒకవైపు ప్రభుత్వాలు సహకరించక, మరోవైపు బ్యాంకుల క్లిష్టమైన నియమ నిబంధనల మూలంగా వడ్డీలకు అప్పుపొందటం వ్యాపారులకు తప్పనిసరి అయ్యింది.

**అనధికారం, చిరుజీవితాలపై భారం....**
ఈ పరిస్థితుల్లో వ్యాపారస్తుల వద్ద రోజువారి ఫైనాన్సు తీసుకుంటే అధిక వడ్డీ వసూలు చేస్తూ తమ కడుపులు కొడుతున్నారని చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదేని తప్పని పరిస్థితు లలో ఒక్కరోజు డబ్బులు చెల్లించకుంటే వడ్డీమీద వడ్డీ వేస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.ఫలితంగా చిరు వ్యాపారులు వడ్డీల పేరుతో తీవ్ర దోపిడికి గురవుతున్నారు. అసలే మార్కెట్లో పోటీ ఎక్కువైందని, ఉదయం నుండి రాత్రి వరకు కష్టపడితే తప్ప తమ కుటుంబ అవసరాలు తీరవని వ్యాపారులు అంటున్నారు.

**తమ వద్ద చిట్టి వేయాలని ఆగ్రహం....**
అయినప్పటికీ వడ్డీ వ్యాపారస్తులకు రోజువారి కిస్తులు చెల్లిస్తున్నప్పటికీ అరగంట ఆలస్యం అవుతే కస్సు,బుస్సు మంటూ చివాట్లు పెడుతున్నారని ఈ వ్యక్తులే తమ వద్ద చిట్టి వేయాలని రోజు కొంత చిట్టి కోసం డబ్బులు చెల్లించాలని లేని పక్షంలో మళ్లీ తిరిగి డబ్బులు ఇవ్వమని ఆందోళనకు గురి చేస్తున్నారని, కొంతమంది చిట్టి డబ్బులు కట్టి తమ అవసరాలకు చిట్టి పాట పాడుకున్నప్పటికీ సరైన సమయానికి డబ్బులు ఇవ్వక తమ డైలీ ఫైనాన్స్ లో డబ్బులు ఆపుకొని మిగతా డబ్బులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకునే నాథుడే లేడు....**
ఇప్పటికైనా స్థానిక పోలీసులు దృష్టి సారించి లైసెన్సులు లేని ఫైనాన్స్‌లు, అక్రమంగా నడుపుతున్న చిట్టి వ్యాపారస్తులపై నిగా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు, గతంలో ఒక పోలీస్ అధికారి వీరి ఆగడా లను గుర్తించి అక్రమంగా నడుపుతున్న వడ్డీ వ్యాపారస్తులపై కేసులు నమోదు చేయగా, అప్పుడు కొంత అదుపులో ఉండేవారని,ప్రస్తుతం పట్టించుకునే నాథుడే లేకుండా పోయారన్నారు. దీంతో వడ్డీ వ్యాపారస్తులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని చిరు వ్యాపారులు వాపోతున్నారు.

### కాంగ్రెస్ పాలనలో

## ఏ ఒక్కవర్గం సంతోషంగా లేరు

**హైదరాబాద్, మార్చి 6(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఓ వర్గం సంతోషంగా లేరని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పాలనపై అవగాహన సీఎం రేవంత్‌రెడ్డి అవగాహనరాహిత్యంతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్కాలర్‌షిప్‌ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా విమర్శించారు. విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట చెప్పి మూడు నెలలు పూర్తి కావస్తుందని, ఇప్పటివరకు మూడు రూపాయల బకా యిలు కూడా చెల్లించిన దాఖలు లేవని వెల్లడిరచారు. రేవంత్ సర్కారుకు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై ఉన్న ధ్యాస, పేద విద్యార్థుల చదువులకు బకాయిలు చెల్లించడంపై లేదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణ పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి, ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క విద్యార్థిని కూడా ఈ పథకం కింద ఎంపిక చేయలేదన్నారు. ఏడాదిన్నరగా ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోయిందని చెప్పారు. కొం దరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విదేశీ విద్యకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పథకంలో ఎంపిక అవుతామేమో అనే ఆశతో ఇక్కడే ఉండి ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం మొద్దునిద్రను వీడి తక్షణమే స్కాలర్షిప్ బకా యిలను విడుదల చేయాలని, విదేశీ విద్య పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి పేదలకు విదేశాల్లో చదివే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

**న్యూఢల్లీ, మార్చి6(నినాదం న్యూస్):** తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానన్నారు. కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడిరది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు. రెండు రోజుల పాటు జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అడుగడుగునా ఉత్కంఠ రేపింది. బీజేపీ-కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య 'నువ్వానేనా' అన్నట్టుగా గెలుపు దోబూచులాడిరది. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు.వీటిలో 75,675 బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి, 70,565 కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి, 60,419 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వచ్చాయి. నిబంధనల ప్రకారం మొదటి ప్రాధాన్యతలోనే 1,11,672 ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలి. కానీ మొదటి ప్రాధాన్యంలో ఏ అభ్యర్థికి కూడా అన్ని ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లు లెక్కించారు. మొత్తం 56 మంది పోటీచేయగా, రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించేందుకు గాను 54 మందిని ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. చివరకు బీజేపీ అభ్యర్థికే అత్యధిక ఓట్లు వచ్చాయి. గెలుపు కోటాకు అవసరమైన ఓట్లు రాకపోయినా 5వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యం ఉండడంతో మూడో ప్రాధాన్యానికి వెళ్లకుండా అంజిరెడ్డి గెలిచినట్టు అధికారులు ప్రకటించారు.

## రైల్వే విద్యార్థినికి వేధింపులు

**చండీఘడ్,మార్చి6(నినాదం న్యూస్):** దేశంలో రోజుకు ఎక్కడో ఒకచోట అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతునే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే హర్యానాలో 12వ తరగతి చదువుతున్న అమ్మాయి బలవన్మరణానికి పాల్పడిరది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆమె ప్రాణాలు విడిచింది. ఈ ఘటన గన్నౌర్‌లో చోటుచేసుకున్నది. తమ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లైంగికంగా వేధించడం వల్లే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధితురాలి తండ్రి తెలిపాడు. ఖాన్‌పూర్ కలా న్‌లో ఉన్న భగత్ పూల్ సింగ్ మెడికల్ కాలేజీకి ఆ అమ్మాయి మృతదేహాన్ని పోస్టు మార్టమ్ కోసం జీఆర్పీ పోలీసులు తరలించారు. ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా.. ఆ ముగ్గుర్నీ విచారించనున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఒకర్ని అరెస్టు చేశారు. తుషార్ అనే వ్యక్తిని కోర్టు ముందు ప్రవేశపెట్టనున్నారు. గన్నౌరు నుంచి బో ద్వాల్ మజ్రీ రైల్వే స్టేషన్ల మధ్య రైలు ముందు దూకి విద్యార్థిని సూసైడ్ చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్‌హెచ్‌వో జోగిందర్ సింగ్ తెలిపారు. విద్యార్థిని మృతదేహాన్ని ఆమె కుటుంబీకులు గుర్తించారు. తుషార్, కమల్, మంజీత్ అనే ముగ్గురు యువకులు



తన కూతుర్ని లైంగికంగా వేధించినట్లు తండ్రి పేర్కొన్నారు. వేధింపులు తట్టుకోలేక తన కూతురు సూసైడ్ చేసుకున్నట్లు తండ్రి తన ఫిర్యాదులో తెలిపాడు. ఐపీసీ, పోక్సో చట్టాల ప్రకారం కేసును నమోదు చేశారు. ఆధార్ కార్డు ప్రకారం బాధితురాలి వయసు 18 ఏళ్లు ఉందని, అంటే ఈ కేసులో పోక్సో చట్టం వర్తించకపోవచ్చు అని గన్నౌరు జీఆర్పీ సురేశ్ కుమార్ తెలిపారు.

## వైభవంగా యాదాద్రీశుడి బ్రహ్మోత్సవాలు

### గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చిన నారసింహుడు

**యాదాద్రి, మార్చి6(నినాదం న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 6వ రోజు బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి సింహ వాహనంపై నరసింహుడు ఆలయ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరింపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో లక్ష్మీనృసింహుడు భక్తజనుల పూజలు అందుకుంటున్నాడు. కాగా దివ్యాలంకారాలతో చేతిలో పిల్లన గ్రోవితో తన లీలామృత మృధుమధుర గానంతో సమ్మోహన పరుస్తూ ఏకశిఖరవాసుడు మురళీకృష్ణుడిగా భక్తజనులకు దర్శనమిచ్చారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన బుధవారం స్వామివారు శ్రీకృష్ణ అలంకరణలో ప్రత్యేక సేవలు అందుకున్నారు. జగత్తులో మంచిని రక్షించి.. చెడును చెండాడి, చేసేది ఎవరైనా, చేయించేది నేనే అంటూ లోక జనులందరికీ జ్ఞానసంపదలు ప్రసాదించిన శ్రీ కృష్ణుడి అలంకరణలో నారసింహుడిని భక్తులు దర్శించి తరించారు. పల్లకిలో మంగళవాయిద్యాల నడుమ తిరువీధుల్లో ఊరేగించారు. భక్తపారాయణుడు జగద్రక్షకుడు శ్రీ మహావిష్ణువు లోకకల్యాణం కోసం అవతరించిన అవతార రూపాల్లో లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో దివ్య వాహన సేవలు అందుకుంటున్నారు. బుధవారం రాత్రి స్వామి వారు పొన్నవాహన సేవపై తిరువీధుల్లో ఊరేగుతూ భక్త జనులకు దర్శనమిచ్చారు. పొన్న చెట్టు నీడలో చిలిపి కృష్ణుడు చేసిన రాసలీలా వైభవాలు భాగవతంలో పేర్కొన్న రీతిలో వాహన సేవ ఆహ్లాదకరంగా నిర్వహించారు.

పొన్నవృక్షంపై వాసుదేవ స్వరూపమని సకల భక్తులకు ఆశ్రయం కలిగించే వాహన సేవలో స్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఉత్సవాలు ప్రధానార్చకులు నల్లం దీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, అర్చక బృందం, వేదపడిరతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు ప్రతాప నవీనకుమార్‌శర్మ, జూశెట్టి క్రిష్ణ, గజ్వేల్లి రమే?షబాబు, రఘు, పర్యవేక్షకులు నాగుల మహేషగౌడ్ పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యం

### -పి4 సర్వేకు ప్రభుత్వం నిర్ణయం
### -అట్టడుగున ఉన్న కుటుంబాలను గుర్తించే చర్యలు
### -సర్వేపై కార్యాచరణకు ఆదేశించిన కలెక్టర్



**విజయవాడ,మార్చి6(నినాదం న్యూస్):** పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ సర్వేకు రూపకల్పన చేయడం జరిగింది.. ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు అదనంగా సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం లక్ష్యమని వివరించారు. పేదల అవసరాలను గుర్తించి.. వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందని.. కుటుంబాలు ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఇంటి అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందన్నారు. ఈ సమాచారాన్ని కుటుంబాలకు వివరించి.. కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరామితుల కచ్చితమైన సమాచారాన్ని యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబాలకు ఏవైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజుల్లో పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అన్ని సమన్వయ శాఖల సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.రెండురోజుల పాటు మాస్టర్ ట్రైనర్లుగా ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తమ పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయ సిబ్బందికి సర్వేపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. టెక్ మాడ్యూల్‌తో పాటు సర్వే విధానాన్ని క్షుణ్ణంగా వివరించాలన్నారు. ఇదిలావుంటే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో వేతనదారులకు పని కల్పించడంలోనూ, దినసరి వేతనం రూ. 300 వచ్చేలా చూడటంలోనూ నిర్దేశిరచిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులతో పాటు సగటు రోజువారీ వేతనాలు, గ్రామాల వారీగా వేతనదారుల హాజరు, వారికి అందుతున్న వేతనం తదితరాల్లో పురోగతిని సమీక్షించారు. సగటు వేతనం విషయంలో పరిస్థితి మెరుగుపడిందని.. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించడంలో పురోగతి చూపాలన్నారు. రోజుకు సగటున రూ. 300 పొందే హక్కు వేతనదారులకు ఉందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించాలని, పథకం కింద చేపట్టేందుకు గ్రామాభివృద్ధి, వ్యక్తిగత, సామాజిక పనులను గుర్తించాలని సూచించారు. వేసవి నేపథ్యంలో ఉదయాన్నే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని.. వేతనదారులకు తాగునీరు అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. ఉపాధి పనులపై ప్రతివారం జిల్లాస్థాయిలో సమీక్ష చేస్తున్నామని.. ఇదేవిధంగా ఎంపీడీవోలు మండలస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. వారికిమజ్జిగను కూడా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో వేసవి కార్యాచరణపై క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో పాటు సందర్శకులకు వేసవి కార్యాచరణలో భాగంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. వడదెబ్బ తగిలే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని.. ఈ విషయమై ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఆదేశించారు. చలివేంద్రాల కార్యకలాపాలను నిరంతరం సమీక్షించాలని, ఒక్క మనుషులకే కాదు.. పశు పక్ష్యాదులకూ తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్లు తదితరాల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటినుంచే గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వడదెబ్బ చికిత్సలకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

# జమ్మికుంటలో బీజేపీ నేతల సంబురాలు

- హాజరైన కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు
- ప్రజల చూపు మోడీ వైపు స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేస్తాం
- కార్యకర్తలకు అండగా కేంద్ర మంత్రి బండి సంజయ్
- మీడియా సమావేశంలో కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు



**జమ్మికుంట, మార్చి 6 (నినాదం న్యూస్) :** రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అందుకు గెలిచిన ఎమ్మెల్సీ స్థానలే నిదర్శనం అని కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, ఉపాధ్యయ, పట్టబద్రుల ఎమ్మెల్సీ స్థానాలను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుక్కున్న సందర్బంగా జమ్మికుంట మండల కేంద్రంలో బీజేపీ విజయోత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం రోజు విజయోత్సవాలకు కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా నాయకులు బాస్కరచారితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జమ్మికుంట మండలంలోని భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. టపాసులు కాల్చి... స్వీట్లు తినిపించుకుంటూ... సంబరాలు చేశారు. ఈ సంధర్బంగా కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మీడియాతో మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ స్థానాల విజయాన్ని చూసి మంత్రి పొన్నం ప్రభాకర్ జీర్ణించుకోలేక కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై వాఖ్యలు చేస్తున్నారని మండి పడ్డారు. భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఓర్వలేక చులకన చేసి మాట్లాడం చాలా విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజల పక్షాణ పోరాటం చేసిన వ్యక్తి కాబట్టి... ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి కాబట్టి తప్పకుండ మాట్లాడుతారని హెచ్చరించారు. బండి సంజయ్ ని విమర్శించే హక్కు పొన్నం ప్రభాకర్ కు లేదన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి... బండి సంజయ్ కుమార్ గారి పట్టుదలతోనే ఎమ్మెల్సీ స్థానాలు గెలిచామని అన్నారు. వందల కోట్ల రూపాయల డబ్బులు పంచినా మిమ్మల్ని పట్టబద్రుల, ఉపాధ్యాయులైన మేధావులే మిమ్మల్ని తిరస్కరించారని మండి పడ్డారు. ఒక్క రూపాయి ఖర్చు చేయకున్న నరేంద్ర మోడి నాయకత్వం పై ఉన్న నమ్మకంతో 4 జిల్లాల మేధావులు భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు విజయం అందించి ఆదరించారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టించబో తుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బరాబర్ మాట్లాడుతరు... మెజారిటీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటారని తెలిపారు. ప్రజల వెంట ఉండి ప్రజా సమస్యల పై కొట్లాడిన నాయకులు బండి సంజయ్ కాబట్టి ప్రజలు గుర్తించి... ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కి విజయాన్ని అందించారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ గెలిచిన ఎమ్మెల్సీ స్థానాలను చులకన చేసి మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగదు అన్నారు. నాలుగు జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పని చేసినా.... ప్రజలు బీజేపీ నే ఆదరించడం చాలా గొప్ప విషయం అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ప్రజలంతా భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా... కరీంనగర్ జిల్లా అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడ తేలేని మంత్రి మీరని మండి పడ్డారు. మీ ప్రభుత్వం పై ప్రజలు ఎన్నడో విశ్వాసం కోల్పోయారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నమ్మి ప్రజలు రోబోయే ఎన్నికల్లో మీకు ఓట్ల వేసే పరిస్థితిలో లేరని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, పట్టణ అద్యక్షులు రాజు, మాజీ అధ్యక్షులు మల్లేషం, బీజేపీ నాయకులు రాజేంధర్, పార్టీ భూత్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- పాడి పంటలతో బేతిగల్ గ్రామం విరజిల్లాలి
- బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్



**జమ్మికుంట, మార్చి 6 (నినాదం న్యూస్) :** వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో జరుగుతున్న భూలక్ష్మి,మహలక్ష్మి,బొడ్రాయి,సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ,ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమపూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని,గ్రామంలోని ప్రజలందరూ పండగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు. గ్రామదేవతలే ఊరికి రక్షణ కవచాలని ఆ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారిని పూజించడం మన సాంప్రదాయమని ఆయన తెలిపారు.శ్రమ తీసుకుని ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ప్రతిష్ఠ మహెూత్సవానికి తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బేతిగల్ గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు, వీణవంక మండల నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ విజయోత్సవ సంబురాలు



**మల్యాల, మార్చి 6( నినాదం న్యూస్):** బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి గెలుపు పట్ల మల్యాల బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో గురువారం మల్యాల అంగడి బజారు లో సీట్లు పంపిణీ చేసి టపాసులు కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు మాట్లాడుతూ బిజెపి పార్టీపై ప్రజలకు మోడీ పాలనలో ఎంతో నమ్మకం పెరిగిందని అందుకే మొన్న టీచర్స్ ఎమ్మెల్సీ నిన్న పట్టభద్రులు ఎమ్మెల్సీ అంజిరెడ్డికి విజయానికి మొగ్గు చూపారని అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బిజెపి జెండా ఎగడం ఖాయమని సందర్భంగా ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ ,బోట్ల ప్రసాద్, కెల్లేటి రమేష్, రాచర్ల రామన్న, కటకం లత ,అవుదుర్తి రమ, నులుగొండ సురేష్, భూసారపు మౌనిక ,పరమేష్, గోవర్ధన్ నీలం రవి, బీరయ్య,గంగమల్లు, గౌతమ్ , తదితరులు ఉన్నారు.

## అఖిల భారత పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి

- పద్మశాలి జేఏసీ జిల్లా కార్యదర్శి గాదే గుణసాగర్ నేత



**జమ్మికుంట, మార్చి 6 (నినాదం న్యూస్) :** ఈనెల 9న ఆదివారం హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లి లో జరిగే 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభ ను విజయవంతం చేయాలని పద్మశాలి జాయింట్ యాక్షన్ కమిటీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గాదె గుణసాగర్ నేత పిలుపుని చ్చారు. ఈ మహాసభకు విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి (ఐఏఎస్)హాజరు అవుతున్నారని ఆయన తెలిపారు. ఈ సభకు పద్మశాలి కులభాందవులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## భాజపా లీగల్ సెల్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు



**కరీంనగర్, మర్చి 6(నినాదం న్యూస్) :** ఉమ్మడి కరీంనగర్ , అదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించడంతో గురువారం రోజున బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టులో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సెల్‌కు చెందిన న్యాయవాదులు, పార్టీ సభ్యులు "తియ్యని పండుగ" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. మిఠాయిల పంపిణీ చేస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు విజయాన్ని ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ కె. శ్రవణ్ కుమార్, కో కన్వీనర్ కోలిపాక చంద్రమౌళి లు మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాల తో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. ఎన్నికలు జరిగిన నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పార్టీ బలోపేతానికి దారి చూపాయన్నారు. గెలిచిన అభ్యర్థులు ఉద్యోగ ఉపాధ్యాయుల, పట్టభద్రుల, ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరి ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకొని బిజెపిని మరింత బలోపేతం చేయాలన్నారు. .విజయోత్సవ సంబరాల్లో భాజపా లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు , జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఫలితాలలో నైతికంగా విజయం నాదే

- పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, మర్చి 6(నినాదం న్యూస్ ) :** ఎమ్మెల్సీ ఫలితాలలో నైతికంగా విజయం తనదేనని పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. తాను నామినేషన్ వేసినప్పటి నుండి కాంగ్రెస్ నాయకులు తనకు ఫోన్ చేసి నామినేషన్ విత్ డ్రా చేసుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారని అలాంటి ఒత్తిళ్లకు తలవంచకుండా పోటీలో ఉన్నందుకు తన మీద కుట్రపూరితంగానే బిజెపి కాంగ్రెస్ లు తమ ఓటర్ల వద్దకు వెళ్లి ప్రలోభాల గురిచేసి డబ్బుతో వారి ఓట్లను కొనుగోలు చేసిందని కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు ట్రస్మా సంఘం నేతలకు ఫోన్ చేసి భయబ్రాంతులకు గురిచేసి తమకు పడే ఓట్లను వారి వైపుకు తిప్పుకున్నారని జాతీయ పార్టీలను చెప్పుకొని ఓటుకు నోటు ఇచ్చి కొనడం సరైన పద్ధతి కాదని దీనికి ఎలక్షన్లు ఎందుకు నిర్వహించాలని ప్రభుత్వమే నేరుగా ఎమ్మెల్సీ పదవులను అగ్రస్ పెడితే కనీసం ప్రభుత్వానికి ఇంత డబ్బులను సమ కూరుతాయి అని అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇప్పటికైనా స్పందించి గూగుల్ పే,ఫోన్ పే ల ద్వారా జరిగిన ట్రాన్సక్షన్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏది ఏమైనా నైతిక విజయం మాదేనని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి గారికి కంగ్రాజులేషన్ తెలియజేస్తూ కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను పరిష్కరించి వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని మరియు కస్తూరిబా గురుకులాలలో పనిచేసే కాంట్రాక్ట్ టీచర్లకు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి వారికి హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ లు వర్తింప చేయాలని వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని అన్నారు. పట్టభద్రుల ఎలక్షన్లు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని తాను ప్రతి సమస్యపై తన గలాని వినిపిస్తానని పట్టభద్రులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తానని అన్నారు. తాను ప్రజల పక్షవాదినని ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

## ఇంటికి దీపం ఇల్లాలే

- మహిళ ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామరక్ష
- సంజీవని ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం
- మహిళలకు ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
- ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ అనిత, డాక్టర్ ప్రణీత



**జమ్మికుంట, మార్చి6 (నినాదం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 8 శనివారం రోజున జమ్మికుంట మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రణీత, డాక్టర్ అనిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటికి దీపం ఇల్లాలు అని మహిళలు బాగుంటేనే సమాజం బాగుంటుందని అటువంటి మహిళలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని వారందరికీ కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్లో 45 సంవత్సరాల వయస్సు దాటిన మహిళలకు ఉచిత బి ఎం డి, హెచ్ బి పర్సంటేజ్ టెస్ట్ తో పాటు బిపి, షుగర్ టెస్టులు చేసి వారికి అవసరమైన మందులు కూడా ఉచితంగా అందిస్తామని వారు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జమ్మికుంటలో నెలకొల్పిన సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లక్ష్యమని వారు పేర్కొన్నారు. గతంలో సంజీవని ఆధ్వర్యంలో ఎన్నో ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత సేవలు అందించామని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని దీనిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఉచిత పరీక్షలు చేయించుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని వారు సూచించారు. మహిళలకు సంబంధించిన అన్ని రకాల వైద్య సదుపాయాలు డాక్టర్ అనిత ఎంబిబిఎస్, ఎమ్మెస్ లాప్రోస్కోపిక్ సర్జన్, అలాగే డాక్టర్ ప్రణీత ఎంబిబిఎస్, ఎమ్మెస్ గైనకాలజిస్ట్ సేవలు అందిస్తూ సంతానం లేని దంపతులకు ప్రత్యేక చికిత్సను అందిస్తూ ఎంతోమంది దంపతులకు సంతాన భాగ్యం కలిగేలా సేవలందించిన ఘనత సంజీవని హాస్పిటల్కు మాత్రమే సాధ్యమని వారు అన్నారు. వీరి ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండడం జరుగుతుందని వారు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అంతేకాకుండా సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డాక్టర్ ముస్లిం సురేష్ ఆర్థోపెడిక్ సర్జన్ అందుబాటులో ఉంటారని డాక్టర్ ఊడుగుల సురేష్ ఎండి జనరల్ ఫిజీషియన్ దయా బెటాలిక్ స్పెషలిస్ట్, డాక్టర్ కిషోర్ కామిశెట్టి వాల్మానాలజిస్ట్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు.

## శ్రీనివాస స్కూల్ ల్యాండ్‌లో గురుకుల పాఠశాలకు కేటాయించాలి

- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విద్యార్థి నాయకుడు అమ్మ వెంకటేష్



**జమ్మికుంట, మార్చి 6 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 647 సర్వే నెంబర్ లో గల భూమిని గురుకుల పాఠశాలకు కేటాయించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించినట్లు నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 1980లో అప్పటి ప్రభుత్వం జమ్మికుంట గ్రామపంచాయతీ పాలకవర్గం విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని భావి తరానికి నాణ్యమైన విద్యను అందించడానికి భావించి అప్పటి సర్పంచ్ ఎర్రం రాజు కృష్ణంరాజు, పంచాయతీ పాలకవర్గం శ్రీనివాసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు కాంతారావు కి 35 సంవత్సరాల లీజు అగ్రిమెంట్ తో రెండు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. కానీ దురదృష్టవశాత్తు కాంతారావు మృతి చెందడంతో శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల మూసివేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కాంతారావు మృతితో మూతపడ్డ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్థలంపై కొంతమంది భూ కబ్జాదారుల దృష్టిపడిందని ఆ భూమిని దళారులకు దక్కకుండా పేద విద్యార్థుల సౌకర్యార్థం గురుకుల పాఠశాలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన మున్సిపాలిటీ నాయకులు ప్రభుత్వం తమది అని భావించి ఖాళీగా ఉన్నటువంటి ఆ భూమిని క్రయవిక్రయాలు చేయడం జరిగిందని ఆయన ఆరోపించారు. విద్యార్థి సంఘాలుగా మేము పలుమార్లు రెవెన్యూ మున్సిపాలిటీలో దరఖాస్తు పెట్టడం ద్వారా ఆ భూమి దొంగల చేతులకు పోకుండా ఆగిందని మళ్లీ తిరిగి ఇప్పుడు ఆ భూమిని కొనుగోలు అమ్మకాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఈ భూమి ఎలాంటి క్రయవిక్రయాలు జరగకుండా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి ఆ స్థలాన్ని కాపాడాలని ఆయన కోరారు.

## మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సస్పెన్షన్




- కమిషనర్‌గా ఎంపీడీవో రామకృష్ణ బాధ్యతలు



**కోరుట్ల, నినాదం న్యూస్ (మార్చ్ 6) :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి నీ గురువారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సస్పెన్షన్ చేస్తున్నట్లు జి ఓ జారి చేసారు. కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా కోరుట్ల మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఒడిదెల రామకృష్ణ కు బాధ్యతలు అప్పగించారు. గత కొన్ని రోజుల నుండి కోరుట్ల మున్సిపల్ కమిషనర్ పై వార్త పత్రికలలో వరుస కథనాలు రావడంతో జిల్లా కలెక్టర్ విచారణ చేసి సస్పెన్షన్ చేసినందుకు కోరుట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోల సంఘం



**కరీంనగర్, మర్చి 6(నినాదం న్యూస్) :** సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ కి టీఎన్జీవోలు టీజీవోలు కలిసి పూల గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియపరిచారు. కరీంనగర్ జిల్లాలో మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను అధికారులను ఉద్యోగులను సిబ్బందిని సమన్వయ పరిచి సమన్వయంతో పోలింగ్ స్టేషన్లో గ్రాడ్యుయేట్లు ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించే విధంగా కరీంనగర్ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇటు అధికారులను క్రింది సాయి సిబ్బందిని పోలీస్ అధికారులను ఎప్పటికప్పుడు తదనుగుణంగా అప్రమత్తం చేస్తూ శాంతియుతంగా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌరవ జిల్లా కలెక్టర్ కి ఎంప్లాయిస్ జెఏసీ పక్షాన కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేపరచినారు , ఈ సందర్భంగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా 11వ తేదీ మంగళవారం రోజున ఎంప్లాయ్ జెఏసి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కొనుటకు మహిళా ఉద్యోగులకు అనుమతి ఇవ్వాల్సిందిగా కోరి నారు ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ను ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానిం చారు దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, ఘనంగా వేడుకలను నిర్వహించాలన్నారు వేడుకల నిర్వహణకు, మహిళా ఉద్యోగుల ఆటల పోటీలకు కావాల్సిన సిబ్బందిని ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారికి ఆదేశాలు జారీ చేసినారు వెంటనే సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కి జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు కార్యదర్శి లక్ష్మణరావు, టీజీఓ ల జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, మహిళా నాయకులు శారదా, సబితా, రాగి శ్రీనివాస్, సర్దార్ హరిమిందర్ సింగ్, సందీప్ కర్ణాకర్ పాల్గొన్నారు.

## ప్రజలు బీజేపీపై విశ్వాసంతో ఉన్నారు

- మార్చి 8 న కరీంనగర్ ర్యాలీని విజయవంతం చేయండి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల రమేష్



**కరీంనగర్, మర్చి 6(నినాదం న్యూస్) :** కాంగ్రెస్ బూటకపు హామీలతో విసుగు చెందిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలనపై విశ్వాసంతో ఉన్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల రమేష్ పేర్కొన్నారు.ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ గెలవడంతో తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తిమ్మాపూర్ కేంద్రం లో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కూడా ప్రజలకిచ్చిన హామీలు నెరవేరడం లేదని ఆరోపించారు.నిరుద్యోగుల విషయంలో, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. శాసన మండలి లో ప్రశ్నించే వ్యవస్థను పంపిస్తున్నందుకు ఓటర్ల కు ధన్యవాదములు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తాను చాటాలని కోరారు.ఉత్తర తెలంగాణ పరిధిలో రెండు ఎమ్మెల్సీ లను గెలుచుకొని ప్రభుత్వానికి ప్రత్యాంన్యాయంగా ఏదిగామని అందుకే కార్యకర్తల సత్తాను ప్రభుత్వానికి తెలిసేలా మార్చి 8 న కరీంనగర్ లో నిర్వహించే భారీ ర్యాలీ ని విజయవంతం చేయాలని కోరారు.మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి,ఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఉప్పులేటి జీవన్,కానుగంటి మధుకర్ రెడ్డి,కామెర వెంకటేష్, రామిడి మహేందర్ రెడ్డి, కసాడి సంపత్,సిరిసిల్ల నర్సయ్య, రేగూరి సుగుణాకర్, బండి స్వామి, బూర్గు శ్రీనివాస్ రెడ్డి, పిట్టల మహేష్, వీణవంక అంజి, సుతేష్,తదితరులు పాల్గొన్నారు.

## కొలెస్ట్రాల్ పెరిగితే చర్మంపై కనిపించే డేంజర్ సంకేతాలు ఇవే



.మన శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే, అది కేవలం గుండె జబ్బులకే కాదు, చర్మ సమస్యలకు కూడా దారితీస్తుందని మీకు తెలుసా? అవును, మీరు విన్నది నిజమే! అధిక కొలెస్ట్రాల్ చర్మంపై వివిధ రూపాల్లో తన ఉనికిని చాటుకుంటుంది. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా, మనం కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. మరి, ఆ సంకేతాలు ఏమిటో, వాటిని ఎలా గుర్తించాలో తెలుసుకుందామా? కొలెస్ట్రాల్ అంటే ఏమిటి? కొలెస్ట్రాల్ అనేది మన శరీరంలో ఉండే ఒక రకమైన కొవ్వు పదార్థం. ఇది కణాల నిర్మాణానికి, హార్మోన్ల ఉత్పత్తికి అవసరం. అయితే, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే, అది రక్తనాళాల్లో పేరుకుపోయి, రక్తప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. ఈ ప్రభావం చర్మంపై కూడా కనిపిస్తుంది. ఎందుకంటే, చర్మానికి పోషకాలు, ఆక్సిజన్ అందాలంటే రక్తప్రసరణ సక్రమంగా జరగాలి. కొలెస్ట్రాల్ పెరిగితే, ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు చర్మంపై కనిపించే సంకేతాలు.

**.జాంథోమాస్ :** కొలెస్ట్రాల్ చర్మం కింద పేరుకుపోయినప్పుడు ఏర్పడే చిన్న, పసుపు రంగు గడ్డలు. ఇవి కనురెప్పలు, మోచేతులు, మోకాళ్లు, చేతులు, పాదాలు మరియు పిరుదులపై ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి నొప్పిలేకుండా ఉంటాయి, కానీ కొలెస్ట్రాల్ స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నాయని సూచిస్తాయి.

**.జాంథెలాస్మా :** ఇది కనురెప్పలపై ఏర్పడే పసుపు రంగు మచ్చలు. ఇవి కొవ్వు పేరుకుపోవడం వల్ల ఏర్పడతాయి. ఇవి నొప్పిలేకుండా ఉంటాయి, కానీ కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తాయి.

**.సోరియాసిస్ :** సోరియాసిస్ అనేది చర్మంపై ఎర్రటి, పొలుసుల మచ్చలు ఏర్పడే ఒక చర్మ వ్యాధి. అధిక కొలెస్ట్రాల్ సోరియా సిస్ తీవ్రతను పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంటే, కొలెస్ట్రాల్ పెరిగితే, సోరియాసిస్ మరింత బాధపెడు తుంది. చర్మం మంట, దురదతో ఇబ్బంది పెడుతుంది.

**.ఎక్జిమా :** ఎక్జిమా అనేది చర్మంపై దురద, ఎరుపు మరియు పొడిబారడానికి కారణమయ్యే మరొక చర్మ సమస్య. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు ఎక్జిమా మరింత తీవ్రమవుతుంది. చర్మం పొరలు ఊడిపోవడం, దురద భరించలేనంతగా ఉండటం జరుగుతుంది.

**.చర్మం రంగు మారడం:** కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నప్పుడు చర్మం పసుపు రంగులోకి మారవచ్చు. ముఖ్యంగా అరచేతులు, అరికాళ్లలో ఈ మార్పును గమనించవచ్చు. దీనికి కారణం అధిక కొలెస్ట్రాల్ రక్తప్రసరణను దెబ్బతీయడమే.

**.నెయిల్ బెడ్స్‌లో మార్పులు:** గోళ్ల కింద ఉండే చర్మం రంగు మారడం, గోళ్లు పెళుసుబారడం లేదా గీతలు పడటం వంటివి కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి సంకేతాలు కావచ్చు. గోళ్లు అందవిహీనంగా మారతాయి. చర్మంపై పుండ్లు ఏర్పడవచ్చు. ఇవి త్వరగా మానవు మరియు మళ్లీ మళ్లీ వస్తూ ఉంటాయి. **జుట్టు రాలడం:** అధిక కొలెస్ట్రాల్ జుట్టు రాలడానికి కూడా కారణమవుతుంది. జుట్టు పలుచబడటం లేదా ఎక్కువగా రాలడం వంటి సమస్యలు ఉంటే, కొలెస్ట్రాల్ పరీక్ష చేయించుకోవడం మంచిది. అంతే కాకుండా చర్మం సహజ తేమను కోల్పోయి పొడిగా మారుతుంది.

అవని నిత్యం

## తలస్నానం

# నెత్తికి మేలా? కీడా?



**ఉదయం లేవగానే వేడి వేడి కాఫీ.. ఆ తర్వాత దినచర్యలో భాగంగా తలస్నానం! చాలామందికి ఇది నిత్యం జరిగే ప్రక్రియ. రోజూ తలస్నానం చేస్తేనే రోజు మొదలవుతుంది, హాయిగా అనిపిస్తుంది. కానీ, నిజంగా రోజూ తలస్నానం చేయడం ఆరోగ్యానికి మంచిదేనా? అందరికీ ఇది వర్తిస్తుందా? లేక ఇది నెత్తికి చేసే నష్టమా? ఈ ప్రశ్నలు మీ మదిలో మెదులుతున్నాయా? అయితే ఈ కథనం మీకోసమే!**

**.రోజూ తలస్నానం.. లాభాలు లేకపోలేదు!**
నిజం చెప్పాలంటే, రోజూ తలస్నానం చేయడం వల్ల కొన్ని లాభాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా జిడ్డు చర్మం కలిగిన వారికి ఇది కొంతవరకు ఉపశమనం కలిగిస్తుంది. జిడ్డు చర్మం ఉన్నవారి నెత్తిపై సహజంగానే ఎక్కువ నూనె ఊరుతుంది. దీనివల్ల దుమ్ము, ధూళి త్వరగా అంటుకుని వెంట్రుకలు జిడ్డుగా, నిర్జీవంగా కనిపిస్తాయి. రోజూ తలస్నానం చేయడం వల్ల ఈ జిడ్డు తొలగిపోయి, వెంట్రుకలు తాజాగా, శుభ్రంగా అనిపిస్తాయి. అంతేకాదు, వ్యాయామం చేసేవారు, శారీరక శ్రమ ఎక్కువ ఉన్న పనులు చేసేవారు, కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో తిరిగేవారు రోజూ తలస్నానం చేస్తే చెమట, దుమ్ము, ధూళి వంటివి తొలగిపోతాయి. దీంతో నెత్తి దురద, చుండ్రు వంటి సమస్యలు కొంతవరకు తగ్గుతాయి. రోజూ తలస్నానం చేయడం వల్ల మానసికంగా కూడా హాయిగా, తాజాగా అనిపిస్తుంది. ఇది చాలామందికి ఒక అలవాటుగా మారిపోతుంది. కానీ.. ప్రతిరోజూ తలస్నానం.. నష్టాలే ఎక్కువ! లాభాలు కొన్ని ఉన్నప్పటికీ, రోజూ తలస్నానం చేయడం వల్ల నష్టాలే ఎక్కువ అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన చర్మం, వెంట్రుకలు సహజంగానే కొంత నూనెను ఉత్పత్తి చేస్తాయి. ఈ నూనె వెంట్రుకలను తేమగా ఉంచడానికి, చర్మం పొడిబారకుండా కాపాడటానికి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడానికి చాలా అవసరం. రోజూ తలస్నానం చేయడం వల్ల ఈ సహజ నూనెలు పూర్తిగా తొలగిపోతాయి. ఫలితంగా నెత్తి పొడిబారిపోతుంది, చర్మం దురద పెట్టడం, చుండ్రు రావడం వంటి సమస్యలు మొదలవుతాయి. 2 వెంట్రుకలు కూడా పొడిబారి నిర్జీవంగా మారతాయి. వాటి సహజమైన మెరుపు తగ్గిపోయి, చిట్లడం, విరిగిపోవడం వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా పొడి చర్మం కలిగినవారు, డ్రై హెయిర్ ఉన్నవారు రోజూ తలస్నానం చేస్తే సమస్య మరింత తీవ్రమవుతుంది. షాంపులు, కండీషనర్లు వంటివి కూడా రసాయనాలతో నిండి ఉంటాయి. వీటిని రోజూ వాడటం వల్ల వెంట్రుకలు బలహీనపడి, రంగు మారే అవకాశం కూడా ఉంది. అంతేకాదు, రోజూ తలస్నానం చేయడం వల్ల సమయం వృథా అవ్వడంతోపాటు, నీరు కూడా ఎక్కువగా వృథా అవుతుంది. ఎవరికి రోజు తలస్నానం మంచిది? ఎవరికి కాదు? రోజూ తలస్నానం చేయాలా వద్దా అనేది వ్యక్తిగతమైన విషయం. ఇది మీ చర్మం రకం, వెంట్రుకల రకం, జీవనశైలి వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. జిడ్డు చర్మం, జిడ్డు వెంట్రుకలు ఉన్నవారు రోజు విడిచి రోజు లేదా ప్రతిరోజూ తలస్నానం చేయవచ్చు. కానీ, మరీ ఎక్కువగా షాంపూ వాడకుండా, తేలికపాటి షాంపూలను ఉపయోగించడం మంచిది. పొడి చర్మం, పొడి వెంట్రుకలు ఉన్నవారు వారానికి రెండు లేదా మూడుసార్లు మాత్రమే తలస్నానం చేయాలి. మాయిశ్చరైజింగ్ షాంపూలు, కండీషనర్లు వాడాలి. సాధారణ చర్మం, సాధారణ వెంట్రుకలు ఉన్నవారు రోజు విడిచి రోజు లేదా రెండు రోజులకు ఒకసారి తలస్నానం చేయవచ్చు. వ్యాయామం చేసేవారు, శారీరక శ్రమ ఎక్కువ ఉన్నవారు: వీరు చెమట ఎక్కువగా పడుతుంటే రోజూ తలస్నానం చేయాల్సి రావచ్చు. కానీ, షాంపూ వాడకాన్ని తగ్గించి, నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. కాలుష్య ప్రాంతాల్లో ఉండేవారు: వీరు కూడా దుమ్ము, ధూళి ఎక్కువగా అంటుకునే అవకాశం ఉంది కాబట్టి, రోజూ తలస్నానం చేయాల్సి రావచ్చు. కానీ, మైల్డ్ షాంపూలు వాడాలి. నిపుణులు ఏమంటున్నారు? చర్మవ్యాధి నిపుణులు, హెయిర్ స్టైలిస్టులు చెప్పేది ఏమిటంటే.. రోజూ తలస్నానం చేయాల్సిన అవసరం లేదు. వారానికి 2-3 సార్లు తలస్నానం చేస్తే సరిపోతుంది. మీ నెత్తిని, వెంట్రుకలను పరిశీలించుకుని, వాటి అవసరాలకు అనుగుణంగా తలస్నానం చేయాలి. మరీ వేడి నీటితో కాకుండా, గోరువెచ్చని నీటితో తలస్నానం చేయడం మంచిది. వేడి నీరు చర్మాన్ని పొడిబారేలా చేస్తుంది. షాంపూను నెత్తికి మాత్రమే పట్టించాలి, వెంట్రుకలకు అవసరం లేదు. షాంపూను మరీ ఎక్కువగా వాడకుండా, తక్కువ పరిమాణంలో వాడాలి. కండిషనర్‌ను వెంట్రుకల చివర్లకు మాత్రమే పట్టించాలి, నెత్తికి పట్టించకూడదు. హెయిర్ డ్రయర్‌ను ఎక్కువగా వాడకుండా, సహజంగా ఆరబెట్టుకోవడానికి ప్రయత్నించాలి. ఒకవేళ డ్రయర్ వాడితే, తక్కువ వేడి మీద వాడాలి. కుంకుడుకాయ, శీకాయ వంటి సహజమైన పదార్థాలను షాంపూకు బదులుగా ఉపయోగించవచ్చు. రోజూ తలస్నానం చేయడం మంచిదా? కాదా? అనే ప్రశ్నకు కచ్చితమైన సమాధానం లేదు. ఇది మీ వ్యక్తిగత అవసరాలు, వెంట్రుకల రకం, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. మీ నెత్తిని, వెంట్రుకలను గమనిస్తూ, వాటికి తగిన విధంగా తలస్నానం చేయాలి. అతిగా ఏది చేసినా అనర్థమే! కాబట్టి, రోజూ తలస్నానం చేయాలనే నియమం పెట్టుకోకుండా, మీ నెత్తి ఆరోగ్యాన్ని కాపాడుకునేలా సరైన పద్ధతిని ఎంచుకోండి. మీ వెంట్రుకలు ఆరోగ్యంగా, అందంగా ఉండాలంటే, సరైన సంరక్షణ చాలా ముఖ్యం!



# డయాబెటిస్ రోగులకు వరం..

.భారతీయ వంటకాలలో కరివేపాకుది ఒక ప్రత్యేక స్థానం. దీనిని సువాసన కోసం, రుచి కోసం విరివిగా వాడుతుంటారు. అయితే, కరివేపాకు కేవలం రుచి, సువాసనకే పరిమితం కాదు, ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా, డయాబెటిస్ (మధుమేహం) రోగులకు ఇది ఒక వరమని చెప్పవచ్చు. డయాబెటిస్ అంటే ఏమిటి? డయాబెటిస్ అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి. మన శరీరం ఆహారాన్ని శక్తిగా మార్చే ప్రక్రియలో లోపం ఏర్పడినప్పుడు ఇది వస్తుంది. మనం తిన్న ఆహారంలోని గ్లూకోజ్ ను శక్తిగా మార్చడానికి ఇన్సులిన్ అనే హార్మోన్ అవసరం. డయాబెటిస్ ఉన్నవారిలో, శరీరం తగినంత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం లేదా ఉత్పత్తి చేసిన ఇన్సులిన్ ను సరిగా ఉపయోగించుకోలేకపోవడం జరుగుతుంది. దీనివల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరిగిపోతాయి. కరివేపాకు ఎలా సహాయపడుతుంది? కరివేపాకులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీనిలో ఉండే కొన్ని ప్రత్యేక గుణాలు డయాబెటిస్ రోగులకు ఎంతో మేలు చేస్తాయి.

**రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది:** కరివేపాకులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. అంతేకాకుండా,



కరివేపాకు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది: శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించకపోవడాన్ని 'ఇన్సులిన్ రెసిస్టెన్స్' అంటారు. కరివేపాకు ఈ ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను తగ్గించి, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. దీనివల్ల శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది.

**.యాంటీఆక్సిడెంట్ లక్షణాలు:** కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షిస్తాయి. డయాబెటిస్ రోగులలో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం ఎక్కువగా ఉంటుం ది, కాబట్టి కరివేపాకు వారికి ఉపయోగకరంగా ఉంటుంది.

**.జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:** డయాబెటిస్ తరచుగా జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కరివేపాకు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

## మార్కెట్

### అద్భుతమైన ప్లాన్.. రూ.25 లక్షలు ఇస్తారు.. ఆపై 100 ఏళ్ల వరకు ఇన్సూరెన్స్!




*లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అద్భుతమైన పాలసీ అందుబాటులో తెచ్చింది. ఈ ప్లాన్‌లో చేరడం ద్వారా ఒకేసారి చేతికి రూ. 25 లక్షలు అందుకునే అవకాశం ఉంటుంది. ఇందుకోసం రోజుకు కేవలం రూ. 45 చెల్లిస్తే చాలు. ఆ తర్వాత కూడా 100 ఏళ్ల వరకు ఇన్సూరెన్స్ కవరేజీ ఉంటుంది. డబుల్ బెనిఫిట్స్ ఉండే ఈ పాలసీ పూర్తి వివరాలు తెలుసుకుందాం....*

.దేశీయ అతిపెద్ద బీమా కంపెనీ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) తమ వినియోగ దారుల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కొత్త పాలసీలను అందుబాటులోకి తెస్తోంది. అందులో టర్మ్ ప్లాన్స్, మనీ బ్యాక్ ప్లాన్స్, చిల్డ్రన్స్ ప్లాన్స్, పెన్షన్ ప్లాన్స్ వంటి ఎన్నో రకాలు ఉంటాయి. ప్రస్తుతం ఎండోమెంట్ పాలసీ జీవన్ ఆనంద్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ ప్లాన్ గురించి మనం తెలుసుకుందాం. ఇందులో రోజుకు రూ.45 కట్టినట్లయితే మెచ్యూరిటీ తర్వాత ఒకేసారి చేతికి రూ.25 లక్షలు ఇస్తారు. ఆ తర్వాత కూడా ఇన్సూరెన్స్ కవరేజీ కొనసాగుతుంది. ఎల్ఐసీ న్యూ జీవన్ ఆనంద్ అనేది ఒక లైఫ్ టైమ్ ఎండోమెంట్ పాలసీ. ఈ ప్లాన్‌లో పొదుపుతో పాటు బీమా రక్షణ ఉంటుంది. గతంలోని జీవన్ ఆనంద్ పాలసీ అప్‌గ్రేడ్ చేస్తూ న్యూ జీవన్ ఆనంద్ ప్లాన్ పేరుతో అదనపు బెనిఫిట్స్ అందిస్తోంది. ఇందులో గ్యారెంటీ రిటర్న్స్ సహా ఇతర బెనిఫిట్స్ కల్పిస్తున్నారు. పాలసీదారు మరణిస్తే డెత్ బెనిఫిట్స్ సూచించిన నామినీకి ఇస్తారు. మరోవైపు పాలసీదారుడు జీవించి ఉన్నంత వరకు లేదా అతనికి 100 ఏళ్లు వయసు వచ్చే వరకు బీమా రక్షణ ఉంటుంది.పాలసీ మెచ్యూరిటీ పీరియడ్ ముగిసే నాటికి పాలసీ దారు జీవించి ఉన్నట్లి యితే మెచ్యూరిటీ ప్రయోజనాలతో పాటు ప్రీమియం మొత్తం తిరిగి ఇస్తారు.

**.ఒకేసారి చేతికి రూ.25 లక్షలు**
ఎల్ఐసీ న్యూ జీవన్ ఆనంద్ పాలసీ కనీస సమ్ అష్యూర్డ్ రూ.5 లక్షలు. ఈ ఆప్షన్ ఎంచుకున్నారు అనుకుందాం. 35 సంవత్సరాల మెచ్యూరిటీ కాలం ఎంచుకున్నారు అనుకుందాం. ఈ మెచ్యూరిటీ టెన్యూర్ ముగిశాక మీ చేతికి రూ.25 లక్షలు అందిస్తారు.

# షాకింగ్ నిర్ణయం.. ఉద్యోగులకు ఇక తప్పదు

### మార్చి 10 నుంచి అలా చేయాల్సిందే!




. దేశీయ అతిపెద్ద ఐటీ సంస్థల్లో ఒకటైన ఇన్ఫోసిస్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులను ఆఫీస్‌కు రావాలని మెయిల్స్ పంపిస్తోంది. వర్క్ ఫ్రమ్ ఆఫీస్ కొత్త రూల్స్ తీసుకొచ్చింది. మార్చి 10వ తేదీ నుంచే కొత్త రూల్స్ అమలులోకి రానున్నాయి. ఉద్యోగులు కచ్చితంగా హైబ్రిడ్ మోడల్ అనుసరించాల్సిందే. ఆ వివరాలు తెలుసుకుందాం... దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ సేవల కంపెనీ ఇన్ఫోసిస్ మరోసారి షాకింగ్ నిర్ణయం తీసుకుంది. తాజాగా టెక్ ఉద్యోగులందరినీ తిరిగి ఆఫీసులకు రప్పించే ప్రయత్నాలు ప్రారంభించింది. టెక్నాలజీ విభాగానికి చెందిన సిబ్బంది కచ్చితంగా ఆఫీస్‌లకు రావాలని ఈ-మెయిల్స్ పంపిస్తోంది. నెలలో కనీసం 10 రోజులు ఇన్ఫోసిస్ క్యాంపస్‌కు వెళ్లి పని చేయాల్సిందేనని స్పష్టం చేసింది. దశల వారీగా ఈ కనీస పని రోజులను పెంచి వర్క్ ఫ్రం హోమ్ పూర్తిగా తొలగించాలని ఇన్ఫోసిస్ భావిస్తున్నట్లు సమాచారం.టెక్ ఉద్యోగులకు ఇంటి నుంచి పని దినాలను తగ్గించాలని ఉన్నతాధికారులు టీమ్ లీడర్లకు మెయిల్ ద్వారా సమాచారం అందించినట్లు తెలుస్తోంది. ఈ కొత్త నిబంధనలు మార్చి 10, 2025 నుంచే అమల్లోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రతి నెల అందరినీ ఆఫీస్‌కు రప్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త హైబ్రిడ్ మోడల్ అందరూ పాటించేలాని స్పష్టం చేసింది. ఉద్యోగులకు ఫ్లెక్సిబిలిటీ ఉండేలా ప్రస్తుతం నెలలో కనీసం 10 రోజులు ఆఫీస్ నుంచి, మిగతా రోజులు ఇంటి నుంచి పని చేసేలా వెసులుబాటు కల్పిస్తున్నట్లు సమాచారం. అయితే ఇన్ఫోసిస్ మాత్రం ఈ విషయంపై అధికారికంగా ప్రకటన చేయలేదు. మొత్తం 3,23,000 మందికిపైగా టెక్ ఉద్యోగులు పని చేస్తున్నారు. ఉద్యోగుల మధ్య సహకారాన్ని ప్రభావవంతం చేసేందుకు కొత్త హైబ్రిడ్ మోడల్ తెస్తున్నట్లు తెలుస్తుంది. నెలలో కనీసం 10 రోజులు, అసవరమైతే ఎక్కువ రోజులు ఆఫీస్?కు రావాల్సి ఉంటుందని ఇన్ఫోసిస్ ఉన్నతాధికారులు ఈ-మెయిల్ ద్వారా తెలియజేసినట్లు తెలుస్తోంది. జాబ్ లెవెల్ 5 ఆ కింది స్థాయి ఉద్యోగులకు ఇది వర్తిస్తుంది. లెవెల్ 5లో టీమ్ లీడర్లు ఉంటారు. మిగతా కింది స్థాయిల్లో సాఫ్ట్ ఇంజినీర్లు, సీనియర్ ఇంజినీర్లు, సిస్టమ్ ఇంజినీర్లు, కన్సల్టెంట్స్ ఉంటారు. ఇన్ఫోసిస్ ఉద్యోగులు అటెండెన్స్ కోసం మొబైల్ యాప్ ఉపయోగిస్తారు. ఇకపై డీఫాల్ట్ వర్క్ ఫ్రం హోమ్ ఆమోదించదు. నెలలో కచ్చితంగా 10 రోజులు ఆఫీస్ వెళ్లి పంచ్ చేయాల్సి ఉంటుంది. ఉద్యోగులు నెలలో 10 రోజుల కంటే తక్కువ ఆఫీస్ వెళ్తే మిగతా రోజుల్ని లీవ్‌గా పరిగణిస్తారు.

# అంబానీ స్టాక్ అదుర్స్

### -ఒక్క కారణంతో కనిష్టాల నుంచి దూసుకెళ్లిన రిలయన్స్ షేర్ ఇన్వెస్టర్లకు లాభాలు!




.దిగ్గజ పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ చాలా రోజుల తర్వాత భారీగా పుంజుకుంది. ఇటీవల మార్కెట్ నష్టాల నేపథ్యంలో వరుసగా పడిపోయి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి లకు పతనమైన సంగతి తెలిసిందే.ఇవాళ ఒక్కరోజే ఒక్క కారణం తో 3 శాతానికిపైగా పెరగడం గమనార్హం. పూర్తి వివరాలు చూద్దాం... వరుసగా రెండో రోజు స్టాక్ మార్కెట్లో లాభాలు రిలయన్స్ షేర్లు దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ఇటీవల భారీగా పడిపోతూ వచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా అమెరికా విధిస్తున్న సుంకాల నేపథ్యంలో.. ప్రపంచ స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్నాయి. ఇదే సమయంలో దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా భారీగానే పడిపోయాయి. గత 5 నెలల్లోనే ఇన్వెస్టర్లు ఏకంగా రూ. 94 లక్షల కోట్లకుపైగా సంపద కోల్పోయారని గణాంకాలు చెబుతున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్ స్టాక్స్, అదానీ స్టాక్స్ వంటి హెవీ వెయిట్ షేర్లు పడిపోవడం ఇందుకు దోహదం చేసిందని చెప్పొచ్చు. ఇక ఈ సోమవారం రోజు భారత స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోగా.. అదే రోజు ఇంట్రాడేలో రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ 3 శాతానికిపైగా పడిపోయి రూ. 1156 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయిని నమోదు చేసింది.

### మస్క్‌కు అంత ఈజీ కాదు.. ఇక్కడ టాటా, మహీంద్రాలు ఉన్నారు..' ఎంట్రీకి ముందే స్వీట్ వార్నింగ్!

.దిగ్గజ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా.. భారత్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైందన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షోరూం ప్రారంభించేందుకు ముంబైలో స్థలం అద్దెకు కూడా తీసుకుంది. ఈ క్రమంలోనే.. ఇక్కడి దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీలు.. టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి వాటితో పోటీపడటం మస్క్‌కు అంత ఈజీ కాదని అన్నారు సజ్జన్ జిందాల్. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా.. భారత్‌లోకి ప్రవేశించేందుకు సర్వం సిద్ధమైంది. ఇదివరకే దీనికి సంబంధించిన వార్తలు రాగా.. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీతో మస్క్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మోదీ భారత్‌కు తిరిగొచ్చిన కొన్ని రోజుల్లోనే.. టెస్లా ఇక్కడ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పుడు ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో 4 వేల చదరపు అడుగుల మేర స్థలాన్ని కంపెనీ లీజుకు కూడా తీసుకుంది. దీని కోసం నెలకు రూ. 35 లక్షల చొప్పున అద్దె కూడా చెల్లించనున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే టెస్లా ఎంట్రీతో.. దేశీయంగా దిగ్గజ కార్ల తయారీ కంపెనీలపై ఎఫెక్ట్ పడుతుందనే అంశం తెరపైకి వస్తోంది.దీని గురించి చాలా మంది భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఇదే అంశానికి సంబంధించి.. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ అయిన సజ్జన్ జిందాల్ కూడా స్పందించారు. దేశంలో.. మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ వంటి వాటితో పోటీపడటం మస్క్‌కు అంత ఈజీ కాదని చెప్పారు.

# 10 ఏళ్లలో కోటి సంపాదించడం మీ కలా?

.కోటీశ్వరులు కావాలని అందరూ కలలుగంటుంటారు. కానీ, కొందరు మాత్రమే అందుకు తగినట్లుగా పెట్టుబడులు పెడుతుంటారు. మీరు 10 సంవత్సరాల్లోనే రూ.1 కోటి అందుకోవాలని అనుకుంటున్నారా? అయితే, మీకు ఈ ప్లాన్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసినట్లయితే మీ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. అందుకు ఎంత ఇన్వెస్ట్ చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

.డబ్బు సంపాదించేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. సొంత వ్యాపారం చేయడం ద్వారా కొంత మంది తమ లక్ష్యాన్ని చేరుకుంటుండగా మరికొందరు సరైన పెట్టుబడి వ్యూహాలతో సాధిస్తారు. కోటీశ్వరులు కావాలని చాలా మంది కలలుగంటారు. కానీ, కొందరే నెరవేర్చుకుంటారు. అందుకు తగిన విధంగా పెట్టుబడులు పెట్టడం, వ్యాపారాలు చేయడం వంటివి చేస్తుంటారు. అలా మీరు కూడా 10 సంవత్సరాల్లోనే రూ.1 కోటి సంపాదించాలని కలలుగంటున్నారా? అయితే, ఇది మీకోసమే. మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా కోటి సంపాదించాలనే కలను నెరవేర్చుకోవచ్చు. అది ఎలాగో ఇప్పుడు ఈ కథనం ద్వారా




తెలుసుకుందాం.

.హైరిటర్న్స్ కోసం మ్యూచువల్ ఫండ్స్ సరైన మార్గంగా ఆర్థిక నిపుణులు సూచిస్తుంటారు. దీర్ఘకాలంలో చాలా రకాల మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ హైరిటర్న్స్ అందిస్తుంటాయి. పెట్టుబడిదారులు తమ రిస్క్ సామర్థ్యం, పెట్టుబడి లక్ష్యం, ఆర్థిక లక్ష్యాలను అంచనా వేసి వాటికి అనుగుణంగా పెట్టుబడులు పెట్టాలని మ్యూచువల్ ఫండ్ అడ్వైజర్లు సూచిస్తుంటారు. మీరు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసినట్లయితే దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో కార్పస్ ఏర్పాటు చేసుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్‌లో కాంపౌండింగ్ మ్యాజిక్ పని చేస్తుంది. అంటే మీకు వచ్చే వడ్డీపైన వడ్డీ జనరేట్ అవుతుంది. పెట్టుబడి పెట్టిన తొలినాళ్లలో పెద్దగా రిటర్న్స్ కనిపించకపోయినా సమయం గడిచే కొద్దీ వేగంగా వృద్ధి చెందుతాయి.

**.10 ఏళ్లలో రూ.1 కోటి ఎలా?** మీరు 10 సంవత్సరాల్లోనే రూ.1 కోటి సంపాదించాలని అనుకుంటే మ్యూచువల్ ఫండ్స్‌లో సరైన ఫండ్స్ ద్వారా పోర్ట్ ఫోలియో నిర్మించుకోవాలి. అందులో సిప్ ద్వారా నెల నెలా పెట్టుబడులు కొనసాగించాలి. దీని ద్వారా మీ టార్గెట్ కార్పస్ ఈజీగా చేరుకోవచ్చు. గత కొన్నేళ్లలో చాలా ఫండ్స్ హైరిటర్న్స్ ఇచ్చాయి. ఆన్‌లైన్ మ్యూచువల్ ఫండ్ కాలిక్యులేటర్ ద్వారా 10 ఏళ్లలో రూ.1 కోటి అందుకునేందుకు నెల నెలా ఎంత కట్టాలో తెలుసుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్‌లో చాలా ఫండ్స్ సగటున 12 శాతం వార్షిక రాబడి అందిస్తుంటాయి. అంతకు మించి రాబడి సైతం ఇస్తుంటాయి. కానీ, సగటు రాబడి 12 శాతం అంచనా వేసుకోవచ్చు. 10 ఏళ్లలో రూ.1 కోటి సంపాదించాలంటే మీరు నెలకు రూ.45,059 చొప్పిన సిప్ ద్వారా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. 12 శాతం రాబడితో మీ చేతికి 10 ఏళ్లలోనే రూ.1 కోటి అందుతాయి. ఈ కథనం కేవలం అవగాహన కోసమే. మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ ఉంటుంది. సరైన ఫండ్స్ ఎంచుకోకపోతే నష్టపోయే ప్రమాదం ఉంటుంది. అలాగే అంచనా వేసిన రాబడి రాకపోతే లక్ష్యాన్ని చేరుకోవడం కాస్త ఆలస్యం కావచ్చు. పూర్తి వివరాలు తెలుసుకున్నాకే ఇన్వెస్ట్ చేయాలి.

# దళితుల పాలిట శాపంగా మారిన శ్రీ లక్ష్మీ రైస్ మిల్

- ఏసీ గదులకే పరిమితమైన జిల్లా అధికారులు
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు



**మంథని మార్చి 6( నినాదం న్యూస్):** మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో దళితవాడలో సుమారు 100 కు పైగా దళిత కుటుంబాలు నివసిస్తున్నారు. దళితవాడ పక్కనే శ్రీలక్ష్మి మాడ్రన్ రైస్ ఆయిల్ మిల్ అనుకొని ఉంది. ఆ రైస్ మిల్ నుండి వెలువడే పొగ , దుమ్ము ధూళి మురుగు నీరు లాంటి వ్యర్ధాలతో దళితవాడ ఆవరణ మొత్తం కాలుష్యం గా మారుతుందొని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. గత కొన్ని ఏండ్లు గా ఆ వాడలోని ఇండ్లు,ఇండ్లలోనీ తిండి పాత్రలు, కట్టుకునే బట్టలు సైతం రైస్ మిల్లు వ్యర్ధాలతో నిండిపోతున్నాయి. తినే అన్నం తాగే నీళ్లలో కూడా వ్యర్థాలు చేరుతున్నాయి. చుట్టూ ఉన్న ప్రాణవాయువును అందించే మొక్కలు,చెట్లను కూడా రైస్ మిల్లు వ్యర్థాలు కమ్మి వేస్తున్నాయి. దీంతో ఆ వాడలో నివసిస్తున్న ప్రజలు దగ్గు దమ్ము, దురద వంటి చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. అంతేకాకుండా కంటి సమస్యలతో పాటు తరచు అనారోగ్యానికి గురవుతున్నారు. రైస్ మిల్ యజమాని మాత్రం సంపాదనే ధ్యేయంగా సంబంధిత అధికారుల అండదండలతో గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీని అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు మాత్రమే రైస్ మిల్లును అక్కడి నుండి మార్చి వేస్తానని దుమ్ము ధూళి పొగ రాకుండా మరమ్మత్తులు చేపిస్తానని అధికారులను ప్రజలను నమ్మించబలికి అధికారులు తిరిగి వెళ్ళగానే రైస్ మిల్లును తిరిగి నడిపిస్తున్నారు. బాయిలర్ రైస్ మిల్ కావడం వలన ప్రజలందరూ కూలి పనులకు వెళ్ళగానే రైస్ మిల్లును గుట్టుచప్పుడు కాకుండా నడిపించడం వల్ల ప్రజల ఇండ్లలోకి దుమ్ము ధూళి ప్రవేశిస్తుంది కావున సంబంధిత అధికారులు శ్రీ లక్ష్మీ మాడ్రన్ రైస్ ఆయిల్ మిల్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఏసీ గదులను వీడి దళిత వాడల్లో రైస్ మిల్లు వ్యర్థాలతో ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గమనించి తక్షణమే రైస్ మిల్ యజమాని పైన చర్యలు తీసుకోవాలని లేదంటే దళితవాడలోని కుటుంబాలకు వేరేచోట ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.రైస్ మిల్ యజమానిపై తక్షణమే చర్యలు తీసుకోవాలనీ లేదంటే ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



## వైద్య బృందానికి అభినందనలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, మార్చి6 (నినాదం) :** జిల్లా ఆసుపత్రిలో శత్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాటారం మండలానికి చెందిన సంధ్య నెలలో నిండిన గర్భిణీ, ఆమె కు ప్లేట్ లెట్స్ 74 వేలు మాత్రమే ఉండడం గమనించిన వైద్యులు సకాలంలో స్పందించి పేషంట్ బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కావాల్సిన జాగ్రత్తలతో గురువారం సిజీరియన్ సెక్షన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ అనసూయ, డాక్టర్ రామం, ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. అలాగే దంత వైద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెం డెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సేవలు అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ విజయ్ డాక్టర్ సుస్మిత, సీనియర్ డాక్టర్లు, ఆర్.ఎం.ఓ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య సేవలు ప్రజలకు చెరువులో ఉన్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## జిల్లా ఫ్లెక్స్ ప్రింటర్స్.. ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎన్నిక



**మంథని మార్చి6 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఫ్లెక్స్ ప్రింటర్స్, ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గా మంథని పట్టణానికి చెందిన నాగెల్లి రాకేష్ గురువారం ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్న దృశ్యా మార్చి 7 న జిల్లాలో ఉన్న ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులు బంద్ చేయడం జరుగుతుందన్నారు. మార్చి 8 నుండి జిల్లా వ్యాప్తంగా ధరలు పెంచుతున్నట్లు, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## నీరా కేఫ్‌పై మంత్రి పొన్నం ప్రకటనను స్వాగతిస్తున్నాం

- గౌడ సంఘనాయకులు గడ్డం సత్యనారాయణ



**సుల్తానాబాద్, మార్చి 06(నినాదం న్యూస్):** నీరా కేఫ్ భవనాన్ని గీత కార్పొరేషన్ సంస్థకు అ ప్పగిస్తామన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రకటన స్వాగతిస్తున్నామని గౌడ సంఘనాయ కుడు గడ్డం సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్నగౌడ జాతి ము ద్దుబిడ్డ పొన్నం ప్రభాకర్ గౌడ్, టిసిపిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉన్నత స్థానంలో ఉన్నందు న గౌడ జాతి గర్వపడాలని అన్నాడు.సుల్తానాబా ద్ గౌడ సంఘానికి ఐదు ఎకరాల భూమి కలదని అందులో హైబ్రిడ్ తాటి,ఈత వనం పెంచడానికి, సొసైటీ తరఫున కూరగాయల పెంపకానికి నిధు లు మంజూరు చేయాలని కోరారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందింది గనుక నీరా కేఫ్ ఏర్పా టు చేస్తే పట్టణం లోని గౌడ నిరుద్యోగయువత కు ఉపాధి లభిస్తుం దని, సొసైటీ కి నిధులు మంజూరు చేయాలని కో రారు.

## ఇంటర్ రెండవ సంవత్సర మొదటి పరీక్ష ప్రశాంతం

- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన
- పరీక్షకు 97.87 శాతం మంది విద్యార్థులు హాజరు

**పెద్దపల్లి, మార్చి06(నినాదం) :** జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు,హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు 4900 మంది హాజరు కావాల్సి ఉండగా,4796మంది హాజరు కాగా,104 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 97.87 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# జీవిత బీమా కుటుంబాలకు ధీమా


- శ్రీరామ్ ఈడి శ్రీనివాస్ రెడ్డి
- బొంత కుంటపల్లి, హరిపురం గ్రామాలలో ఇన్సూరెన్స్ చెక్కులు అందజేత



**సుల్తానాబాద్, మార్చి 06(నినాదం న్యూస్):** జీవిత బీమాలుచేసు కుంటే కుటుంబానికి ధీమగా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ డి శ్రీనివా స రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండ లం బొంతకుం టపల్లి, ఓదెల మండలం హరిపురం గ్రామాలకు చెందిన జూపల్లి లింగరావు,గ్యనావెన శ్రీనివాస్ లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సుకంపెనీ లో పాలసీ పొందారు. ఇటీవల కాలం లో దురదృష్టవ శత్తు ఒకరు ఆత్మహత్య, మరొకరు యాక్సిడెంట్ ప్రమాదంలో మరణించారు. బొంతకుంటపల్లె జూ పల్లి లింగారావు కుటుంబానికి క్లెయిమ్ అమౌంట్ కింద 6, లక్షల 72 వేలరూపాయల భీమా చెక్ నూ నామిని అయినా వారి సతి మని జూపల్లి వసంత కి గురువారం అందజేశారు.అలాగే హరిపురం శ్రీని వాస్ కుటుంబానికి యాక్సిడెంట్ క్లైమ్ కింద నామి ని అయిన గ్యన వెన భూమక్క కు 22 లక్షల ఐదు వేల రూపాయల చెక్కును అందజేసారు.అదే విధంగా గ్యనవేనా భూమక్క కు నెలకు 9 వేల చొ ప్పున పింఛన్ రూపంలో 172 నెలలు అందజేయ డం జరుగుతుందని అన్నారు. 37 లక్షల 5 వేల రూపాయలు ఆ కుటుంబానికి శ్రీరామ ఇన్సూరె న్స్ ద్వారా అందుతుందని అన్నారు.ఈ కార్యక్ర మం లో సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ లు పొన్న మనేని బాలాజీ రావు, పాల రామారావు, గడ్డం మైపాల్ రెడ్డి,శ్రీరామ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ ఏజెంట్స్ గుజ్జు బుచ్చరావు, పోల్సని సంపత్ రావు, మి నుపల సాగర్ రావు, బండ రాజు, దాసరి అనిల్ ,సూర్య, ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రతినిధులుఏజిఎం అట్లా సురేష్ ,బి ఎం సతీష్ చందా బ్రాంచ్ మేనే జర్స్ గుర్రం శివ, హరీష్, పాల్గొన్నారు.

# సాగు నీరు లేక ఎండుతున్న వరి పంటలు

- అడుగంటిన భూగర్భ జలాలు
- ఆవేదనా వ్యక్తం చేస్తున్నా అన్నదాతలు




**మంథని మార్చి 6 (నినాదం న్యూస్):** పెద్దపెల్లి జిల్లా రామగుండం పరిధిలో ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు కాల్వ ద్వారా ముత్తారం మండల చివరి ఆయకట్టు వరకు నీరు అందక పంట పొలాలు నిలువునా ఎండిపోతున్న వరి పంటలను చూసి బోరుణ రైతులు విలపిస్తున్నారు. ఒక్కో ఎకరానికి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు సాగునీరు అందక పంట పొలాలు కళ్ళ ముందు ఆవిరవుతుంటే కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. చేతికి అందవలసిన పంటను పశువులను మేపాల్సిన పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడేడు, ఖమ్మంపల్లి ఇప్పలపల్లి, వరి పంట పొలాలకు ఎల్లంపల్లి ప్రాజెక్టు కాల్వ ద్వారా నీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, దాంతో బోర్లలో భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిపోయిన పొలాలను పశువులకు మేపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా చివరాయకట్టు వరకు నీరందరుస్తారని ఆశపడిన రైతులకు చివరకు నిరాశే మిగిలింది. ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో అప్పులు తెచ్చి ఎకరానికి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు ఆత్మహత్య చేసుకోవడం తప్ప మాకు వేరే మార్గం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు పడడం లేదు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి చేతికి వచ్చిన పంట ఆవిరవుతుంటే కన్నీళ్లు కార్చడం తప్ప మాకు వేరే మార్గం లేదు. అని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ నెలలో అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి చివరి ఆయకట్టు వరకు నీళ్లు విడుదల చేస్తే కాల్వల ద్వారా మిగిలిన కొద్దిపాటి పంటలైన మా చేతికి వస్తాయని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు రైతుల పట్ల ఏమాత్రం జాలి, దయ ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు కాల్వ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందించి రైతును ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# భానుడు భగభగ.. కార్మికులు విలవిల

- ఓసీలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు





**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 6(నినాదం న్యూస్):** మార్చి తొలి వారంలోనే ఎండలు మండుతున్నాయి. మధ్యాహ్నం ఎండలు ఎక్కువగా ఉండడంతో జనాలు బయటకు వెళ్లడానికి జంకుతు న్నారు. రహదారులపై జన సంచారం తగ్గుతుంది. సాధారణ ఉష్ణోగ్రతల కంటే ఉపరితల గనుల్లో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. సింగరేణి ఉపరితల గనుల్లో ఉద్యోగులు వేసవికాలంలో పనిచేయడం కష్టం. యంత్రాల వేడితో పాటు పైనుంచి వచ్చే భానుడి ప్రతాపం మరింత వేడిగా ఉంటుంది. సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపరితల గనుల్లో ఉద్యోగులు విధులు నిర్వహించడానికి వెనుకంజ వేస్తున్నారు. ఉపరితల గనుల్లో మొదటి, రెండవ షిఫ్ట్ లో ఉద్యోగులు పనిచేయలేక ఇబ్బంది పడు తున్నారు. లియాజమాన్యం తీసుకోవలసిన చర్యలు.. వేసవికాలం దృశ్య అధిక ఉష్ణోగ్రతలు కారణంగా సింగరేణి వ్యాప్తంగా ఉన్నటువంటి ఉపరితల గనులలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.కావున సింగరేణి వ్యాప్తంగా ఉపరితల గనులలో మరియు సిహెచ్ పి లలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికుల మొదటి బదిలీ మరియు రెండవ బదిలీ పని వేళలు ఉష్ణ తాపాన్ని దృష్టిలో ఉంచుకొని కుదించాలి. ఉద్యోగులకు రెస్ట్ షెల్టర్లు ఏర్పాటు చేసి, పని ప్రదేశాలలో వాటర్ స్ప్రేయింగ్ చేయాలి. అంతేకాక సింగరేణి వ్యాప్తంగా అన్ని భూగర్భ గనులు మరియు ఉపరితల గనులు మరియు డిపార్ట్మెంట్ నందు ఉద్యోగులకు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు అతిగా ఉష్ణోగ్రతల వలన వారి యొక్క ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని వారికి విధిగా చల్లటి మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు ఓ ఆర్ ఎస్ లు అందించాలి. సింగరేణి వ్యాప్తంగా సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహించే ప్రదేశంలో దగ్గర షెల్టర్లను, మౌలిక వసతులను మెరుగుపరచాలి. హాజరు శాతం తగ్గకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. లిపని వేళలు కుదించాలి. -సురేందర్ రెడ్డి, టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి ఉపరితల గనుల్లో ఉదయం, రెండో షిఫ్ట్ పని వేళలు కుదించాలని టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. షెల్టర్ నిర్మించి కూలర్ ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగులు పని మధ్యలో విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## దర్జాగా ఇసుక అక్రమ రవాణా

**- లారీ, జేసీబీలను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు**






**చెన్నూర్ ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) :** జైపూర్ మండలం కిష్టాపూర్ గోదావరి నుంచి గత కొద్దిరోజులుగా ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. రాత్రిళ్ళు గుట్టుగా ఇసుకను తరలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా, స్థానిక అధికార పార్టీ నేతల అండదండలతో రాత్రివేళ గుట్టుచప్పుడు కాకుండా లారీల ద్వారా హైదరాబాద్ కు పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఒక లారీ, జెసిబి ని పట్టుకున్నారు. అనంతరం జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.. అధికార పార్టీ కి చెందిన నాయకుని కనుసన్నల్లో జరిగే ఈ అక్రమ దందా గురించి అన్నీ తెలిసి కూడా మైనింగ్ మరియు రెవెన్యూ అధికారులు ఏమి చేయలేకపోతున్నారని పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తూతూ మంత్రంగా చిన్నపాటి, కేసులతో, ఫైన్ లతో మళ్ళీ బైటికొచ్చి అదే దందాను యాదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.. అక్రమాలకు పాల్పడుతున్న వారిని అరికట్టి అక్రమ దందాకు చరమగీతం పాడాలని ప్రజలు కోరుకుంటున్నారు..

## బీజేపీ కార్యకర్తల సంబురాలు



**చెన్నూర్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) :** చెన్నూర్ పట్టణంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సంబరాలు. ఉపాధ్యాయులు,గ్రాడ్యుయేట్ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ అభ్యర్థులకు పట్టం కట్టిన సందర్భంగా టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్న బీజేపీ శ్రేణులు. హిందూ నినాదంతో నరేంద్రమోదీ పై నమ్మకంతో ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించిన ప్రతీ ఒక్కరికీ పాదాభివందనాలు చేసిన బీజేపీ శ్రేణులు.

## సుల్తానాబాద్‌లో బీజేపీ శ్రేణుల సంబురాలు



**సుల్తానాబాద్, మార్చ్ 06(నినాదం న్యూస్):** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల శాసనమండలికి జరిగిన ఎన్ని కల్లో బిజెపి అభ్యర్థి డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి గె లుపొందిన సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు స్వీట్,మిఠాయి పంపిణీ చేస్తూ సంబరాలు జరు పుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ,పట్టబద్రుల శాసనమండలి ఎన్నిక ల్లో బిజెపి అభ్యర్థులను ఆదరించి ఓటు వేసి గెలి పించిన ఉపాధ్యాయ,అధ్యాపక, ఉద్యోగ,మేధావు లకు, పెన్షనర్లకు,పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షు డు కందుల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు, సీనియర్ నాయకుడు కడారి అశోక్ రావు, చౌదరి మహేందర్,వేగోళపు శ్రీనివాస్ గౌడ్,చిటవేణి సదయ్య,గజబింకర్ పవన్, ఎనగం దుల సతీష్, పల్లె తిరుపతి, గుడ్ల వెంకటేష్, వేగో ళపు మల్లికార్జున గౌడ్, వేముల శ్రీనివాస్ కొయ్యడ శ్రీకాంత్ తో పాటు అధిక సంఖ్యలో బిజెపి కార్యక ర్తలు పాల్గొన్నారు.

## సింగిరెడ్డిపల్లిలో ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య



**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 06 (నినాదం న్యూస్) :** ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా వకిల్ పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన సింగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు తేది:-07.03.2025 శుక్రవారం రోజున ఉ. 9 గం.ల నుండి సింగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే అన్నీ రకాల వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. కావున సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.


## పత్తి రైతు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సిగ్గుచేటు

- సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చంద్రశేఖర్



**చెన్నూర్ ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) :** దేశానికి వెన్నెముక లాంటి రైతు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా నేడు రైతు కన్నీరు పెట్టాల్సిన దుస్థితి నెలకొంటుందని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ చెన్నూరు పట్టణ కేంద్రంలోని తాపీ మేస్త్రి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఉమ్మడి జిల్లాలో పత్తి రైతులను అధికారుల అండదండలతో దళారులు విపరీతంగా దోచుకుంటున్నారని, పండించిన పత్తిని అమ్ముకోవడానికి కూడా చెన్నూరు నియోజకవర్గంలో రైతులు కన్నీళ్లు పెడుతున్నారని, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆయన కుమారుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పత్తి రైతుల ఆవేదనను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, రైతుల బాగోగులు చూడాల్సిన కనీస బాధ్యత స్థానిక నాయకులకు లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. పత్తి రైతుల ఆవేదనను పట్టించుకోని నాయకులు, అధికారుల తీరును ఉపేక్షించేది లేదని, పత్తి రైతులకు ఎర్రజెండా అండగా నిలిచి దళారుల దోపిడీ నుండి పత్తి రైతులను కాపాడే దిశగా ఎర్రజెండా అండగా రైతుల పక్షాన పోరాడతామని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య, పట్టణ కార్యదర్శి సుంకరి చందు, నాయకులు సూత్రం నారాయణ, దుర్గం శంకర్ పాల్గొన్నారు.

## అంజిరెడ్డి గెలుపుతో అంబరాన్నంటిన సంబురాలు



**ధర్మారం మార్చి 6 (నినాదం న్యూస్) :** మండలంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి విజ యం సాధించ డంతో గ్రామ గ్రామాన బిజెపి శ్రేణులు సంబరాలు చేసు కుంటున్నారు. ఈరోజు పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామ లలో టపాకాయలు కాలుస్తూ డీజే పాటలతో యువకులు కార్యకర్తలు పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల లచ్చయ్య మరియు నర్సింగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండా వెంకటరెడ్డి, సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగరాజు బుర్ల నరేష్ వంశి రెడ్డి సమ్మెట మహేందర్, సిలివేరి మహేందర్ , కొల్లూరి అజయ్ , ఆ న్నడ లక్పతి రెడ్డి బైరి చంద్రశేఖర్ వెంకట రెడ్డి గొడుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్‌శర్మ



**భూపాలపల్లి, మార్చి 6 (నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం గురించి చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని, నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా లేదా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, అత్యవసర వైద్య సేవల కేంద్రం ఏర్పాటు, మరుగుదొడ్లు, కళాశాలలో ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదని, నిశిత పరిశీలనతో విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. వైద్య సేవల కేంద్రాన్ని పరిశీలించి మందులను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులు ఏదేని అస్వస్థతకు గురైతే తక్షణ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

- పరీక్ష కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు





**వనపర్తి ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలతో పాటు ఇతర పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న తీరును, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరీక్షకేంద్రాల నిర్వహకులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా పోలీసు ఎస్కార్ట్ ఉండా లని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రో లింగ్ నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్ తదితరులు ఉన్నారు

## దన్గర్వాడీ పాఠశాల విద్యార్థిని
# పరామర్శించిన కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మర్చి 6 (నినాదం న్యూస్ ):** మంకమ్మతోటలోని దన్గ ర్వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ కోతి వస్తుందన్న భయంతో మొదటి అంతస్తు నుంచి దూకిన బాలుడిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పరామర్శిం చారు. కొద్ది రోజుల క్రితం ధన్గర్ వాడి పాఠశాల 8వ తరగతి విద్యార్థి రఘువర్ధన్ పాఠశాలలో ఉండగా కోతి రావడంతో మొదటి అంతస్తు నుంచి కిందకి దూకాడు. దీంతో అతడి కాలి ఎముకలు విరిగాయి. కొద్దిరోజులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందాడు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బాలుడిపై ప్రత్యేక శ్రద్ధ చూపి కరీంనగర్లో మెరుగైన చికిత్స ఇప్పిస్తున్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రఘు వర్ధన్ తో మాట్లాడారు. భయం వీడాలని, బాగా చదువుకోవాలని సూచించారు. అవసరమైన పుస్తకాలు తెప్పిస్తానని చెప్పారు. అనంతరం ఆసుపత్రిలో త్వరలో ప్రారంభించనున్న క్రిటికల్ కేర్ విభాగాన్ని సందర్శించారు. ఈ భాగంలో రోగుల కోసం ఏర్పాటు చేయబోయే సౌకర్యాలు పట్ల ఆస్పత్రి సూపరింటెండెంట్ కు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపరిండెంట్ వీరారెడ్డి, ఆర్ ఎం ఓ డాక్టర్ నవీనా ఉన్నారు.

## అన్యాయానికి వ్యతిరేకంగా
# న్యాయమైన తీర్పు

**కొల్చారం మార్చి 6 (నినాదం న్యూస్ )** భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఏమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ గారి భారీ విజయ సంబరాలలో భాగంగా ఈరోజు కొల్చారం మండలంలోని ఏడుపాయల టీ జంక్షన్ వద్ద పెద్ద ఎత్తు సభలో పాల్గొన్న బిజెపి కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ మాట్లాడుతూ ఈ విజయం తెలంగాణ ప్రజలకు సంబంధించిందని భారతీయ జనతా పార్టీకి తెలంగాణ ప్రజలకు పేగు బంధం ఉందని అలాగే ఈ యొక్క కాంగ్రెస్ పార్టీ యొక్క సంవత్సరం నర పాలనలో చేసిన అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయమైన తీర్పు ఇచ్చారని అలాగే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున స్థానిక సంస్థల ఎలక్షన్ లో మా యొక్క బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఒక ఆరు గ్యారెంటీలను అలాగే రైతులకు జేస్తున్న ఇబ్బందులను ,నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇస్తామని చేసిన మోసాని, అలాగే నిరుద్యోగుల కడుపు కొడుతున్న విధానాన్ని ప్రజలకు తెలియజేస్తూ గ్రామాలలో ఎండబెట్టి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు దుర్గయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్, పల్లె రవికాంత్ పాల్గొన్నారు.


## ఇంటర్ పరీక్షలు
# ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు. గురువారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రంలో పరీక్షకు ఎంతమంది హాజరయ్యారని ప్రశ్నించగా 183 మందికి గాను, 179 మంది హాజరైనట్లు చీఫ్ సూపర్డెంట్ తెలిపారు. తహసిల్దార్ వెంకటేశ్వర్లు, చీఫ్ సూపర్డెంట్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## 300 కోట్లు దాటిన
# సంక్రాంతికి వస్తున్నాం



విక్టరీ వెంకటేష్ నటించిన సినిమాలు ప్రేక్షకులకి ఏ మాత్రం బోర్ కొట్టించవు. సూపర్ హిట్ కాకపోయిన మినిమం ఆడతాయి. ఆయన నటించిన తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. ఈ మూవీ సంక్రాంతి కానుకగా వచ్చి సూపర్ హిట్ అయింది. థియేటర్లలో రూ. 300 కోట్లకుపైగా వసూళ్లు సాధించి రికార్డు సృష్టించింది.రీసెంట్‌గా 50 రోజులు కూడా పూర్తి చేసుకుంది. 92 సెంటర్లలో 50 రోజులు పూర్తి కావడంతో ఈ మైలురాయి తమ ఎగ్జిబిటర్లు, పంపిణీదారుల అచంచలమైన అంకితభావంతో సాధ్యమైందని, వారు సినిమాను అన్ని మూలలకు చేరేలా చూశారంటూ దర్శకుడు అనీల్ రావిపూడి ఎమోషనల్ ట్వీట్ చేశారు. అయితే ఇంత మంచి హిట్ తర్వాత వెంకటేష్ కథల విషయంలో చాలా జాగ్రత్తలు పడుతున్నాడట. ఏ సినిమా పడితే ఆ సినిమా చేయకుండా ప్రేక్షకులకి మరింత వినోదం పంచేలా సినిమా చేయాలని అనుకుంటు న్నాడట. రిలీజ్ తర్వాత వెంకటేష్ దాదాపుగా 25కు పైగా కథలు విన్నాడని టాక్. అయితే వాటిలో వెంకీ ఒక్కటి కూడా ఓకే చేయలేదు అని టాక్ . ఏ మాత్రం కొద్దిగా బాలేదు అని అనిపించినా ఎంత పెద్ద డైరెక్టర్ అయిన మొహమాటం లేకుండా నో చెప్పేస్తున్నాడట. అందుకు కారణం గత అనుభవాలే మరి.

నినాదం సినిమా

## శ్రీలీలకు
# ఆఫర్ల మీద ఆఫర్లు..



శ్రీలీల ప్రధానంగా తెలుగు, కన్నడ సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తుంది. ఆమె 2017లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. 2019 కన్నడ కిస్‌తో పాటు తెలుగులో పెళ్లి సందడి, ధమాకా వంటి చిత్రాలతో మంచి పేరు తెచ్చుకుంది. తెలుగు ఉత్తమ నటిగా అవార్డును గెలుచుకుంది ఈ బ్యూటీ. తర్వాత తెలుగు వరుస సినిమాలు చేస్తు బిజీగా ఉన్న ఈ వయ్యారి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం రండి.. 14 జూన్ 2001న డెట్రాయిట్ లోని మిచిగాన్ లో ఒక తెలుగు కుటుంబంలో జన్మించింది శ్రీలీల. బెంగుళూరులో పెరిగింది. ఆమె తల్లి స్వర్ణలత బెంగళూరులో గైనకాలజిస్ట్. స్వర్ణలత పారిశ్రామికవేత్త సూరపనేని శుభాకరరావుతో విడిపోయిన తర్వాత స్వర్ణలతకు లీల జన్మించింది. తన చిన్నతనంలోనే 5 ఏళ్ల వయసులో భరతనాట్యంలో శిక్షణ ప్రారంభించింది. ఆమె డాక్టర్ కావాలని కోరికతో 2022లో ఆమె చివరి పూర్తి చేసింది ఈ వయ్యారి. 2017లో చిత్రాంగద అనే తెలుగు హారర్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ సినిమలో ప్రధాన పాత్రలో కనిపించిన సింధు తోలాని చిన్నప్పటి పాత్రలో నటించింది . తర్వాత కిస్ అనే కన్నడ చిత్రంతో తొలిసారి కథానాయకిగా కనిపించింది. 2021లో పెళ్లి సందడి సినిమాతో కథానాయకిగా తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది. ఇందులో ఈమె నటనకి సైమా వైదికపై మోస్ట్ ప్రామిసింగ్ న్యూకమర్ అవార్డు అందుకుంది. తర్వాత ధమాకా చిత్రంలో హీరోయిన్ గా నటించి బ్లాక్ బ్లాక్ బస్టర్ అందుకుంది. దీనికి సైమా ద్వారా ఉత్తమ నటి అవార్డు అందుకుంది. తర్వాత వరుస సినిమాలు చేసింది. 2023లో స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, వంటి సినిమాల్లో నటించగా భగవంత్ కేసరి మాత్రమే ఆకట్టుకుంది. 2024లో గుంటూరు కారంలో నటించిన అది ఆశించిన ఫలితాన్నిఅందుకోలేకపోయింది. అదే ఏడాది పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేసి అలరించింది. ప్రస్తుతం నితిన్ సరసన రాబిన్?హుడ్, రవితేజకి జోడిగా మాస్ జాతర, పవన్ కళ్యాణ్ పక్కన ఉస్తాద్ భగత్ ?సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. అలాగే తమిళంలో శివ కార్తికేయన్ హీరోగా వస్తున్న పరాశక్తిలో కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు హిందీలో ఓ సినిమాకి సైన్ చేసింది.

# డైరెక్టర్ అట్లీకుమార్‌తో బన్నీ సినిమా ప్లాన్



ఒకరు వెయ్యి కోట్ల క్లబ్ లో తాజాగా చేరిన సౌత్ స్టార్ – మరొకరు తన హిందీ సినిమాతో వెయ్యి కోట్లు చూసిన తమిళ డైరెక్టర్. ఇప్పుడు వీరిద్దరూ కలిస్తే 'రెండు వేల కోట్లు' అవుతుందా ఏంటని అనుకుంటున్నారు. ఏమో గుర్రం ఎగరావచ్చు. ఇంతకూ ఆ ఇద్దరు ఎవరంటారా!? స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, యంగ్ అండ్ ఎనర్జిటిక్ డైరెక్టర్ అట్లీ కుమార్. 'పుష్ప– ద రూల్' రిలీజై రికార్డులు కొట్టేయగానే బన్నీ తరువాతి సినిమా ఏంటనే చర్చ ఫ్యాన్స్ లో ఊపందుకుంది. త్రివిక్రమ్ డైరెక్షన్ లో బన్నీ సినిమా అని కొందరు, కాదు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించబోతున్నాడని ఇంకొందరు అన్నారు. వారిద్దరూ కాకుండా తమిళ దర్శకుడు అట్లీ కుమార్ తో సాగడానికి బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎందుకని బన్నీ అట్లీ వైపు మొగ్గాడు అన్న ప్రశ్నకు సరైన సమాధానమే వినిపిస్తోంది. అదేమిటంటే – అట్లీ దగ్గర బన్నీకి తగ్గ స్క్రిప్ట్ సిద్ధంగా ఉందట! అంతేకాదు శరవేగంగా ఆ సినిమాను పూర్తి చేసేందుకు తగిన ప్రణాళికను కూడా అట్లీ రూపొందించుకున్నాడట. ఈ అంశాలు నచ్చడం వల్లే బన్నీ, అట్లీ సినిమాకు ఓటేసినట్టు సమాచారం. ఆ సినిమా షూటింగ్ జరుగుతూ ఉండగా, త్రివిక్రమ్, సందీప్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందుగా సబ్జెక్ట్ తయారు చేసుకుంటే వారి సినిమాలోనే బన్నీ నటించబోతాడనీ తెలుస్తోంది. అంతేకాదు, ఈ సినిమా కోసం ఇప్పటికే బన్నీ విదేశాలకు వెళ్ళి మేకోవర్ అయ్యాడట. అందులో భాగంగానే స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాడట. ప్రస్తుతం బన్నీకి ఆల్ ఇండియాలో ఉన్న ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొనే అట్లీ కథను రూపొందించాట. ఈ సినిమాను పాన్ వరల్డ్ మూవీగానూ సిద్ధం చేయాలని అట్లీ తపిస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో మరో కీలకమైన పాత్రకు తమిళ హీరో శివకార్తికేయన్‌ను ఎంపిక చేసుకున్నట్టూ తెలుస్తోంది. ప్రస్తుతం సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో శివకార్తికేయన్ నటిస్తున్నాడు. సుధతో తన పార్ట్ మొత్తం ఏప్రిల్ లోగా చిత్రీకరించాలని శివకార్తికేయన్ కోరినట్టు సమాచారం. మే నుండి బన్నీ సినిమాలో తాను పాల్గొనబోతున్నానని శివకార్తికేయన్ సన్నిహితులకు చెప్పినట్టూ వినిపిస్తోంది. 'అమరన్'తో తెలుగునాట కూడా క్రేజ్ సంపాదించుకున్న శివకార్తికేయన్ బన్నీ సినిమాలో నటించడమంటే విశేషమే! ఇదిలా ఉంటే బన్నీ – అట్లీ సినిమాలో హీరోయిన్ గా జాన్వీ కపూర్ నటిస్తోందట. ఆమెతో పాటు మరో ఐదుగురు విదేశీ అందాలభామలు కూడా బన్నీతో జోడీ కట్టనున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి ఏ విధంగా చూసినా, ఈ సినిమాను ఇంటర్నేషనల్ ఆడియెన్స్ ను టార్గెట్ చేసుకొనే అట్లీ తీసేలా ఉందని తెలుస్తోంది.

# అందం.. అభినయంతో ఆకట్టుకుంటున్న మృణాళిని రవి



మృణాళిని రవి తమిళం, తెలుగు చిత్రాలలో నటించి కథానాయకిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. సినిమాల్లో ఆమె నటనతో ప్రేక్షకులను తనదైన శైలిలో ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటూ తన సినిమా అప్డేట్స్, ఫొటోలతో అభిమానులను అలరిస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేరేసింది. చీరలో ఈ బ్యూటీని చుసిన కుర్రాళ్ల వావ్, సూపర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. 10 మే 1995న కేంద్రపాలిత ప్రాంతం అయినా పాండిచ్చేరిలో ఓ సాధారణ తమిళ కుటుంబంలో పుట్టి, పెరిగింది మిర్నాళిని రవి. అందంతో పాటు అభినయంతో ప్రేక్షకులను తనదైన నటనకి ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. బెంగుళూరులోని ఈస్ట్ పాయింట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ పట్టభద్రురాలైంది. బెంగుళూరులోనిలో సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌గా పనిచేసింది. నటనపై ఆసక్తితో తన ఉద్యోగాన్ని విడిచిపెట్టింది. తమిళం, తెలుగు భాషలలో సుపరిచితురాలు. డబ్స్మాష్ వీడియోలను అప్‌లోడ్ చేస్తూ సోషల్ మీడియాలో పేరు తెచ్చుకుంది. దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా ఆమె వీడియోలలో ఒకదాన్ని చూసి తనను ఆడిషన్ కోసం పిలిచి తన సినిమాలో ఎంపిక చేసారు. ఆలా 2019లో సూపర్ డీలక్స్ అనే ఓ తమిళ చిత్రంలో ఏలియన్ అమ్మాయిగా సినీ అరంగేట్రం చేసింది ఈ వయ్యారి భామ. తర్వాత అదే ఏడాది వరుణ్ తేజ్ గద్దలకొండ గణేష్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించి తెలుగు తెరకు పరిచయం అయింది. 2023లో సయ్యద్ సోహెల్ కి జోడిగా ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు, సుధీర్ బాబుకి జంటగా మామా మశ్చేంద్ర చిత్రాల్లో కనిపించింది. ఇటీవల తమిళ రొమాంటిక్ కామెడీ డ్రామా చిత్రం రోమియో సినిమాతో ఆకట్టుకుంది ఈ అందాల తార.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741